

ప్రస్తుతం ప్రపంచం కోరుకుంటోంది ఏంటంటే స్వేచ్ఛ. ఆధ్యాత్మికత అంతా కూడా ముక్తి గూర్చి మాట్లాడుతున్నది. ముక్తి అంటే స్వేచ్ఛ. ఆధ్యాత్మిక విద్య మొత్తం స్వేచ్ఛ యొక్క విజ్ఞానం (the science of freedom). ఎక్కడో ఉన్నటువంటి మోక్షం మనకెందుకు? ఇన్ని జన్మలు ఎత్తి, ఇంతవరకు ఇన్ని సాధనలు చేసి, పెద్ద పెద్ద యోగి పుంగవులం అయిపోయినది 'భగవంతునిలో లయం అయిపోవటానికే అయితే'- ఇంక ఈ సాధనలంతా ఎందుకు? ఇది చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. స్వేచ్ఛ అనే పదాన్ని చాలా తప్పర్థంలో వాడుతున్నారు. స్వేచ్ఛ అంటే- ఇష్టం వచ్చినటువంటి పనిని, ఇష్టమొచ్చిన కాలంలో, ఇష్టం వచ్చిన రీతిలో చేయగలగటం. భారత రాష్ట్రపతి హత్యచేసిన వాణ్ణి కూడా 'నీకు స్వేచ్ఛ ఇచ్చేస్తున్నాను' అంటే, వాడు బయట పడిపోతాడు. అందుచేత ఆయన ఎవడికి పడితే వాడికి స్వేచ్ఛ ఇవ్వటం మొదలుపెడతాడా? పరిపూర్ణమైనటువంటి స్వేచ్ఛ ఉన్నవారు, పరిపూర్ణమైనటువంటి నియమాల్లో బంధితులవుతారు.

కానీ ఇప్పుడు స్వేచ్ఛ అంటే మనం ఏమనుకుంటున్నాం? నియమరహితంగా జీవించడం, ఇష్టమొచ్చినట్లు జీవించటం, ఎవరు ఏమి చెప్పినా ఏమి వినకుండా జీవించడం అని ఆలోచిస్తున్నాం తప్ప స్వేచ్ఛ అంటే - ప్రకృతి యొక్క నియమాలకు పూర్తిగా లొంగిపోయి జీవించటం అనేది అర్థం కావటం లేదు.

స్వేచ్ఛగా జీవించడానికి, ముక్తి కొరకు జీవించటానికి, మోక్షం కొరకు జీవించటానికి. ఈనాడు ఆధునిక విజ్ఞానం భారతీయ యోగ విజ్ఞానాన్ని అర్థం చేసుకొనే స్థితికి వచ్చింది.

Introducing

# THE SOUL AND ITS MECHANISM

By
Alice A. Bailey

ఎలీస్ ఎ. బెయిలీ
రచించిన

# 'జీవాత్మ -దాని పరికరాలు'

పై ఒక అవగాహన

డాక్టర్. మారెళ్ళ శ్రీ రామకృష్ణ ఎమ్. ఎస్‌సి. పిహెచ్. డి.

Phone: 23334474

**Introducing**

# THE SOUL AND ITS MECHANISM

**By**

**Alice A. Bailey**

---

ఎలీస్ ఎ. బెయిలీ

రచించిన

## 'జీవాత్మ -దాని పరికరాలు'

పై ఒక అవగాహన

డాక్టర్. మారెళ్ళ శ్రీ రామకృష్ణ ఎమ్. ఎస్‌సి. పిహెచ్. డి.

Cassette Writing — Pavan.P.V,
P. Lalitha

Typesetting — L.Lakshmi Rajagopal, K.Teja Sree,
G.S.Ranganatha Prasad

Editing — L. Rajya Lakshmi,
M.Sridevi
M.Venkateswarlu

Finances:

| | |
|---|---|
| M.Venkateswarlu, Ongole | Rs 10,000=00 |
| I.Vijaya Lakshmi, Vetapalem | Rs 10,000=00 |
| D.Surya Kumari, Bhimavaram | Rs 10,000=00 |
| K. Nagamani, Amalapuram | Rs 5,000=00 |
| G.Satya Narayana, Amalapuram | Rs 5,000=00 |
| Master Vikram, S/o Gowthami | Rs 5,000=00 |
| G.V. Satya Narayana Mumbai | Rs 1,000=00 |

Printing
Published by — Apoorva Publications, Ongole
First edition
Gayatri Jayanthi
June 2003



# మా గురుదేవులు

**డాక్టర్ మారెళ్ళ శ్రీరామకృష్ణగారి** గురించి చెప్పాలంటే ఒక జన్మ చాలదు. ఇది పొగడ్త కాదు. స్వానుభవం. ఈ రోజుల్లో పృథ్వీ గ్రహానికి, ఆ గ్రహవాసులకి మంచి జరగాలని, మంచి చేయాలని రెండు వర్గాలు అహోరాత్రులు కృషి చేస్తున్నాయి. వారిలో ఒకరు శాస్త్రవేత్తలైతే, రెండవ వారు ఆధ్యాత్మిక వేత్తలు. **డాక్టర్ మారెళ్ళ శ్రీరామకృష్ణగారు** ఒక ప్రయోగాత్మక శాస్త్రవేత్త మరియు ఆధ్యాత్మికవేత్తకూడా. ఆయన ఎప్పుడూ " మనం గురువుల కోసం పనిచేసే కూలిలమయ్యా" అని అంటారు.

ఆధ్యాత్మికతకు సరైన అర్థం జ్వాలాకూల్, ఏసరాండ్, ఎడ్గర్‌కేసిల రచనల నుండి మాత్రమేకాక, శ్రీరామశర్మ ఆచార్య రచనల సారాంశము ద్వారా, థియోసాఫికల్ సొసైటీ రచనల ద్వారా, అరవిందో పూర్ణ యోగం ద్వారా...... పరమ గురువుల ఉనికి, వారి ప్రణాళికలను అర్థం చేసుకొని, చెప్పగలగటంలో వీరికి వీరే సాటి.

పరిణామక్రమంలో ఖనిజ జగత్తునుంచి, నిరాకార స్వరూపుడైన భగవంతుని తత్త్వంలోకి ఎలా లీనమవ్వాలి అనే దానికి ఒక సమన్వయమైన మార్గం, సాధనా క్రమం చెప్పగలగటంలో వీరు సర్వసమర్థులు. రామాయణ, భారత, భాగవత, వేదోపనిషత్తుల సారాంశమును తమ ప్రవచనముల ద్వారా, ఆచరణ ద్వారా మానవ జాతికి వీరు అందచేశారు. అందులో భాగముగానే శ్రీ జ్వాలాకూల్ మహర్షి వ్రాసిన THE SOUL AND ITS MECHANISM అనే 200 పేజిల పుస్తకమును 16 పేజిలకు కుదించి దానిపై వివరణ ఇచ్చారు. ఆ వివరణలో -

మానవ శరీరం ఎలా నిర్మించబడింది? అందులో ఉన్న చక్రాలు-గ్రంధులు, గ్రంధుల నుంచి స్రవిస్తున్న స్రావాలు, వాటి పనితీరు, తద్వారా మానవుని జీవిత విధానం వాటిద్వారా ఎలా ప్రభావితమౌతుందనే విషయాలపై మౌలికమైన, వైజ్ఞానిక వివరణను సూత్రప్రాయంగా మాస్టరుగారు అందించారు.

మానవ శరీరంలో ఉన్న గ్రంధులు-వాటి స్రావాలు- ఆ స్రావాల పనితీరు వలన మనిషి ఎలా ప్రవర్తిస్తాడనే విషయములపై శాస్త్రవేత్తలు పరిపూర్ణమైన జ్ఞానాన్ని మానవ జాతికి అందించారు. అయితే ఈ స్రావాల లోటుపాట్ల వలన మనిషిలో శారీరిక, మానసిక అసమానతలను సవరించే విజ్ఞానం వారికి తెలియదు.

కానీ శరీరంలో గ్రంధులు ఎక్కడున్నాయని విదేశీయులు చెప్పారో, అక్కడ ప్రాణమయ కోశంలో షట్చక్రాలున్నాయని భారతీయ ఋషులు ఏనాడో చెప్పారు. అలా చెప్పటమే కాకుండా మన ఋషులు ఆ గ్రంధులని మార్చేస్థితికి కూడా వెళ్ళారు. అవెప్పుడైతే మారాయో అప్పుడు వ్యక్తి

జీవిత విధానమే మారిపోతుంది. అలా మారిన వారు ప్రపంచ చరిత్రలో గొప్ప వ్యక్తులుగా గుర్తించబడ్డారు. గ్రంధుల స్రావాలను మార్చే విధానంలో యోగిరాజైన శ్రీకృష్ణుడు -"యుద్ధం చెయ్యను" అని పారిపోతున్న అర్జునుణ్ణి తన వాక్ శక్తి ద్వారా అతని యొక్క ఎడ్రినల్ గ్రంధి స్రావాలను మార్చి flight నుంచి fight కి మార్చగలిగాడు. అలాగే పరమ మూర్ఖుడైన కాళిదాసు కాళీ మాత అనుగ్రహంతో మహాకవిగా మారాడు. (విశుద్ధి చక్రంలో మార్పు తేవటం వలన.)

పరమ దుర్మార్గుడైన రత్నాకరుని -ఆదికవి వాల్మీకిగా మార్చిన ఘనత నారద మహర్షికి దక్కింది. ఇంకా ప్రహ్లాదుడు, ధ్రువుడు...... మొదలగు వారందరిని ఈ విజ్ఞానముతో మార్చి ఉంటారు.

ఈ మహత్తరమైన విజ్ఞానాన్ని పరమ గురువుల మార్గదర్శనంలో నేర్చుకుని ప్రపంచానికి అందించాల్సిన బాధ్యత భారతీయులమైన మనందరిపైనా ఉన్నది. సరిగ్గా చెప్పాలంటే పరిణామ క్రమంలో ఒక కోటి రెండై అయిదు లక్షల సంవత్సరాల ముందున్న మానవ జాతికి శరీరాన్ని సరిగ్గా ఉపయోగించుకోకపోతే వెనక్కుపోయే ప్రమాదముంది.

ఈ పుస్తకంలో మనకి స్పష్టంగా అర్థమయ్యేదేమిటంటే- విదేశీయులు మానవుని యొక్క భౌతిక శరీరంలో ఎక్కడెక్కడ ఏమేమి ఉన్నాయో పూర్తిగా తెలునుకున్నారు. దానికి మన భారతీయ ఋషులు అందించిన చక్ర విజ్ఞానమును కలిపి ఒక నూతన మానవ జాతిని నిర్మాణం చెయ్యటమనేది మన లక్ష్యం.

కొన్ని లక్షల సంవత్సరములు పట్టే ఈ ప్రణాళిక పతంజలి మహర్షి చెప్పినట్లు 'తీవ్ర సంవేగానాం ఆసన్నః' తీవ్రమైన సంవేదన ఉన్న వ్యక్తుల సమూహం ఉండి కలిసి పనిచేస్తే ఈ సమాజంలో ఈ మార్పు అతి త్వరలో తీసుకుని వచ్చి ఆ లక్ష్యమును చేరుకోవచ్చు.

ఇంతటి అద్భుతమైన జ్ఞానాన్ని ' ఉద్యోగాన్ని వదులుకుని అత్యంత వ్యయ ప్రయాసలకోర్చి మనలాటి సామాన్య జనానికి అందిస్తున్న -మహనీయునికి మనమేమిచ్చి ఋణం తీర్చుకోగలం మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియచెయ్యటం తప్ప........

ఇట్లు
ఎల్. రాజ్యలక్ష్మి
ఓ.వి.ఆర్. ఫణికిశోర్.
ఒంగోలు.



# పరిచయం

ఈనాడు మానవజాతి సమాధానము దొరకని అనేక విభిన్న గహన సమస్యలలో ఇరుక్కుపోయి ఉన్నది. సమస్యలైతే అర్థమౌతున్నాయే తప్ప(విశాలమైన దృష్టి ఉన్న కొంత మందికి) వాటి పరిష్కార మార్గం మాత్రం కనిపించుటలేదు. శిశ్నోదర పరాయణులైన అనేకమందికి అసలు సమస్యలున్నాయనే తెలియటం లేదు. తెలిసినా వాటి నివారణలో వారి వ్యక్తిగతమైన బాధ్యతలుంటాయనే అవగాహన కూడా తెచ్చుకోవటం లేదు. అనేక సమస్యలు అందే ఉదాహరణకు కొన్ని క్రింద ఇవ్వబడుతున్నాయి.

1. వాతావరణ ప్రదూషణ సమస్య.
2. జనాభా పెరుగుదల.
3. వనరులు మరియు ధనము యొక్క సవ్యమైన పంపిణీ లేకపోవుట.
4. విద్య యొక్క అసలు లక్ష్యం మర్చిపోవుట.
5. కళలను మనోరంజనకొరకు ఉపయోగించుకోవటమే తప్ప వాటిని మానవజాతి సంస్కారములను, చరిత్రను అభివృద్ధి పరచుకొనుటకు ఉపయోగించుకొనకపోవుట.
6. మానవజాతి నిర్మాణం ఒక వనరుగా గుర్తించుకొనలేకపోవుట(Human Resource Development H.R.D)

దీనికి సమాధానముగా అనేకమంది మహనీయులు విభిన్న మార్గాలు అందిచారనిపించినా వారి ఆధారభూతమైన లక్ష్యము ఆత్మ నిగ్రహంతో ఆత్మానుభూతిని పెంచుకొనుట. ఈ మార్గంలో పయనించిన బుద్ధుడు, జీసస్‌క్రైస్ట్, మహమ్మద్, జొరాష్టర్, సోక్రటీస్, ప్లాటో, శ్రీఅరవిందో, లాహిరీ మహాశయ, బ్లావెట్‌స్కీ, శ్రీసాయిబాబా, శ్రీరామకృష్ణ పరమహంస, శ్రీరామశర్మఆచార్య మొదలగు వారందరు ఆత్మవిశ్వాసమును (ఆస్థా) Self-confidence పెంపొందించటానికి ప్రయత్నించారు. ఒక్కమాటలో చెప్పాలంటే వీరందరూ అందచేసినది, వారి అనుభవం ద్వారా మానవజాతికి చాటి చెప్పింది-'నీవు ఈశ్వరుడివి, అనంత సంపదలతో తులతూగే భవితవ్యత నీది' అని. ఈ లక్ష్యసాధనకు వారందరూ ఉపయోగించినది ఆధ్యాత్మికత.

హిమాలయాల్లో ఉన్న ఆధ్యాత్మిక కేంద్రం నుండి శ్రీజ్వాలాకుల్ మహర్షి నేటి పరిస్థితులలో ఆధునిక విజ్ఞానాన్ని సమన్వయం చేసస్తు, నేటి మానవజాతి తన భవితవ్యతను ఎలా రూపొందించుకోవచ్చో తెల్పటానికి Alice A.Bailey ద్వారా 24 పుస్తకాలనందించారు. పైన చెప్పబడిన మహనీయులు, ఇక భవిష్యత్తులో రాబోయే మహనీయులందరూ కూడా ఈ 24 పుస్తకాలలో అందించిన సూత్రాలనే అధ్యయనము చేసి విస్తరింప చేయాల్సి ఉంటుంది. సుమారు పదివేల పేజీలకు పైగా ఉన్న ఈ రచనలను 'www. netnews. org' లో ఎవరైనా ఉచితంగా

download చేసుకొని చూసుకొనవచ్చు. ఆ పుస్తకాలను మానవజాతికి పరిచయం చేయటానికి మేము సంకల్పించుకున్నాము. మొదటగా-

THE SOUL AND ITS MECHANISM

'జీవాత్మ- దాని పరికరాలు'

అనే పుస్తకమును పరిచయము చేస్తున్నాము. సుమారు 200 పేజీలకిపైగా ఉన్న ఈ పుస్తకమును-పుస్తకంలోగల పేజీలను కొన్నింటిని, నాకు ముఖ్యమనిపించిన కొన్ని పేరాగ్రాఫ్‌ల్ని యథాతథముగా ఇంగ్లీష్‌లో మొదట 16 పేజీలుగా అందచేశాను.

ఆ పేరాగ్రాఫ్‌లని ఎలా విశ్లేషణ చేసుకోవాలో తేదీ: 11-1-03 నాడు ఇచ్చిన 4 గంటల ప్రవచనములో వివరముగా అందచేయబడినది. ఈ వివరణ సూచన మాత్రమే. పొందుపరచబడిన సూత్రమేమిటంటే చేతనత్వము తనకు తగిన పరికరాలను, లేక శరీరాలను తయారు చేసుకుంటుంది. చివరికి మానవ శరీరం ద్వారా 'శక్తి నియంత్రణ' అను అద్భుతమైన విద్యను నేర్చుకుంటుంది. ఈ మానవ పరికరం ప్రపంచంలోని అన్ని శక్తులను నియంత్రణ చేయగల్గిననాడు అది పరమాత్మకు కేవలం ఒక పరికరంగా మిగిలిపోతుంది. దానికి స్వయం కోరికలుగానీ, ఆచరణగానీ ఉండవు.

ఈ స్థితినే అర్జునుడు 'కరిష్యే వచనం తవ' అంటే, బుద్ధుడు 'అప్పదీపోభవ' అంటే, జీసస్ క్రైస్ట్ 'Lord Thy will be done' అంటే, శిర్డీ సాయి 'అల్లామాలిక్' అంటే, వెంకయ్య స్వామి 'పై వాళ్ళు ఒప్పుకోరయ్యా' అంటే, అరవిందో 'Supra mental descent' అంటే, శ్రీరామశర్మ ఆచార్య 'నేను నా బాస్ చేతిలో కీలుబొమ్మను' అని అన్నారు.

జీవాత్మ-దాని పరికరాలు- THE SOUL AND ITS MECHANISM - ఖనిజ జగత్తు నుంచీ పరిణామక్రమంలో నేనే ఈశ్వరుడిని అనే స్థితికి ఎలా ఎదుగుతామో తెల్పుతుంది. ఈ వివరణ మళ్ళీ ఒక సూచన మాత్రమేనని గుర్తుంచుకోండి. మీరు మీ అంతశ్చేతన బట్టి అవగాహన చేసుకోండి, అధ్యయనం చేయండి. ఈ పుస్తక పరిచయం మీకు జ్వాలాకూల్ మహర్షి వ్రాసిన పుస్తకాల్ని చదివింపచేస్తే మా ఆశయం నెరవేరినట్లే.

ముందుగా ఒకటి మాత్రం గుర్తుంచుకోండి. చేస్తాము అనటంకాదు. ఏ పనినైనా తక్షణమే చేయ్యండి. అలా చేయ్యలేకపోతే ఈ అనంత కాలచక్రభ్రమణంలో ఆ పని చెయ్యటానికి ఎంత కాలం పడుతుందో తెలియదు.



# ముందు మాట

ప్రపంచమీనాడు ఒక విచిత్రమైన సంధిగ్ధావస్థలో ఉన్నది. విశ్వాసమున్నవారు- లేనివారు మరియు ఆస్తికులు- నాస్తికులు మరియు ఆధ్యాత్మిక వాదులు- భౌతిక వాదులు అందరూ పూర్తి గందరగోళంలో ఉన్నారు. మానవజాతి ఈనాడు మన భారతీయ ఆలోచనా విధానాలను వినడానికే ఇష్టపడటం లేదు. ఎందుకంటే

1. దాని మీద అవగాహన లేని గౌరవ భావము.
2. దాని మీద అవగాహన లేని అవిశ్వాసము.

శాశ్వతమైన, సనాతనమైన, నిత్యనూతనమైన ఆధ్యాత్మిక విజ్ఞానము తనదైన శైలిలో విశేషమైన పదజాలములను కలిగి ఉంది. వాటిని సవ్యంగా అవగాహన చేసుకోకపోతే అదొక విచిత్రమైన, అర్థరహితమైన పదజాలంగానే మిగిలిపోతున్నది.

ప్రాక్, పశ్చిమాలు రెండు తమవైన విశిష్టమయిన ఆలోచనా విధానాలను కల్గి ఉన్నాయి. కానీ ఈ రెండు ఆలోచనా విధానాల సమన్వయము సాధించగల్గినప్పుడే, ఈ జ్ఞానం ఒక మహత్తరమైన విలువను సంతరించుకొనగలదు. విదేశీయులు గ్రంథుల మీద జరిపిన పరిశోధనలు, ఋషులు చక్రాల మీద జరిపిన పరిశోధనలను సమన్వయపరచుకొని చాలా లోతుగా అధ్యయనం చేయగల్గినప్పుడు, అన్ని మతాలకు వైజ్ఞానిక సమన్వయం లభించగలదు. ఈ సమన్వయాన్ని సాధించటానికి గురుసత్తా అనేక ప్రాంతాలలో వివిధ రకాలుగా, వారి వారి సాధనా విధానాల ద్వారా మానవులకు నేర్పటానికి కృషి చేస్తుంది.

అసలు గురువు అంటే ఎవరు? వివేకమే గురువు. గురువు మానవశరీరధారి కాదు. గురుతత్త్వంలో చేతనత్వం యొక్క కంటిన్యూటీ ఉంటుంది. అయితే మనం ఆ కంటిన్యూటీని అర్థం చేసుకోలేకపోతున్నాము. చరాచర ప్రాణికోటిలోనూ, అన్ని చోట్లా కూడా ఆ సర్వాంతర్యామి ఉన్నాడు. ఈ స్తంభంలో కూడా ఆ సర్వాంతర్యామి ఉన్నాడు. మరి మనం చెబితే ఆ సర్వాంతర్యామి పలకదు. ప్రహ్లాదుడు చెబితే పలుకుతాడు. కానీ ప్రహ్లాదుడు ఎప్పుడు చెబితే పలికాడు? ఎన్ని రకాల హింసలకు గురయ్యాడు? ఎన్నోరకాల పరీక్షలకు గురై, నన్ను పరీక్షిస్తున్న ఈ శత్రువుల్లో కూడా ఆ గురువే ఉన్నాడు అనే మానసిక స్థితి తెచ్చుకున్నాకే పలికాడు. మరి అలాంటి మానసికస్థితి తెచ్చే "జీవాత్మ-దాని పరికరాలు" అనే పుస్తకాన్ని ఇప్పుడు మనం చదువుకోబోతున్నాము.

అందుచేత 'జీవాత్మ-దాని పరికరాలు'లో మీకు ఏం నేర్చుకోవాలో అర్థమైంది కదా! మిగతా జ్ఞానంలో అంటే అపరా విద్యలలో, గురువుకి మీరు విలువ ఇచ్చినా ఇవ్వకపోయినా ఫర్వాలేదు. అతని యొక్క జ్ఞానాన్ని మీరు స్వీకరించగల్గితే చాలు. కానీ

**అఖండ మండలాకారం వ్యాప్తం యేన చరాచరమ్।**
**యత్పదం దర్శితం యేన తస్మై శ్రీ గురవేనమః॥**

అన్నప్పుడు ఖచ్చితంగా మీరు గురువు శరీరానికి కూడా భగవంతునికి ఇచ్చిన దానికంటే ఎక్కువ విలువ ఇవ్వాలి. గౌరవం ఇవ్వాలి. ఆ గౌరవం మీరు ఎంత చూపించుకోగల్గుతారో, అంత ఆధ్యాత్మిక విద్య మీకు ఒంటబడుతుంది. అది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. గురుగీతలో ఇది చాలా స్పష్టంగా చెపుతారు. ఎందుచేతంటే నీవు ఎంత గౌరవం ఇస్తావో, ఎంత శ్రద్ధా భక్తులలో నీ యొక్క మనోవాక్కాయ కర్మలను "గురుస్వరూపానికి" అర్పించగల్గుతావో, అంత ఫలితం వస్తుంది. ఆధునిక విద్యలలో గురువు యొక్క వ్యక్తిగత జీవితంతో గానీ, శరీరంతో గానీ సంబంధం ఉండదు. కేవలం గురుశిష్యుల మధ్య ప్రేరణ- ఇచ్చిపుచ్చుకోవటం మాత్రమే జరుగుతుంది. భౌతిక విద్యలలో భౌతిక గురువుల ద్వారా ఖండీతమైన జ్ఞానం మాత్రమే లభిస్తుంది.

ఆధ్యాత్మిక విద్యలో ఈ ఇచ్చిపుచ్చుకోవటం అన్ని తలాలలోనూ అనగా స్థూల, సూక్ష్మ కారణ తలాల్లో ఒకేసారి జరిగిపోతుంది.

**గురుమూర్తిం స్మరేన్నిత్యం గురోర్నామ సదాజపేత్।**
**గురోరాజ్ఞాం ప్రకుర్వీత గురోరన్యన్న భావయేత్॥**

తా:-గురుస్వరూపమును సర్వదా పరబ్రహ్మగా స్మరించాలి. శ్రీసద్గురుదేవుని వాచకమును "గురు" అను రెండు అక్షరముల మంత్రమును సర్వదా జపించాలి. ఎల్లప్పుడునూ దేశిక వరేణ్యుని యొక్క శాసనమును ఆచరణలో ఉంచవలయును. గురుబ్రహ్మము కన్న నితరములగు దృశ్య పదార్థమేదియును భావింపదగదు. ఈ ప్రకారము గురుమూర్తి స్మరణము, గురుమంత్ర జపము, గురుశాసనము ప్రకారము ప్రవర్తించుట, గురు పరబ్రహ్మమును భావించుట, ఇవన్నియు శిష్యుల పరమ ధర్మములని తెలియవలెను.

అపరా విద్యలు అంటే ఫిజిక్స్, కెమిస్ట్రీ లాంటివన్నీ ఆత్మకు సంబంధించనటువంటి విద్యలు. ఈ విద్యలలో నీవు గురువుకి గౌరవం ఇవ్వాల్సిన అవసరం లేదు. ఇవ్వకపోయినా కూడా నీవు పుస్తకాల ద్వారానైనా లేక ఏ ఇతర మార్గాల ద్వారానైనా ఆ జ్ఞానాన్ని తెలుసు కోగలవు. కానీ ఆధ్యాత్మిక విద్యను ఎట్టి పరిస్థితుల్లోనూ భౌతిక దేహధారియైన గురువు ద్వారానే తెలుసుకోగలవు. తీవ్ర ప్రయత్నం చేస్తే భౌతిక శరీరధారియైన గురువు అందచేసిన సాధనల



ద్వారానే అతనికంటే చాలా ఎక్కువ స్థితికి శిష్యుడు వెళ్ళిపోగలడు. దానికి భౌతిక శరీరధారియైన గురువు చాలా అవసరము.

శ్రీరామకృష్ణ పరమహంస అతని గురువు కంటే చాలా ముందుకు వెళ్ళిపోయాడు. ఏకలవ్యుడికి కూడా మొదట భౌతిక శరీరధారి యొక్క మూర్తి అవసరమైనది. వివేకానంద కూడా ఆ కోవకు చెందిన వాడే. కబీర్‌దాస్ అలాంటి మహనీయుడే. శంకరాచార్యుల వారు ఉన్నారు, ఆయన గురువు కంటే చాలా ముందుకు వెళ్ళిపోయారు.

అలా ముందుకు వెళ్ళిపోవటానికి ముందు, గురువుకి పరిపూర్ణమైన భౌతికమైన మర్యాద ఇవ్వవలసినదే. అంతకంటే తక్కువలో ఆధ్యాత్మిక విద్య రాదు. ఎందుకు రాదు అన్నది 'జీవాత్మ-దాని పరికరాలు' చదివితే తెలుస్తుంది. కానీ గురువుకి అంత జ్ఞానం ఉందా లేదా? గురువుకి జ్ఞానం ఉండనక్కర్లేదు. గురువు యొక్క శరీరం కూడా ఆత్మ యొక్క ప్రతిరూపమే. అది గురువుకి తెలియకపోవచ్చు, కానీ నీవు తెలుసుకోవచ్చు. తేడా అర్థమైంది కదా!

దాని కొరకు మూడు రకాలైన జ్ఞానమును తెలుసుకోవాలని చెప్పాము. ప్రేరణ, ధారణ, ఆచరణ. 'జీవాత్మ-దాని పరికరాలు' ప్రేరణకి సంబంధించిన విషయం చెబుతుంది.

టెలిఫోన్‌ని మన చెవిని చూసి కనిపెట్టారు. కెమెరా ఏమి చూసి కనిపెట్టారు? కళ్ళని చూసి కనిపెట్టారు. కంప్యూటర్‌ని బ్రెయిన్‌ని చూసి కనిపెట్టారు. అంటే మనకున్న ఆధునిక, వైజ్ఞానిక పరికరాలన్నీ కూడా మన శరీరాన్ని చూసి కనిపెట్టబడినవే.

దీన్ని బట్టి మీరేమని చెప్పవచ్చు? రాబోయే రోజులలో కనిపెట్టబోయేవన్నీ కూడా మన శరీరంలోనే ఉంటాయి. శరీరంలో లేనటువంటి దాన్ని వాళ్ళు కనిపెట్టలేరు. 'జీవాత్మ-దాని పరికరాలు'లో మీరు నేర్చుకోవలసినది ఏంటంటే, ఏదైతే బ్రహ్మాండంలో ఉన్నదో అదంతా కూడా ఈ శరీరంలో(పిండాండంలో) ఖచ్చితంగా ఉన్నదని. ఆ జ్ఞానాన్ని మనం పొందబోతున్నాం. దాన్నే ప్రేరణ అంటాం. అందుకే ఏది కనిపెట్టాలన్నా, ఏ జ్ఞానాన్ని మీరు పొందదలుచుకున్నా ఆ సర్వజ్ఞత్వం యొక్క బీజం 'తత్ర నిరతిశయం సార్వజ్ఞ బీజం' (ప.యో.సూ. సమాధి పాదము 1-25) ఈ శరీరములో ఉన్నది. ఈ శరీరం మనకి రావడానికి ప్రకృతి ఎంత కష్టపడిందో, ఎన్ని కోట్లకోట్ల సంవత్సరములు పరిణామక్రమం చెందితే ఈ మానవ శరీరం ఏర్పడిందో ఐతరీయోపనిషత్ చదివితే మనకు తెలుస్తుంది.

**శ్లో: తాభ్యో గామానయత్తా అబ్రువన్ న వైనోయమలమితి।**
**తాభ్యో శ్వమానయత్తా అబ్రువన్ న వైనోయమలమితి॥ (ఐ.ఉ.2-6)**

తా: దేవతల నిమిత్తమై ఆ పరమాత్మ ఒక వృషభమును తెచ్చియిచ్చెను. ఆ ఎద్దు మాకు చాలదు. అని దేవతలు చెప్పిరి. ఆ పిమ్మట పరమాత్మ అశ్వమును తెచ్చి యిచ్చెను. అది కూడా మాకు చాలదు అని దేవతలు చెప్పిరి.

**శ్లో॥ తాభ్యః పురుషమానయత్ తా అబ్రువన్ సుకృతం బత ఇతి**
**పురుషో వావ సుకృతం తా అబ్రవీద్యథా యతనం ప్రవిశతేతి ॥ (ఐ.ఉ.3-7)**

తా:- ఆ పరమాత్మ ఆ దేవతల నిమిత్తము పూర్వము నీటినుండి పుట్టిన(తమకు) మూలభూతుడైన పురుషుని తెచ్చెను. వారా పురుషుని జూచి, ఈ పురుషుడు బాగుగా సృష్టింపబడినాడనిరి.ఈ పురుషుడే చక్కగా నిర్మింపబడినాడని తమ ఆశ్చర్యమును తెలిపిరి. అప్పుడు ఆ దేవతలను చూచి పరమాత్మ మీ మీ స్థానాలకు వెళ్ళుడు అని చెప్పెను.

భగవంతుడు దేవతలకి మొదట వృషభమును చూపి 'ఇందులోకి ప్రవేశిస్తారా', అని అడిగితే వాళ్ళు 'ఇది మాకు చాలదు' అని అనిరి. తరువాత గుఱ్ఱమును కూడా అలానే తిరస్కించిరి. అప్పుడు పరమాత్మ మానవశరీరమును చూపగా దేవతలు ఆనందముతో ప్రవేశించటానికి తమసమ్మతిని తెల్పిరి.

ఈ వ్యాఖ్య మనకి చాలా ముఖ్యం. మనకి ఆవులు, గుఱ్ఱాలు ముఖ్యం. శక్తిని ఉపయోగించుకునేందుకు గుఱ్ఱం చాలా ముఖ్యం. సాత్విక గుణానికి, పవిత్రతకు ఆవు ముఖ్యం. అంటే భగవంతుడు సృష్టి ఆదిలో పరిణామక్రమంలో పవిత్రతకి, శక్తికి ప్రాముఖ్యత ఇచ్చారు. గుఱ్ఱానికి, ఆవుకు ప్రాముఖ్యత ఇచ్చారు. కృష్ణుని యొక్క జీవితంలో ఈ రెండిటి కలయిక మనం చూస్తాం. ముందు ఆవులతో గడిపాడు. తర్వాత కురుక్షేత్ర సంగ్రామంలో శ్రీకృష్ణుడు పార్థునికి సారథిగా ఉంది, గుఱ్ఱాలను నియంత్రించటంలో తనంతటివాడు లేడనిపించాడు. కృష్ణుడు యొక్క ఆ సామర్థ్యాన్ని మనం మర్చిపోతాం. మళ్ళీ ఆ సామర్థ్యం నకులుడికి ఉంది. వర్షం ధారాపాతంగా కురుస్తూ ఉంటే, గుఱ్ఱాన్ని ఎలా నడిపేవాడట అంటే, గుఱ్ఱం తడిసేది కాదు, వాడు తడిసేవాడు కాదు. ఆ గుఱ్ఱం యొక్క వేగం, మరియు నీటిధార యొక్క వేగాన్ని అంత ఎక్కువగా సమత్వం చేసుకోగలిగే వాడట. అదే గుఱ్ఱాన్ని మళ్ళీ షిర్డీసాయి ఉపయోగించుకున్నాడు. గుఱ్ఱాన్ని ఉపయోగించుకొని భౌతిక జగత్తులో అనేక చమత్కారాలు చూపించారు. ఎలాగంటే గుఱ్ఱాన్ని ఆధ్యాత్మిక విద్యలో 'శ్వాస'గా అభివర్ణిస్తారు. 'శ్వాస' ఉంటేనే మనకు వాక్ వస్తుంది. 'వాక్'- అగ్నిగా శాస్త్రాలలో చెప్పబడి ఉంది. ఆ అగ్నిని ధుని రూపంలో స్థాపించి అందులోని విభూతిని భక్తులకిచ్చి వారి రోగాలను, కష్టాలను బాబా తీర్చేవారు.



కానీ సత్యసాయి దేనిని ఉపయోగించుకుంటున్నారు? ముందు ఏనుగును ఉపయోగించుకున్నారు. ఏనుగు దేనికి ప్రతీకో తెలుసు కదా? హస్తినాద ప్రబోధిని- ధనానికి హస్తి యొక్క స్వరూపానికి చాలా దగ్గర సంబంధం ఉంది. శ్రీ సూక్తంలో ఏనుగుకి సంబంధించిన మంత్రాలు వస్తాయి.

**అశ్వపూర్వాం రథ మధ్యాం హస్తినాద ప్రబోధినీం।**
**శ్రియం దేవి ముపహ్వయే శ్రీర్మాదేవిర్జుషతామ్॥**

అర్థం:- శ్రీదేవి గుఱ్ఱములు పూన్చబడిన రథ మధ్యమున ఉండును. ఆ దేవి తన సన్నిధి నుండి ఏనుగుల ఘీంకార ధ్వనులచే మేలుకొలుపబడును. అట్టి ప్రకాశమానయగు శ్రీలక్ష్మీదేవిని నేను ప్రార్థనా పూర్వకముగ ఆహ్వానించుచున్నాను. ఆ మహాలక్ష్మి నాపైని అనుగ్రహముచే నాకు సాక్షాత్కరించి నాకు లభించుగాక.

ఐరావతాన్ని మాధ్యమంగా చేసుకుని సత్యసాయి అనతంతమైన ఐశ్వర్యాన్ని, వనరులని సమీకరించుకొని దానిని విశ్వకల్యాణానికి వినియోగిస్తూ, పవిత్రతను పెంచటానికి గోశాలను కూడా నిర్మించారు. పైన చెప్పిన దానిని మీరు Intuition తో ధ్యానంలో అర్థం చేసుకోవటానికి ప్రయత్నించండి. మానవ శరీరధారిలో ఖనిజాలు, వృక్షాలు,పశుపక్ష్యాదుల ప్రజ్ఞ బీజ రూపంలో ఉంటుంది కనుక వాటిని ఉపయోగించుకొని ఆయా ప్రజ్ఞలను జాగృతపరుచుకోవచ్చు అని శ్రీకృష్ణుడు, శిరిడీ సాయి, సత్యసాయి నిరూపించారు. ఇదంతా ప్రేరణ కొరకు చెపుతున్నాను.

మీలో పవిత్రత, శౌర్యము, సమృద్ధి మొదలైన గుణాలను పెంపొందించడానికి ఆధారం ఆవులు, గుఱ్ఱాలు, ఏనుగులు. వీటిని మాత్రం మీరు చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి. ఆఖరికి మన సూర్యుని రథానికి కూడా 'సప్తాశ్వ రథమారూఢం'- ఏడు గుఱ్ఱాలున్నాయంటాము. సూర్యుడులేనిదే ప్రపంచమే మేలుకోదు. దానికా శక్తిలేదు. ఏడు గుఱ్ఱాలతో శక్తి ఎలా ప్రవహిస్తుంది? అలానే సూర్యుడికి, గుఱ్ఱం యొక్క చేతనత్వానికి గల సంబంధం ఏంటి? గుఱ్ఱం ముఖ్యం కాదక్కడ. అది కేవలం శక్తికి ప్రతీక. అలాగే అగ్నికి, మేకకి చాలా దగ్గర సంబంధం ఉంది. అందుకే అగ్నిని 'అజవాహనాయ నమః' అంటారు. సూర్యుని రథంతో మీరు పోటీ పడాలి, అంటే మీరు ఏ గుఱ్ఱం ఎక్కితే సూర్యుడితో పోటీ పడతారు? అక్కడున్న ప్రతీక ఏంటి?

ఉదా:- ఒక జండాన్ని తీసుకొని, దానికి మూడు రంగులు, మధ్యన ఒక చక్రం వేశామనుకోండి. ఎవడన్నా దాన్ని కాల్చేస్తుంటే, మనకు ఒళ్ళు మండిపోతుంది. ఎందుకని? అది మన దేశం అనే భావన ఉంది కాబట్టి. ఒక సంబంధం ఉంది కనుక.

ఒక జెండాకే సంబంధం పెట్టుకోగల్గితే, ఒక గుర్రముతో కూడా సంబంధం పెట్టుకోగలం. జంతువులతో ఎలా సంబంధం పెట్టుకోవాలి అనేది విధానం. విధానం అంటే ఇక్కడ పనిముట్టు.

ఆత్మ యొక్క పనిముట్టు శరీరం.

అగ్నిని ఒక జీవాత్మ అనుకుంటే దాని యొక్క పనిముట్టు మేక.

సూర్యుడి యొక్క పనిముట్టు- ఏడు గుర్రాలు.

యమధర్మరాజు యొక్క పనిముట్టు గేదె. అదేగా ఆయన వాహనం.

"జీవాత్మ - దాని పరికరాలు" అంటే నేను ఆత్మ యొక్క వాహనం గూర్చి మాట్లాడుతున్నాను. యముడి వాహనం మహిషం కదా! అందుచేత యముడు ఏం చేస్తాడు? గేదె ద్వారా మనల్ని నియంత్రణ చేస్తాడు. మరి మీరు ఏ పాలు త్రాగుతారు? గేదె పాలు. మీకు కష్టాలు రావటానికి అసలు కారణం ఏంటి అంటే గేదె పాలు త్రాగడమే. అది అర్థం అవటం లేదు. పాలు త్రాగితే ఏముంది అంటారు. అసలు పాలే త్రాగద్దు అని ఇప్పటి వైద్యులు అంటున్నారు.

సాధారణంగా మనం ఒక చివర నుంచి ఇంకో చివరకి పోతూ ఉంటాము. ఆధ్యాత్మిక జీవితంలో "సమత్వం యోగ ఉచ్యతే" అనేది ముఖ్యం. ఈ విషయాన్ని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చాలా స్పష్టంగా చెప్పాడు

**యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు।**

**యుక్త స్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా ॥(భ॥గీ॥ 6-17)**

అర్థం:- ఆహారవిహారాదులు యుక్తంగా ఉంచుకొనే వానికీ, కర్మలు తగుమాత్రంగా వినియోగించే వానికి, నిద్రను, మెలకువనూ సమంగా పాటించేవానికీ యోగం (జనన మరణ) దుఃఖాన్ని హరిస్తుంది. అన్ని విషయాలలోనూ సమత్వం పాటించటమే యోగము.

ఈ విషయం అగస్త్యుడి కథ ద్వారా చెప్పటం జరిగింది. శివపార్వతుల వివాహం జరుగుతున్నపుడు దేవతలందరూ హిమాలయాలకి వెళ్ళిపోయారట. వెళ్ళిపోయేసరికి ఏమైంది? భూభారం ఒక వైపుకి వంగింది. దాన్ని (ఉత్తర దక్షిణ భారతదేశాలను) సమతుల్యం చేయటానికి అగస్త్యుడిని పంపారు. ఆయన వింధ్య పర్వతమును దాటి దక్షిణ భారతదేశానికి వచ్చేశాడు. అంతే భూభారం సరైపోయింది. ఒకే ఒక వ్యక్తి. ఆ ఒక్క అగస్త్యుడు మొత్తం శివపార్వతుల వివాహానికి విచ్చేసిన దేవతా గణాలందరిని కూడా సమానం చేసాడు. ఆ సమానం చేసే విధానం మన శరీరంలోనే ఉంది. అందుకు ఈ కథ చెప్పబడింది. ఒక వ్యక్తి చాలు మొత్తం దేవతలని సమానం చేయడానికి.



అగస్త్యుడు దక్షిణ భారతదేశానికి వచ్చినట్లే నీవు ఎక్కడ ఉన్నావో అక్కడే నీ యొక్క ఉత్తర, దక్షిణ ధృవాలలో మార్పు తెచ్చుకోగల్గితే, ఆ మార్పుని అంతటా తేవచ్చు. నీ యొక్క ఉత్తర ధృవం అంటే ఏమిటి? శిరస్సు. దక్షిణ ధృవం అంటే ఏమిటి? మూలాధారం. ఈ రెండిటి మధ్య నీ చేతనత్వం మారితే నీవు సరైపోతావు. విభీషణుడు లంకలో ఉన్నా రాముడు పార్టీయే. రావణాసురుడు సీతను ఎత్తుకు పోవటానికి రాముడు ఉన్న చోటికి వచ్చినా రాముడు పార్టీకాదు. అందుచేత చేతనత్వ విజ్ఞానం అనేది అర్థం చేసుకోండి మీరు. భౌతిక విజ్ఞానం గురించి మాట్లాడటం లేదు. మీ భావన ఎలా ఉంటే వారు అలా అవుతారు. మీరు ఏవిధమైనటువంటి భావంతో ఉంటే ఆక్షణంలో మీరు అదే అవుతారు. ఈ 'జీవాత్మ - దాని పరికరాలు' లో మీరు నేర్చుకోవలసిన విషయాలు మీకు స్పష్టంగా అర్థమైననాయిగదా! మనలో రావలసిన మార్పులేమిటో కూడా తెలిసాయి గద. సావధానంగా చదవండి. చక్కటి అవగాహన వస్తుంది.

ఎలీస్ ఎ. బెయిలీ చేత జ్వాలాకూల్ మహర్షి 24 పుస్తకముల లిస్ట్ ప్రక్క పేజీలో ఇవ్వబడినది. ఔత్సాహికులైన వారు ఆ పుస్తకములను చదువుకోవచ్చు.

## ఒక్క మాట వినండి

ఈ పుస్తకం ఒక్కసారి చదివి ప్రక్కన పెట్టేది మాత్రం కాదు. ఇందులో వెలకట్టలేని అనంతమైన జ్ఞానము పొందుపరచబడి ఉంది. అందుచేత ఈ పుస్తకమును ఒకటికి పదిసార్లు చదివి అర్థం చేసుకొని ఆచరించి. అందరికి అందించాల్సిన బాధ్యత భారతీయులమైన మనందరి మీదా ఉన్నది. పరిణామక్రమంలో మనిషిగా పుట్టిన మనం పరమ గురువుల ప్రణాళికలో భాగస్వాములమై జీవితాలు ధన్యం చేసుకోవటానికి అత్యంత సూక్ష్మమైన, సున్నితమైన దగ్గరి మార్గం, ఈ జ్ఞానాన్ని అందరికి అందించటం. తద్వారా పరమ గురువుల మార్గదర్శనంలో మన జీవితాలు ధన్యమౌతాయనటంలో అతిశయోక్తి ఇసుమంతైనా లేదు- లేదు - లేదు. ఈ పుస్తకములో ఇంగ్లీష్ పేరులున్నప్పటికి దానికి తగిన తెలుగు వివరణ అందరికి అర్థమయ్యే విధంగా మాస్టరుగారిచే చెప్పబడినది. ఇంగ్లీష్ రాని వాళ్ళుకూడా దీనిని చదివి అర్థం చేసుకోగలరు.

## Works by Alice Bailey and Djwhal Khul

- • Initiation, Human and Solar [1922]
- • Letters on Occult Meditation [1922]
- • A Treatise on Cosmic Fire [1925]
- • A Treatise on White Magic [1934]
- • Discipleship in the New Age - Volume I [1944]
- • Discipleship in the New Age - Volume II [1955]
- • Problems of Humanity [1947]
- • The Reappearance of the Christ [1948]next in this series
- • The Destiny of the Nations [1949]
- • Glamor - A World Problem [1950]
- • Telepathy and the Etheric Vehicle [1950]
- • Education in the New Age [1954]
- • The Externalization of the Hierarchy [1957]next in this series

**A Treatise on the Seven Rays:**

- Volume 1: • Esoteric Psychology I [1936]
- Volume 2: • Esoteric Psychology II [1942]
- Volume 3: • Esoteric Astrology [1951]
- Volume 4: • Esoteric Healing [1953]
- Volume 5: • The Rays and the Initiations [1960]
- • The Yoga Sutras of Patanjali [1927]
  (paraphrased by Djwhal Khul with commentary by Alice Bailey)
- • The Labors of Hercules [1974]
  (paraphrased by Djwhal Khul with commentary by Alice Bailey)

**Works by Alice Bailey**

- • The Consciousness of the Atom [1922]
- • **The Soul and its Mechanism [1930]**
- • From Intellect to Intuition [1932]
- • From Bethlehem to Calvary [1937]
- • The Unfinished Autobiography [1951]





Djwhal khul

One of the ascended masters of the Great White (Light) Brotherhood, Djwhal khul is recognized as the " great Psychologist" and is a teacher of higher metaphysical laws. He is well known for his teachings transmitted to Alice Bailey. Djwhal Khul is currently working extensively with transforming the collective consciousness of humankind. His teachings are filled with wisdom and humor. Djwhal Khul has a great understanding and compassion for the human process because of his own incarnations on the physical plane. His devotion to the planet and all beings on her is reflected in his commitment to the restoration of divine plan on Earth.



### విషయసూచిక


| | | |
|---|---|---|
| 1. అధ్యాయము | THE SOUL AND ITS MECHANISM | 1 |
| 2. అధ్యాయము | నేటి పరిస్థితులు | 26 |
| 3. అధ్యాయము | గ్రంథులు- చక్రాలు | 33 |
| 4. అధ్యాయము | వర్ణాశ్రమ వ్యవస్థ | 41 |
| 5. అధ్యాయము | ప్రాక్ పశ్చిమాల కలయిక | 48 |
| 6. అధ్యాయము | మతములు గ్రంథులు | 63 |
| 7. అధ్యాయము | భవిష్యత్ విద్య ఆధారము | 65 |
| 8. అధ్యాయము | హృదయము | 80 |
| 9. అధ్యాయము | చక్రములు, వాటి దళముల మీదున్న అక్షరములు | 98 |
| 10. అధ్యాయము | చక్రముల శక్తి ద్వారా గ్రంథులను ప్రభావితం చేసుకొనుట | 112 |

## మొదటి అధ్యాయము

# THE SOUL AND ITS MECHANISM

## యొక్క సంక్షిప్త రూపము

The world is now undergoing a catharsis. The believers as well as non-believers, theists or atheists, materialists or spiritualists, all are in utter confusion. Our attitude towards philosophical and psychological thought of East, entire omission of Eastern thought from our books, is because of undiscriminating awe or of equally undiscriminating distrust. East has its own idioms, and untranslated they make a strange jargon of confused poetizing or self-mystification.

Both East and West have specialized thinking. But specialized thinking has its value if it leads to an ultimate integration. The Western study of glands and the Eastern study of chakras or "centers" have to be now integrated and in depth study of these will lead to an integrated system of scientific orientation of religions.

The most precious bit of knowledge we possess today about man is that he is a creature of his glandular secretions. Man as a distinctive organism, is the product of number of cell factories. Life, body and soul emerge from the activities of the magic ooze of their silent chemistry.

Man is regulated by his Glands of Internal Secretion. Dr. Rubin says, " the physical appearance of the individual, his physical traits, or what might be called the chemistry of his soul, are demonstrated in a great measure by the character and amount of internal secretions of his various glands."

Eastern psychology deals with that which it claims lies at the back of the form. It is spiritual and transcendental. It assumes a soul and a spirit and all its deductions are based on this premise. It fully admits the form and the structure, but lays emphasis upon the one who uses the form and the energy with which he drives forward. It is the psychology of life and energy.

If the soul exists – and this must be demonstrated – and is the conscious divine soul, can it be aware of the physical plane as well as of its divine affiliations? If it is the dominant energy, producing all manifestation – and this too must be proved – cannot that energy be adapted to the structure which it uses in such a wise and significant manner that the best results may be achieved?

Cannot the scientific knowledge of the West about form, and the accumulated and inherited wisdom of the East about the nature of the Soul be brought together intelligently so that a perfect expression of the Soul may be produced through the medium of the mechanism?

Cannot matter reach upwards towards mind and Soul and Spirit – call it what you will – and cannot Spirit, assisting that urge upwards, perfect the vehicle through which it demonstrates, and thus shine more radiantly?

Psychology, is the science of the activity of man, as a living organism, in the environment in which he finds himself – the science of the interplay between man and that of environment.

Hocking says : " The self is indeed a system of behavior. It is a system of purposive behavior emerging from a persistent hope. The kernel of the self is its hope."

This field of human behavior has three main factors:

1. Environment.
2. Human apparatus or response apparatus.
3. Conduct. The inter-relation between environment and response apparatus.

It is through nervous system, perhaps the most intricate and wonderful part of human structure, that we contact our environment, the external world and are adapted to function in it. Through this system we become aware of information ceaselessly conveyed to us from the net work of nerves, spinal cord and the brain.



Dr. Rubin in his 'Your Mysterious Glands' says, " we are now rapidly coming to believe that all we are and all we may ever hope to be, depends very largely whether or not we have been born with normal ductless glands."

Dr. Cobb, tells us, "....only three and a half grains of the thyroid secretion stands between intelligence and idiocy. It is gruesome thought to realize that the absence of one chemical can result in a failure of development of the mind and body of an individual."

It should also be remembered that so far, no chemical discoveries justify any bright hopes of improving the human normal. Less than normal amount causes deficiency problems, whereas increasing the normal amounts generates another form of abnormality and not a genius.

The statement - Samatvam Yoga Uchyate - Balance is yoga, now has to be given a deeper consideration.

Glands may be divided into two main groups, those which are concerned with the drainage system – the lymphatic glands – and those which secrete products for use in daily bodily work.

The second group, whose duty is to contribute fluids which, acting in concert with each other, control and regulate the bodily processes, consist of two subdivisions. The first of these contain glands with ducts, down which they discharge their contents. The second possess no ducts, and their secretions are absorbed directly into the blood stream. These are known as ductless glands, or 'endocrine organs' and their products called internal secretions.

Dr. Berman tells us, "Body- mind is a perfect corporation. Of this corporation the glands of internal secretion are the directors...Behind the body, and behind the mind is this board of governors." All the glands work in unison. They are known to correlate their activity, to balace each other, and through their united effect, it is claimed, to make a man what he is.

The blood system and the nervous system pursue their own activities but are closely linked with the endocrine system. The blood acts mysteriously as the carrier of the peculiar hor-

mones of the different glands, and the nervous system seems more specifically related to the psychical development incident to the normal, or abnormal, functioning of endocrine glands.

Beginning with the head, and working downwards there are seven glands of special importance. These are:

| NAME | LOCATION | SECRETION |
|---|---|---|
| Pineal | Head | Unknown |
| Pituitary<br>-anterior<br>-posterior | Head | <br>Unknown<br>Pituitrin |
| Thyroid | Throat | Thyroxin |
| Thymus | Upper Chest | Unknown |
| Pancreas | Solar Plexus region | Insulin |
| Adrenals<br>-cortex<br>-medulla | Behind the kidneys | <br>Unknown<br>Adrenalin |
| Gonads | Lower Abdomen | Of the testes and ovaries |

Above details are not final. Experiments with the ductless glands are being continued. But basic postulates of the Author remain.

Link the above table with the Lalita Sahasranama as Rakini... food ... location ... figures of goddesses... their weapons etc.

1. THE PINEAL GLAND - It is suggested that this gland regulates our susceptibility to light, that it has a definite effect upon sex nature and is related to brain growth.

In the ancient belief that the pineal gland is the seat of the soul and in the fact apparently established that the pineal gland is a distinctive gland of childhood and atrophies later, is there not, perhaps, some real connection of hidden truth?



2. PITUITARY - location head, secretion of anterior gland unknown, secretion of posterior, pituitrin.

It is really two glands in one. It has a close relation to sex, and is also related to such periodic phenomena as sleep and sex epochs. It is a gland of continued effort, of energy consumption and is essential to life. Insufficient pituitary development causes conspicuous moral and intellectual inferiority, and lack of self-control. With good pituitary development there is pronounced mental activity and endurance.

Post pituitary governs maternal-sexual instincts, and their sublimation's, the social and creative instincts, energizes tender emotions. (sajal shraddha ) .

The ante pituitary is the gland of intellectuality. Capacity of mind to control its environment by concepts and abstract ideas. ( prakhar pragya ) Shiva- shakti.

3. THYROID - location throat, - secretion thyroxin.

This gland is found astride the neck, above the wind pipe, close to the larynx, and is a very large gland. It was once a sex gland, is frequently called the 'third ovary', is always involved in ovarian cases. We are also told that it is the great differentiation of tissues, and has anti-toxic power, preventing poisoning and increasing resistance to poison. [ is it related to the lord Shivas halahala?]

Above everything else the thyroid gland is the controller of the metabolism of energy. It has been called the efficient lubricator of energy transformation, and is the greatest catalyst of energy in the body. It controls the speed of living and is the keystone of the endocrine system.

4.THYMUS - location upper chest - secretion unknown.

It seems to be connected with the irresponsible nature of children, and over-functioning in adult years, produces the irresponsible man or woman, and the amoral people.

5. PANCREAS - location, solar plexus region - secretion, insulin.

It is close to solar plexus , which is the brain of the instinctual animal nature and is closely concerned with the 'mobilization of energy' for physical and mental purposes. It has two secretions, both insulin, one concerned with the digestive processes and the other known to be vital to the metabolism of sugar.

6. ADRENALS –location behind kidneys, secretion of the cortex adrenals unknown, of the medulla adrenals, adrenaline.

They are concerned with general growth, and the growth of the brain cells. Primarily the glands of combat. ' all the evidence points to its medulla as the secretor of the substance which makes for the phenomena of fear, and to its cortex as dominant in the reactions of anger.'

7. GONADS – location, lower abdomen · secretion, that of male testes and female ovaries.

The details of the glands shows that a saint can be made into a sinner and the sinner into a saint, and this merely by increasing or decreasing certain internal secretions. Thus a man is no better, no worse, than the equipment he comes into the world and his mechanism is the sum total of him. He can improve it or misuse it, but the apparatus is the determining factor. Free-will is eliminated and immortality denied.

As for the individual, are glands and glandular functions primary causes, or are they merely effects or instrumentalities? Is there not, in truth, something greater which lies beyond? Is there not in each one of us a soul which functions through the whole physical and psychic mechanism?

For answers to these questions, let us turn to the Wisdom of the East.

The Oriental psychologist starts with that which the Occidental regards as hypothetical. His position may be summed up as follows:

1.There is nothing but energy, and it functions through a substance which interpenetrates and actuates all forms, and which is analogous to the ether of modern world. Matter is energy or



spirit in its densest form, and spirit is matter in its most sublimated aspect.

2. As this ether interpenetrates all forms, every form has an etheric form or etheric body.

3. As the tiny atom has a positive nucleus, or a positive nuclei, as well as negative aspects, so in every etheric body there are positive centers of force in the midst of negative substance. The human being too has an etheric body which is positive to the negative physical body, which galvanizes it into activity, and which acts as its coherent force, holding it in being.

4. The etheric body of man has seven main nuclei of energy through which various types of energy flow, producing his psychical activity. These nuclei are related to the cerebrospinal system, and the base of this psychical activity, or the seat of the soul nature, is situated in the head. The governing principle therefore is in the head and from this center the entire mechanism should be directed, and energized through the medium of the other six force centers.

5. Only certain centers are now functioning in man and the rest are quiescent. In a perfect human being all the centers will function fully and produce perfect psychical unfoldment and a perfect mechanism.

Inherent in substance, and a perpetual counterpart of it, is life, incessant life. Life and substance are one and the same, one and forever inseparable, but different aspects however, of one and the same. Life is, activity or spirit, and substance, form or matter. Life is the father and begets [pitaha masya jagatah dhata ...], substance is the mother and conceives [ yonih..].

In addition to these two aspects, of life and substance, there is still a third. Life is theoretical or potential activity, and needs a field of operation [ kshetra and kshetrajya]. Substance furnishes this and in the union of life and substance, there flames forth active energy.

Thus we have a single reality, universal substance: but at the same time a coexistent duality, - life and substance, and

at the same time, a coexistent trinity, life, substance and the resultant interaction which we call consciousness or soul.

In taking on density, energy takes on, or descends into, seven degrees or planes. Man exemplifies three. He has his physical body, his emotional mechanism and his mind body, and consequently functions on three planes, or is awake on three, the physical, the emotional and the mental. He is on the threshold of the fourth and higher factor, the Soul, the Self and will next awaken to that realization.

In addition to seven planes, each plane has seven sub-planes. We will discuss only the seven sub-planes of the lowest or physical plane.

Three sub-planes of the physical are known to every school boy. The solid, liquid and gaseous. For example, ice, water and steam. In addition there are four subtler planes, or rather four different types of ether. These four are co-existent with each of the three well known sub-planes and interpenetrate them. [ Are they the solids as muscle, skeleton etc., liquids as blood, urine, sweat etc., gases as the air we breath, the gases produced in the intestines etc., and then the manas, buddhi, chitta and ahamkar penetrating the three?]

The etheric counter part, whether of man or of any physical thing, is of the universal substance, of universal life, and of universal energy. It partakes of all of these. But it is not self-sufficient or independently existing. It draws upon the reservoir of universal energy, and in it the etheric counter part lives and moves and has its being. Energy is thus functioning through the etheric.

This is true to man also. The universal energy functions through his etheric body. And as man exists on seven planes, so the etheric body has seven points of contact with energy, - but as only three planes are active, and four dormant, so only three force centers are fully developed and the four as yet undeveloped.

No less a scientist than Sir Isaac Newton accepts the universal medium of ether without question. In the last paragraph of his Prncipia, he says –



" And now we might add something concerning a most subtle spirit which pervades and lies hid in all gross bodies; by the force and action of which spirit, the particles of bodies mutually attract one another at near distances, and cohere if contiguous; and electric bodies operate to greater distances, as well repelling as attracting the neighboring corpuscles; and light is emitted, reflected, refracted, inflected, and heats bodies; and all sensation is excited, and the members of animal bodies move at the command of the will, namely by the vibrations of this spirit, mutually propagated along the solid firmaments of nerves, from the outward organs of sense to the brain, and from brain into the muscles.

But these are things that cannot be explained in few words, nor are we furnished with that sufficiency of experiments which is required to an accurate determination and demonstration of the laws by which this electric and elastic spirit operates."

Encyclopedia Britanica gives under the heading of 'ether'-

" Whether space is mere geometrical abstraction, or whether it has definite physical properties which can be investigated, is question which in one form or another has often been debated. As to the parts which are occupied by matter, that is a substance which appeals to the senses, there has never been any doubt; and whole science may be said to be an investigation of properties of matter. But from time to time attention has been directed to the intervening portions of space from which sensible matter is absent; and this also has physical properties, of which the compete investigation has hardly begun. [ Ruche akshare ....]

" These physical properties do not appeal directly to the senses, and are therefore comparatively obscure; but now there is no doubt of their existence; even among those who still prefer to use the term space. But a space endowed with physical properties is more than a geometrical abstraction, and is most conveniently thought of substantial reality, to which therefore some other name is appropriate The term used is unimportant, but long ago the term ETHER was invented, it was adopted by Isaac Newton, and is good enough for us. The term ether therefore

connotes a genuine entity filling all space, without any break or cavity anywhere, the one omnipresent physical reality, of which there is growing tendency to pèrceive that everything in the material universe consists; matter itself being in all probability one of its modifications...[ Akhanda madlakaram....]

" Thus an ether is necessary for the purpose of transmitting what is called gravitational force between one piece of matter and another, and for the still more important and universal purpose of transmitting waves of radiation between piece of matter and another however small and distant they may be... [ gurur brahma...]

షట్చక్రాల గురించి చెప్పేటప్పుడు ముందు మూలాధార చక్రము గురించి చెప్పకుండా విశుద్ధి చక్రము నుంచి ప్రారంభిస్తారు. ఇలా పై నుంచి కాకుండా, క్రింద నుంచి కాకుండా మధ్యలో నుంచి ఎందుకు ప్రారంభించాలి అని అనుమానం వస్తుంది. దీనికి కారణము అకారాది క్షరాంతము వర్ణాలు విశుద్ధి చక్రం నుంచి ప్రారంభమై ఆజ్ఞా చక్రముతో పూర్తవుతాయి. అందుచేత అదేక్రమంలో షట్చక్రాలను కూడా చెప్పటం జరుగు తోంది. పైన వివరింపబడిన దేవతలు గర్భస్థ పిండము యొక్క స్వరూపము, దాని రంగు, అవసరాలు, సవ్యంగా పెంచుకోవటానికి కావల్సిన వివరణ పై శ్లోకాలలో ఇవ్వబడినది.

ఉదాహరణకు సంతానోపనిషత్తులో మాతృ గర్భంలో పిండం ఏ విధంగా ఏర్పడు తుంది? ఏ రకంగా అభివృద్ధి చెందుతుంది? అనే విషయాలు చెప్పబడ్డాయి.

మాతృ గర్భంలో శుక్ల రక్త బిందువులు మిశ్రమం కావటంచేత రజోబిందువు ఏర్పడుతుంది. ఈ రెండు బిందువులు కలిసిన తరువాత వారాంతానికి బుద్బుదాకారం (బుడగ) ధరిస్తుంది. పక్షాంతాన పిండముగా ఏర్పడి మాసాంతాన అది గట్టిపడుతుంది.

**ఏకరాత్రే కలలం భవతి**

**సప్తరాత్రోషితం బుద్బుదం భవతి**

**అర్ధమాసాభ్యంతరేణ పిండో భవతి**

**మాసాంతరేణ కఠినోభవతి**

శుక్ల రక్త బిందువుల మిశ్రమం కావటంచేత అది పాటల వర్ణంలో ఉంటుంది. దీనికి ఒకే ముఖము ఉంటుంది. ఈ ముఖ రంధ్రం ద్వారానే తల్లి భుజించిన ఆహారం పిండానికి అందుతుంది. ఈ గర్భస్థ శిశువునే వజ్రేశ్వరి అంటారు.

విశుద్ధి చక్రంలో చెప్పిన దేవత ఈ పిండమే. అందుకే అది పాటల వర్ణంలో ఉంటుంది. ఒకే ముఖం ఉంటుంది. పాయసాన్నప్రియ. గర్భిణి అయిన తల్లికి ఈ నెలలో పాయసాన్నము ఆహారము.

మిగతా చక్రాలకు గర్భస్థ పిండానికి గల సంబంధాన్ని పైన చెప్పిన విధంగా అన్వయించుకోవాలి.

యోగ విద్యకు సంబంధించిన విషయాలు శాస్త్రవేత్తలకి తెలియదు కదా! అందువల్ల వారు గ్రంధులు, వాటి స్రావాలు గురించి మాత్రమే చెప్పారు. మన ఋషులు లోతులలోకి



వెళ్ళి దాని గురించి చాలా చాలా విషయాలు చెప్పారు. వాటిని మనం నేటి వైజ్ఞానిక జ్ఞానానికి కలుపుకోవాలి. ఇంతవరకు ఏం తెలుసుకున్నాం మనం? పీనియల్ గ్రంధి, పిట్యూటరీ గ్రంధి, థైరాయిడ్ గ్రంధి, థైమస్ గ్రంధి, పాంక్రియాస్ గ్రంధి, ఎడ్రినల్ గ్రంధి, గోనాడ్స్ గ్రంధులు అని విదేశీయులు కనిపెట్టినటువంటి గ్రంధులు ఎక్కడెక్కడ ఉన్నాయో ఖచ్చితంగా మన యోగ విద్యలో చెప్పినటువంటి చక్రాలు కూడా అక్కడే ఉన్నాయి అని. ఎందుకలా ఉన్నాయి? ఎలా పనిచేస్తున్నాయి? అనే దానికి వివరణ చెబుతూ కొన్ని ఆధారాలు మన దగ్గర ఉండాలి అని చెప్పాను. అవి ఏంటంటే-

For answers to these questions, let us turn to the Wisdom of the East.

The Oriental psychologist starts with that which the Occidental regards as hypothetical. His position may be summed up as follows:

1. There is nothing but energy, and it functions through a substance which interpenetrates and actuates all forms, and which is analogous to the ether of modern world. Matter is energy or spirit in its densest form, and spirit is matter in its most sublimated aspect.

2. As this ether interpenetrates all forms, every form has an etheric form or etheric body.

3. As the tiny atom has a positive nucleus, or a positive nuclei, as well as negative aspects, so in every etheric body there are positive centers of force in the midst of negative substance. The human being too has an etheric body which is positive to the negative physical body, which galvanizes it into activity, and which acts as its coherent force, holding it in being.

4. The etheric body of man has seven main nuclei of energy through which various types of energy flow, producing his psychical activity. These nuclei are related to the cerebro-spinal system, and the base of this psychical activity, or the seat of the soul nature, is situated in the head. Th[illegible] in the head and from this center the entire [illegible] should be directed, and energized through the medium of [illegible] six fo[illegible] centers.

5. Only certain centers are now functioning in man and the rest are quiescent. In a perfect human being all the centers will function fully and produce perfect psychical unfoldment and a perfect mechanism.

ఎక్కడైతే విదేశీ వైజ్ఞానికులు వదిలిపెట్టారో అక్కడి నుంచి మన యోగ వైజ్ఞానికులు మొదలుపెట్టారు. అది గుర్తుంచుకోండి. యోగవిద్యలో ప్రవేశించగానే ఆజ్ఞా చక్రం మీద ధ్యానం చేయటం మొదలెడతాం. మూలాధారం నుంచి ఆజ్ఞా వరకు మన శ్వాస, ప్రశ్వాసలను నడపడం మొదలెడతాం. మనం ఈ విధమైనటువంటి జ్ఞానంతో శ్వాసను నడపాలి. అందుచేత తెలుసుకోండి There is nothing but energy శక్తి తప్ప ఇంకేమీ లేదు. మన భారతీయ ఋషులు చెప్పినది ఏంటంటే శక్తి తప్ప మరి ఇంకేమి లేదు అని. దీనినే ఆది శంకరాచార్య సౌందర్య లహరిలో ఇలా వర్ణించారు-

**శివశక్త్యా యుక్తో యది భవతి శక్తః ప్రభవితుం**
**నచే దేవం దేవో నఖలు కుశలః స్పన్దితుమపి।**
**అతస్త్వా మారాధ్యాం హరిహర విరించాదిభి రపి**
**ప్రణంతుం స్తోతుం వా కథ మకృత పుణ్యః ప్రభవతి॥**

మొదటి సూత్రం ఏంటంటే ఉన్నదల్లా శక్తి ఒక్కటే. అది పదార్థం ద్వారా పనిచేస్తుంది. రూపాంతరం చెందిన పదార్థమే శక్తి లేక ఆత్మ...... ఈ మొదటి నియమం బాగా హృదయంగమము చేసుకోండి. శక్తి మాత్రమే ఉన్నది. ఈ శక్తి ఘనీభవిస్తే పదార్థం అవుతుంది. ఈ పదార్థం సూక్ష్మీకృతం అయితే ఆత్మగానీ, శక్తి కానీ అవుతుంది. ఇవి రెండూ కలిస్తే రూపం ఏర్పడుతుంది. ఆ రూపం ఆ రూపానికి తగిన పని చేస్తుంది. అదే పై శ్లోకం అర్థం.

శివ అంటే పదార్థం. శక్తి అంటే ఎనర్జీ. అది మన మొదటి హైపొథసిస్. హైపొథసిస్ అంటే అర్థం ఏమిటో తెలుసా- నిరూపణ లేనటువంటి సిద్ధాంతం అని. సైన్స్‌కి అది హైపొథసిస్ కావచ్చు కానీ మనకు అది నియమము. ఆధునిక విజ్ఞానం ఏం చెప్తుంది అంటే ఈ ఏడు గ్రంథుల్లో నుండి వచ్చేటటువంటి స్రావాల వల్లే నీ యొక్క ఐ.క్యూ. కానీ, ఆలోచనా విజ్ఞానం కానీ నియామకం అవుతుంది అని. అందుచేత నీవు తెలివైన వాడివైతే అది నీ గొప్ప కాదు. నువ్వు తెలివి తక్కువ వాడివైతే అదీ నీ తప్పు కాదు. తప్పు ఎవరిది?



ఎవరైనా అడిగితే మీరు చెప్పండి- నన్నేం చేయమంటారు? నా గ్రంథులు అలా ఉన్నాయి అని. గొడవ వదిలిపోతుంది. నువ్వు ఎవరినైనా ఎదురించావంటే- ఎడ్రినల్ గ్రంథి fight (ఎదిరించటం) or flight(పారిపోవటం) జవాబు ఇవ్వగల్గేటటువంటి గ్రంథిలో flight లేకుండా fight ఉంది కాబట్టి దానికి కావలసిన స్రావాలు వస్తున్నాయి కనుక యుద్ధం చేయగల్గుతున్నావు. అది నీ తప్పు కాదు. నిజంగా ఆధ్యాత్మిక విద్య అక్కడినుండే మొదలౌతుంది.

అర్జునుని దగ్గర ఆ పారిపోయే గుణం, పోరాడే గుణంగా,(flight/fight) ఎడ్రినల్ గ్రంథిలోని స్రావాల వలన ఎలా మారతాయో చెప్పేదే సాంఖ్యయోగం. ఒక అత్యంత పిరికివాడిని, నేను యుద్ధం చేయలేను అనేవాడి చేత యుద్ధం చేయించగలిగేటటువంటి స్రావాలు ఎలా ఏర్పడతాయో, ఆ అంతర్గతమైన మార్పు ఎలా వస్తుందో తెలిపేదే సాంఖ్య యోగం. వాటి ఉత్పత్తి, అంతర్గత మార్పు, వాటిలోపల వస్తే తప్ప బాహ్య జగత్తులో ఆ మార్పు రాదు. అదే కురుక్షేత్రమైన ధర్మక్షేత్రం. మన శరీరంలో మంచి చెడుల మధ్య పోరాటంగా నిరంతరము సాగుతూనే ఉంటుంది. పరిస్థితులకు భయపడి పారిపోతావా లేక ఎదురొడ్డి పోరాడతావా? అన్నదే ప్రశ్న.

ఇప్పుడు మనం ఆ స్థితిలోనే ఉన్నాము. అది కురుక్షేత్రమైన ధర్మక్షేత్రం. అనగా సాధారణంగా మానవుడు కురుక్షేత్రంలోనే ఉంటాడు. తను చేస్తున్నటువంటి పనులను కేవలం తాత్కాలికమైన ఆనందం కొసం చేస్తాడు. కురు క్షేత్రంలో చేసే పనులను ధర్మక్షేత్రంలా చేయగలిగినప్పుడు యోగి అవుతాడు. అందుకే ముందు కురుక్షేత్రంలో అడుగుపెట్టిన అర్జునుడు పారిపోవటానికి ప్రయత్నించాడు. ఎందుకంటే విపరీత పరిస్థితులున్నాయి కనుక. కానీ ఆ విపరీత పరిస్థితులే ధర్మ క్షేత్రంలోకి ప్రవేశించిన ప్పుడు తనకు పూర్తిగా అనుగుణ్యంగా మారిపోతాయి అనేది భగవంతుని ఆశ్వాసన. దీనిని నిరంతరం మనము స్మరణలో ఉంచుకోవాలి.

**తస్మాత్త్వముత్తిష్ఠ యశో లభస్వ జిత్వాశత్రూన్ భుంక్ష్వరాజ్యం సమృద్ధమ్॥**
**మయైవైతే నిహతాః పూర్వమేవ నిమిత్త మాత్రం భవ సవ్యసాచిన్॥** (భ.గీ 11-33)

తా:- అందుచేత నీవు లే. కీర్తిని సంపాదించుకో. శత్రువులను సంహరించి సమృద్ధమైన రాజ్యాన్ని అనుభవించు. వీళ్ళు నా చేత ముందే చంపబడ్డారు. సవ్యసాచీ! నీవు నిమిత్తమాత్రుడవికా.

**ద్రోణం చ భీష్మం చ జయద్రథం చ**

**కర్ణం తథాన్యానపి యోధవీరాన్‌।**

**మయా హతాంస్త్వం జహి మావ్యథిష్ఠాః**

**యుధ్యస్వ జేతాసి రణే సపత్నాన్‌॥ (భ.గీ 11-34)**

తా:- నా చేత చంపబడిన ద్రోణుడిని, భీష్ముడిని సైంధవుడినీ, కర్ణుడినీ అలాగే ఇతర వీరుల్ని నీవు చంపు. విచారించకు. యుద్ధం చెయ్యి. శత్రువులను యుద్ధంలో జయిస్తావు అని శ్రీకృష్ణుడు భయపడి పారిపోతున్న అర్జునునికి మనోధైర్యాన్ని ఇచ్చాడు.

ఈ పుస్తకము చదువుతున్న వాళ్ళు అలా నిలబడగలరా? ఆ ఆశ్వాసన మర్చిపోతాం మనం. అది మర్చిపోవటం వల్ల రకరకాలైనటువంటి సంస్థలు ఏర్పడి మేము చెప్పిందే సరైనది, మిగతా వాళ్ళు చెప్పింది తప్పు అని మిగతా వాళ్ళది వినకపోవటం జరుగుతోంది. అది ఏ గ్రంథి లోపం వల్ల వస్తుందో మనం తర్వాత చదువుకుందాం. ప్రస్తుతం మనం గ్రంథుల స్రావాల మీద ఆధారపడి జీవిస్తున్నాము. కానీ యోగులు ఏ స్థితికి వెళ్ళారు? గ్రంథులని, వాటి స్రావాలను మార్చే స్థితికి వెళ్ళారు. గ్రంథుల్ని కనుక మార్చుకుంటే జీవితాలే మారిపోతాయి.



## నాల్గవ అధ్యాయము

# వర్ణాశ్రమ వ్యవస్థ

సవ్యమైనటువంటి గ్రంథుల యొక్క స్రావం మన శరీరంలో ఉంటే దానిని అమృతం అంటారు. అమృత స్రావం మన శరీరంలోని 72,000 నాడుల్లో సరిగ్గా ప్రవహించి నపుడు నీవు ఒక పరిపూర్ణమైనటువంటి వ్యక్తిగా మారతావు. ఆ పరిపూర్ణమైనటువంటి వ్యక్తిత్వానికి రెండు రూపాలిచ్చారు. ఒకటి బుద్ధుడు. ఇంకోటి క్రీస్తు. ఆ ఇద్దరూ కలిస్తే ఏమౌతాడో వాడు పరిపూర్ణమైనటువంటి వ్యక్తిత్వం అన్నారు. బుద్ధుడూ పరిపూర్ణంగా లేడు. క్రీస్తూ పరిపూర్ణంగా లేడు. కాని బుద్ధుడు, క్రీస్తు ఇద్దరూ కలిస్తే ఎటువంటి పరిపూర్ణ మానవుడుంటాడో మీరు ఊహించండి. అలాంటి వ్యక్తిగా ప్రతీ వ్యక్తీ మారాలి. అది భారతీయ యోగ శాస్త్రం ప్రపంచానికి అందజేసేటటువంటి ఆదర్శం, లక్ష్యం.

ఈ లక్ష్యం సాధించటానికి మనకు మూడు పూర్ణిమలు ఎప్పుడూ ఉపయోగ పడతాయి. అవి ఏప్రిల్ పూర్ణిమ, మే పూర్ణిమ, జూన్ పూర్ణిమ. ఈ మూడు పూర్ణిమలను చాలా స్పష్టంగా ప్రణాళికాబద్ధంగా ఉపయోగించుకోవాలి. అప్పుడు మీకు ఏ ఆలోచనలు వచ్చినా ఖంగారు పడకండి. అవి మీ స్వంత ఆలోచనలు కావు. మీ స్రావాలు అలా ఉన్నాయి. దీన్ని సరిచేసుకోవడానికి ఈ మూడు పూర్ణిమలను మీరు ఉపయోగించుకోవాలి. అవి ఏప్రిల్ పూర్ణిమ, మే పూర్ణిమ, జూన్ పూర్ణిమలు. పూర్ణిమకు రెండు రోజులు ముందు- పూర్ణిమ - పూర్ణిమ తరువాత రెండు రోజులు చాలా తీవ్రంగా పూర్ణిమ ధ్యాన తరగతులు నిర్వ హించుకుని, అవగాహన చేసుకోవటానికి మీరు సిద్ధపడాలి.

అసలు ఇదంతా మనం ఎందుకు చెప్తున్నాం అంటే -ధర్మ, అర్థ, కామ, మోక్షాలనే పురుషార్థాల ప్రయత్నంలో ప్రస్తుతం మానవ జాతి కామము, అర్థముమీద మాత్రమే నడుస్తోంది. కోర్కెలు(కామ). కోర్కెలు తీర్చుకోవటానికి ధనం(అర్థం) ఇది తప్ప ఇంకేమి అక్కర్లేదు. మనిషి ఈ రకంగా ఉండటం వల్ల గ్రంథుల యొక్క స్రావాలు అసంబద్ధంగా ఉన్నాయి. అంటే శరీరం సరిగా పనిచేయదు. మీరు కోర్కెల మీద కోర్కెలు తీర్చుకోవటానికి

**గీతలో వర్ణాశ్రమ వ్యవస్థ**

**చాతుర్వర్ణ్యం మయా సృష్టం గుణ కర్మ విభాగశః।**
**తస్య కర్తార మపిమామ్ విద్ధ్య కర్తార మవ్యయమ్॥ (భ.గీ. 4-13)**

గీతలోని ఈ శ్లోకంలో సాంఘిక వ్యవస్థ నాలుగు వర్ణాలుగా విభజించబడినట్లు చెప్పబడింది. బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్రులుగా వారి సామర్థ్యాన్ని బట్టి, వారి అభిరుచిని బట్టి, ప్రజలను ఈ నాలుగు వర్గాలుగా విభజించటం జరిగింది. సమాజం ఒక క్రమపద్ధతిలో నడవాలంటే దానిని కొన్ని వ్యవస్థలుగా విభజించాలి. ప్రతీ సామాజిక వ్యవస్థలోనూ ఈ నాలుగు విధములైన వర్గాలుంటాయి. అవే Teachers (బ్రాహ్మణ), Rulers(క్షత్రియ), Business people (వైశ్య), helpers to the above (శూద్రులు).

అయితే ఈ నాలుగు వ్యవస్థలను దాటిన మరొక నూతన వ్యవస్థను గురించి వీరబ్రహ్మంగారు పంచములని చెప్పగా, వారినే గాంధి మహాత్ముడు హరిజనులుగా కీర్తించారు. పైన చెప్పిన నాలుగు వ్యవస్థలకి అతీతమై, భగవంతునికి శరణాగతి చెందినవారు ఈ పంచమవర్గం వారు. వీరికి ఏ నియమాలు వర్తించవు. కేవలం భగవంతుని ఆజ్ఞలలోనే జీవిస్తారు. వారే అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకులుగా గుర్తించబడతారు. అటువంటి వారున్న జాతికి భౌతిక స్వాతంత్ర్యం కూడా లభిస్తుంది. కారణమేమంటే, వారు తమ శరీరంలో ఆత్మరాజ్యస్థాపన కావించుకున్నారు కనుక. వారున్న ప్రాంతములో కూడా రామరాజ్యస్థాపన జరుగుతుంది. ఇక్కడ హిందువులను గురించి మాత్రమే చెప్పటంలేదు. దేహము దేవాలయముగా మార్చుకున్న వారి స్థితిని గురించి చెప్పబడుతోంది. ఆ స్థితికి రావటానికి మన కషాయకల్మాషాలు నాశనం కావటానికి భగవద్గీతలో శ్రీకృష్ణుడు ఇలా చెపుతాడు- 'సర్వధర్మాలను విడిచిపెట్టి, నన్నే శరణు పొందుము. ఈ ప్రపంచములోనున్న సకల పాప పుణ్యముల నుంచి నిన్ను విముక్తుడిని చేస్తాను'.

**సర్వధర్మాన్ పరిత్యజ్య మా మేకం శరణం వ్రజ।**
**అహం త్వా సర్వపాపేభ్యో మోక్షయిష్యామి మాశుచః॥ (భ.గీ.18-66)**



కావల్సినటువంటి ధనం మీద మాత్రమే మీ దృష్టి ఎప్పుడు కేంద్రీకరిస్తారో కుటుంబాలలో గొడవలొస్తాయి. సమాజంలో తిరుగుబాటు వస్తుంది. దేశాల మధ్య యుద్ధాలు వస్తాయి.

ఇవికాక మిగతా రెండు పురుషార్థాలున్నాయి. ధర్మం, మోక్షం. ధర్మాచరణ చేయడం వలన మీరు కామ, అర్థముల వైపు మళ్ళించే గ్రంధుల స్రావాల ప్రభావం నుంచి ముక్తి పొందుతారు(మోక్షం). ధర్మం అనేది ఏం చేస్తుంది అంటే మీకు మీ శరీరంలో ఉన్నటువంటి స్రావాలు ఎలా ఉన్నాయో స్పష్టంగా తెల్పుతుంది. వాటినే బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర జాతులు లేక ధర్మాలు అన్నారు. అవి స్రావాల లక్షణాలను తెల్పుతాయి. ఈ స్రావాల ధర్మానుసారంగానే జీవించాలి, లేకపోతే ఇబ్బందులు పడతారు. అదే ఈనాడు ఆధునిక విజ్ఞానం కూడా చెప్తోంది.

Dr. Berman tells us, " Body – mind is a perfect corporation. Of this corporation the glands of internal secretion are the directors.... Behind the body, and behind the mind is this board of governors." All the glands work in unison. They are known to correlate their activity, to balance each other, and through their united effect, it is claimed, to make a man what he is.

'మోక్షము' అనే పురుషార్థం నీ గ్రంధుల యొక్క స్రావాల నుండి ముక్తినిస్తుంది. అప్పుడు నీవు 'రాజాధి రాజ యోగిరాజువు' అవుతావు. అంటే అప్పుడు నీ బాధ్యతలు పెరుగుతాయనా? తగ్గుతాయనా? ఆలోచించుకోండి. కానీ ఈనాడు మోక్షమంటే బాధ్యతల నుంచి పారిపోవటమని భావిస్తున్నారు.

"you will be beyond your body" అంటే నీవు స్వేచ్ఛను పొందుతావు. కానీ ఇదంతా చేయటానికి మనం ఒక జీవాత్మ అంటూ ఉన్నది అని నిరూపించుకోవాలి. అంతే కదా! ప్రస్తుతం ఆత్మ ఉన్నదో లేదో మనకు తెలియదు కానీ- ఆత్మ అనే పదం నేను వాడటం లేదిక్కడ- జీవాత్మ అనే పదం వాడుతున్నాను. అందుచేత 'సోల్' అనే పదానికి తెలుగు పదం జీవాత్మ. దేవుడు అనే దానికి మనం పరమాత్మ అనే పదం వాడుతున్నాం. జీవాత్మ అంటే నీ శరీరంలో ప్రస్తుతం నీ యొక్క ఏడు గ్రంధుల యొక్క స్రావాల మీద ఆధారపడే చేతనత్వం. అందుచేత నీ చేతనత్వం నీ శరీరంలో ఉన్న గ్రంధుల స్రావాల మీదనే ఆధారపడి ఉన్నది. అది జీవాత్మ. శాస్త్రవేత్తలకు జీవాత్మ అంటే తెలియదు. అందుచేత వాళ్ళు దీని గురించి ఆలోచించలేరు.

మనం ఏమంటాం? జీవాత్మ ఉంది. ఆ జీవాత్మ ఈ శరీరాలను నిర్మించుకుంటుంది. ఈ శరీరాలను నిర్మించుకున్నటువంటి జీవాత్మ తన పరిణామక్రమంలో రకరకాల స్థాయిలను దాటి ఒక స్థాయికి వచ్చిన తర్వాత తానే భగవత్ స్వరూపంగా మారుతుందని అంటాం. కానీ, ఇది నిరూపించటానికి చాలా కాలం పడుతుంది. నిరూపించబడలేదు అని ఈ పుస్తకం వ్రాసినప్పుడంటున్నారు. కానీ ఇప్పుడు ఆత్మ ఉన్నది అనటానికి కావల్సినన్ని నిరూపణలున్నాయి. అది మనం తర్వాత చదువుకుందాం. దాని తర్వాత ఒకవేళ నిజంగా జీవాత్మ ఉంటే, జీవాత్మే ఈ శరీరాలను నిర్మించుకుంటూ ఉంటే అత్యద్భుతమైనటువంటి యోగ విద్యలో, యోగ శక్తితో పరిపూర్ణమైనటువంటి శరీరాలను జీవాత్మ తొందర తొందరగా నిర్మించుకొనలేదా? అనేది కూడా మనం చదువుకోవాలి. రెండు విషయాలు అర్థమయ్యాయి కదా! అందులో ఒకటి చాలా స్పష్టంగా ఏమర్థమైంది? పరిణామక్రమంలో సృష్టిలో విచిత్రమైన కారణం వల్ల.... (ఆసక్తి ఉన్న వాళ్ళు కావాలంటే లెడ్ బీటర్ వ్రాసిన "Man whence how and whither" అనే పుస్తకం చదవండి.)

"Man whence how and whither" అందులో ఆయన ఏం చెప్తాడు? మనిషి చంద్రమండలంలోంచి వచ్చాడని, చంద్రమండలంలోంచి వచ్చిన మనిషికి గురు గ్రహం నుంచి శుక్రగ్రహం నుంచి విశేషమైన స్పందనలు వచ్చాయనీ, ఆ స్పందనల వల్ల మనిషి జంతువుల కంటే రెండు కోట్ల సంవత్సరాలు పరిణామక్రమంలో ముందు కొచ్చాడనీ ఉంది. అంటే సృష్టి యొక్క కాలంలో చూసుకుంటే మనం చాలా చాలా ముందు న్నాము. కానీ సరిగ్గా చెప్పాలంటే ఒక కోటి తొంభై ఐదు లక్షల సంవత్సరాలు ముందున్నాం. రెండు కోట్ల సంవత్సరాలు ముందున్న ఈ మానవ శరీరాన్ని సరిగ్గా ఉపయోగించుకోకపోతే వెనక్కి వెళ్ళిపోతాము. సరిగ్గా ఉపయోగించుకోకపోవడమంటే ఏంటో కూడా జాగ్రత్తగా గుర్తుంచుకొండి. కొన్ని ప్రమాదాలు ఎలా పొంచి ఉంటాయో అర్థం చేసుకోండి.

ఒక కుటుంబంలో పరిపూర్ణమైన నిష్ఠతో, మడిగా, తడిగా నియమాలన్నీ పాటిస్తున్న ఒకామె నాకు తెలుసు. నిరంతరం భగవన్నామ స్మరణ చేసేది. ఆవిడ శరీరాన్ని వదిలేసింది. మామూలు జ్ఞానంతో మనం ఏమనుకుంటామంటే ఆవిడ చాలా ఉచ్ఛ స్థితికి వెళుతుందని. ఆవిడ ఏమీ ఉచ్ఛస్థితికి వెళ్లలేదు. గేదె జన్మ ఎత్తింది. సాయి లీలామృతంలో మానవులు మేకలుగా, కప్పగా, పాముగా సాయి యొక్క గురుభాయిలుగా ఉన్నప్పటికీ కూడా ఎలా దిగజారారో తెలుసుకోవచ్చు.



అందుచేత ఈ నియమాలని మీరు చాలా జాగ్రత్తగా ఆలోచిం చుకోండి. Don't be fools in practising the rules. కానీ నియమాలు మిమ్మల్ని ఎక్కడికి తీసుకెళతాయో నాకు తెలియదు. బియ్యం ఉడుకుతున్నప్పుడు ఏ బియ్యపు గింజ పైకి వెళ్ళుతుందో ఏ గింజ క్రిందకి వస్తుందో ఎవరికి తెలుసు? ఉడికిపోయాక అన్నీ సమానంగా ఉంటాయి. కానీ ఉడకకముందు? ఉడికే బియ్యం పైకి వెళ్తాయి, ఉడకనివి క్రిందికొస్తాయి. అర్థమైందా!

అందుకని నియమాలని గ్రుడ్డిగా అనుసరించకండి. అవగాహనతో పాటించండి. మీరు ఏ నియమాలు పెట్టుకుంటారనేది అవగాహనతో పెట్టుకోండి. మీరు ఏ నియమాలు పెట్టుకుంటారనేది మీ ఇష్టం. ఎందుకంటే మీకు మీమీదున్న అవగాహన నాకు ఉండదు గదా! అదే స్వేచ్ఛ అంటే.

భారతదేశాన్ని స్వాతంత్ర్యం చెయ్యాలని(మ్లేచ్ఛుల పరిపాలన అంతమొందించాలని) ముకుంద బాల బ్రహ్మచారనే యోగి ప్రయత్నించాడు. కాని చివరికి ఎలా పుట్టాడు? మ్లేచ్ఛుడిగా పుట్టాడు. కానీ ఆ హిందూ సంస్కారాలు పోలేదు. అందుచేత భారతదేశ స్త్రీలని పెళ్ళి చేసుకుని ఒక క్రొత్త మతాన్ని (దీన్-ఏ-ఇల్లాహి) రూపొందించడానికి ప్రయత్నం చేశాడు. అతనే అక్బరు చక్రవర్తి. దేన్ని అసహ్యించుకున్నాడో ఆ జాతిలోనే పుట్టాడు. కానీ యోగి కనుక చక్రవర్తిగా జన్మించాడు. అందుచేత మీరు నియమాలను పెట్టుకుని నియమాలతో బంధింపబడిపోతే ఒక చివరి అంచుకి వెళ్ళినవారు తరువాత జన్మలో రెండో చివరికి వెళతారు. మరు జన్మలో సమయం లేకపోతే ఈ జన్మలోనే వెళతారు. అందుకని పిచ్చి నియమాలు పెట్టుకోకండి.

విదేశీయుల విషయాలను వదిలేసి మనం ఎక్కడికొచ్చాం? మన శరీరంలో చక్రాలున్నాయి. ఈ చక్రాలని మన వశం చేసుకోవచ్చు. వాటిని వశం చేసుకోవటం ద్వారా మనం ఈ శరీరంలో లేకుండా ఈ శరీరాన్ని ఉపయోగించుకోగలం అనే సిద్ధాంతాన్ని అర్థం చేసుకున్నాం. శిర్డీసాయి అలా ఉపయోగించుకున్నారు. సత్యసాయి అలా ఉపయోగించుకుంటున్నారు. లాహిరి మహాశయ అలానే ఉపయోగించుకున్నారు. అది మన లక్ష్యం అవ్వాలి. నువ్వు శరీరానికి బద్ధుడవై మోక్షం కావాలి, ముక్తి కావాలి అంటే ఎలా? నిజమైన స్వేచ్ఛ ఏంటంటే నువ్వు ఈ శరీరంలో ఉంటూ కూడా అందరి శరీరాలలో ఉన్న చేతనత్వంతో సంబంధం కల్గి ఉండాలి.

అందుకే శిర్డీసాయి ఏమనేవారు? 5 1/2 అడుగుల ఈ శరీరమే నేననుకుంటే మీరు మూర్ఖులు అన్నారు. అది శిర్డీసాయికే కాదు అందరికి వర్తిస్తుంది. నేను ఈ శరీరంలోనే ఉన్నాననుకుంటే మనమూ మూర్ఖులమే. కానీ, ఈ శరీరంలో ఒక చేతనత్వంగా ఉన్నాను అనే ఆలోచన రావటం లేదు. శరీరమే నేను అనుకొని జీవిస్తున్నాం తప్ప శరీరం నాది అనటం లేదు. ఆలోచనలోని ఈ మొదటి తేడాని మీరు గమనించుకోండి. శరీరం నేను కాదు, కానీ దెబ్బ తగిలితే నాకు దెబ్బ తగిలింది అంటారు. బాధపడితే నేను చాలా బాధపడుతున్నాను అంటారు. ఆ మార్పు తెచ్చుకోవాలి. అంటే ఏమని చెప్పుకోవచ్చు?

పదార్థం, ఆత్మ లేక చేతనత్వం వైపు వెళ్ళాలి. ఆత్మ లేక చేతనత్వం పదార్థంలోకి దూరాలి. ఇవి రెండూ వేర్వేరుగానే ఉంటాయి. పదార్థం పదార్థంగానే ఉంటుంది. చేతనత్వం చేతనత్వంగానే ఉంటుంది. చేతనత్వం పదార్థాన్ని ఉపయోగించుకుంటూ, 'నేను పదార్థం కాను' అని తెల్సుకోగలగాలి. పదార్థం పదార్థంగానే ఉంటుంది. అది సృష్టించబడదు నశింపబడదు (The law of Conservation of Mass). అలాగే శక్తిని సృష్టించలేము మరియు నాశనం చెయ్యలేము (the law of Conservation of Energy). ఈ నియమాలని విజ్ఞాన శాస్త్రం ప్రతిపాదించింది. అందుచేత పదార్థం పదార్థంలానే ఉంటుంది. చేతనత్వం మారదు, కానీ చేతనత్వపు స్థాయిలలో మార్పు ఉండవచ్చు.

చేతనత్వానికి శాస్త్రవేత్తలు వాడే పదం ఏంటంటే శక్తి. శక్తి మారదు మరియు నాశనం చేయబడదు. ఇప్పుడు శక్తి పదార్థాన్ని ఉపయోగించుకుంటుంది. ఉపయోగించుకుని నేను పదార్థాన్ని అంటుంది - నేను పదార్థమును, నేను ఈ శరీరాన్ని అనుకుంటుంది. అది మాయ. అది పోగొట్టుకోవాలి. అంతేకాని ప్రకృతిలో మాయ లేదు. అంతా వాస్తవమే. అంతా నిత్యమే. అనిత్యమైనది ఏమీ లేదు. ఎందుచేతనంటే - Matter can neither be created nor destroyed- అంటే అర్థం ఏంటి? పదార్థము నిత్యమే. ఆత్మ, శక్తి కూడా నిత్యమే. కానీ శక్తి ఈ పదార్థాన్ని ఎలా ఉపయోగించుకోవచ్చు అన్నది అనిత్యం.

ఇవాళ ఈ పదార్థాన్ని ఉపయోగించుకోవచ్చు రేపు ఇంకో పదార్థాన్ని ఉపయోగించుకోవచ్చు. ఎల్లుండి ఇంకో దాన్ని ఉపయోగించుకోవచ్చు. ఎప్పుడైతే మీరు ఆ విధంగా ఉపయోగించుకోవటం నేర్చుకుంటారో, అప్పుడు మీకు ఏ శరీరం కావాలో ఆ శరీరాన్ని నిర్మించుకోగల్గుతారు. దీన్ని పరకాయ ప్రవేశం అంటారు.



| చక్రం |
| --- |
| 1. సహస్రారం |
| 2. ఆజ్ఞ |
| |
| 3. విశుద్ధి |

కాయ

కాయి.

కావు.

ప్తంటిని

పతంజలి యోగసూత్రాలలో కైవల్యపాదములోని 1 నుంచి 5 సూత్రాలు ఈ పరకాయ ప్రవేశాన్ని గురించి వివరిస్తాయి. అవి ఈ క్రింద ఇవ్వబడినవి.

1. జన్మౌషధిమంత్ర తపస్సమాధిజాః స్సిద్ధయః।

తా: జన్మతో, మూలికలతో, మంత్రాలతో, తపస్సుతో, సమాధితో సిద్ధులు కలుగుతాయి.

2. జాత్యాన్తర పరిణామః ప్రకృత్యాపూరాత్।

తా: మరొక జాతిగా పరిణమించుట ప్రకృతి పరిణామ సమాప్తివల్ల కలుగుతుంది.

3. నిమిత్తమప్రయోజకం ప్రకృతీనాం వరణభేదస్తు తతః క్షేత్రికవత్।

తా: సత్కర్మలు, దుష్కర్మలు స్వయంగా ప్రకృతి మార్పులకు కారణములు కావు. అయితే అవి ప్రకృతి మార్పుల ఆటంకాలను తొలగిస్తాయి.

4. నిర్మాణచిత్తాన్యస్మితామాత్రాత్।

తా: యోగి నిర్మించిన చిత్తాలు అహంకారము వల్లనే కలుగుతాయి.

5. ప్రవృత్తిభేదే ప్రయోజకం చిత్తమేకమనేకేషామ్।

తా: రకరకాల ఈ కల్పిత చిత్తాల ప్రవృత్తులు వేరువేరుగా ఉన్నా మూల చిత్తం వీటన్నింటిని స్వాధీనం చేసుకుంటుంది.

## ఐదవ అధ్యాయము

# ప్రాక్ పశ్చిమాల కలయిక

Cannot the scientific knowledge of the West about form, and the accumulated and inherited wisdom of the East about the nature of the Soul be brought together intelligently so that a perfect expression of the Soul may be produced through the medium of the mechanism?

Cannot matter reach upwards towards mind and Soul and Spirit – call it what you will – and cannot Spirit, assisting that urge upwards, perfect the vehicle through which it demonstrates, and thus shine more radiantly?

అందుచేత ఇప్పుడు వచ్చిన ప్రశ్న అర్థం చేసుకోండి. భారతీయ యోగవిద్య నేర్పుతున్నటువంటి జ్ఞానాన్ని విదేశీయులు భౌతిక శరీరం గూర్చి చెప్పిన జ్ఞానాన్ని కలిపి మనం ఇంకో అద్భుతమైన మానవ జాతిని నిర్మించలేమా? అన్నది మన లక్ష్యం. accumulated wisdom of the east భారతీయ సంస్కృతిలో పేరుకు పోయినటువంటి యోగవిద్య రహస్యాలు రామాయణం, మహాభారతం, భాగవతం, ఉపనిషత్తులలో అనేకం ఉన్నాయి. ఇవి కాకుండా సహస్ర నామాలు. అందులో ముఖ్యంగా మనం నేర్చుకుంటున్న లలితా సహస్రనామాలు మొదలైన వానిలో యోగవిద్య గురించి అనంతమైన జ్ఞాన భాండారం ఉన్నది.

ఆధునిక విజ్ఞానం మానవ శరీర నిర్మాణ విజ్ఞానం యొక్క పరాకాష్ఠను అందుకుంది. భౌతిక శరీరంలో ఎక్కడెక్కడ ఏమేమి ఉన్నాయో అన్నీ తెలుసు. ఇంక వారికి భౌతిక శరీరంలో తెలియనిది అంటూ ఏమీ లేదు. వాళ్ళకన్నీ తెలుసు. ఇలాంటి పరిస్థితులలో మన భారతీయ ఋషులు అందించిన యోగవిద్యను, ఆధునిక విజ్ఞానవేత్తలు అందించిన విజ్ఞానాన్ని కలిపి ఒక నూతన మానవ జాతి నిర్మాణం చేయలేమా? ఎవరు చేయాలి? మనం చేయాలి. ఎందుకంటే దీనికి తగిన పృష్ఠ భూమి ప్రస్తుతం భారతీయులకు మాత్రమే ఉంది. లేకపోతే



జరగదు. మనం అనుకోవాలి. అనుకున్న తర్వాత ఆ తీవ్రత ఉంచుకోవాలి. ఈ క్షణంలో అనుకొని తరువాత వదిలేస్తే అయ్యేది కాదు. దీనిని చెయ్యటానికి కొన్ని లక్షల సంవత్సరాలు పట్టవచ్చు. పతంజలి చెప్పినట్లు 'తీవ్ర సంవేగానాం ఆసన్నః' తీవ్రమైన సంవేగం ఉంటే రేపే మార్చెయ్యవచ్చు.

The field of human behaviour has three factors.

1.Environment

2.Human apparatus or response apparatus

3.Conduct. The inter-relation between environment and response apparatus

మానవ జాతి మూడు రకాలుగా పనిచేస్తుంది.

1. **వాతావరణం.** (Environment) వాతావరణ కాలుష్య అధ్యయనం అనే పేరుతో ఆధ్యాత్మిక విజ్ఞానం ఇప్పుడిప్పుడే పాఠ్యపుస్తకాలలో కూడా ప్రవేశపెట్టబడింది. దీనికోసమే మీరు అనేక జన్మల నుంచి సిద్ధమౌతున్నారు. అది మీకు అర్థమవ్వాలి. అందు వల్లనే ఈ దేశకాల పరిస్థితులలో మీరు జన్మించారు. ఈ ప్రయత్నాలు మీరు చెయ్యకపోతే మీరు అవకాశాన్ని కోల్పోతున్నారు. అది మీ ఖర్మ. అవకాశం వచ్చిందంటేనే అర్థమేమిటి? మీకు అర్హతుందని. దానికోసం ఎన్ని త్యాగాలు చేస్తారు. ఏమి చేస్తారనేది మీమీద ఆధారపడుంది. దీన్ని వినటం కాదు- ఇంక ఆచరణలో పెట్టండి.

2. **శరీరం.** (Human apparatus or response apparatus) వాతావరణంలో మనముపయోగించుకునేది శరీరం. ఈ పరిస్థితులను ఉపయోగించుకోవడమే మానవజాతి లక్ష్యం. అనేక వేల సంవత్సరాల బట్టీ అనగా రామాయణ కాలం(లుమేరియా) మరియు మహా భారత (అట్లాంటియన్ )కాలంలో పొందిన జ్ఞానాన్ని మళ్ళీ ఈ కాలంలోనే మీరు ఉపయోగించుకోగలరు. ఈ కాలం దాటిపోతే ముందుకు వెళ్ళినా వెనక్కి వెళ్ళినా ఈ జన్మలో మీకున్న జ్ఞాన స్థాయి పూర్తిగా నిరుపయోగం అవుతుంది జాగ్రత్త. ఈ జ్ఞానం యుగసంధిలో మాత్రమే ఉపయోగపడుతుంది. ఈనాడు విద్యావిధానం భౌతిక విద్య నేర్చుకోవటానికి ఉపయోగించుకుంటున్నారు. మనం యోగవిద్య నేర్చుకోవటానికి ప్రయత్నిస్తున్నాము? అదీ విద్యే, ఇదీ విద్యే. అందుచేత ఎవరు ఏది నేర్చుకుంటారు అన్నది వాతావరణాన్ని బట్టి కాక

మానవ స్పందనని బట్టి ఉంటుంది. మానవ స్పందనని బట్టి వాతావరణం మారిపో తూంటుంది. దీనినే response apparatus అన్నారు.

3. తీసుకొనే చర్య విధానం(conduct) : వాతావరణమును, శరీరమును ఉపయోగించుకునే విధానం. ఇది ఒక త్రిపుటి.

1. వాతావరణం, 2. శరీరం, 3. దాన్ని ఉపయోగించుకునే విధానం.

Glands may be divided into two main groups, those which are concerned with the drainage system – the lymphatic glands - and those which secrete products for use in daily bodily work.

The second group, whose duty is to contribute fluids which, acting in concert with each other, control and regulate the bodily processes, consist of two subdivisions. The first of these contain glands with ducts, down which they discharge their contents. The second possess no ducts, and their secretions are absorbed directly into the blood stream. These are known as ductless glands, or 'endocrine organs' and their products called internal secretions.

గ్రంధులను రెండు రకాలుగా విభజించవచ్చు. 1.lymphatic glands అనేవి మానవ శరీరంలో ఉన్న చెత్తాచెదారాన్ని బయటకు తోయడానికి ఉపయోగపడతాయి. అందుచేత వీటిని డ్రైనేజ్ గ్లాండ్స్ అంటారు. బ్రహ్మాండంలో ఉన్నదే పిండాండంలో ఉంటుంది. అందుకనే మన పట్టణాలలో ఈ అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ విధానం ఉంది. ఇదంతా మన శరీరంలో ఉన్న lymphatic glands యొక్క ప్రతిరూపమే.

ఒకటి ఏం చెప్పుకున్నాం? lymphatic glands. రెండవ రకం గ్లాండ్స్ మళ్ళా రెండు రకాలుగా ఉన్నవి. అందులో 1.duct glands అంటే నాళ గ్రంధులు. నాళ గ్రంధులకు వాహకనాళికలుంటాయి. దీనిలో ఉత్పత్తి అయిన స్రావాలు ducts లేక నాళాల ద్వారా శరీరం యొక్క ఏ భాగాన్ని ప్రభావితం చెయ్యాలో తిన్నగా అవి అక్కడ విడుదల చేయబడతాయి. ఉదా:- నోటిలోనున్న సలైవరీ(లాలాజలం) గ్రంధులు, చర్మములోనున్న స్వేదగ్రంధులు, పాంక్రియాస్, లివర్ మొదలగునవి.

రెండో రకమైన వినాళ గ్రంధులకి, వాహక నాళికలు లేకుండా వాటి స్రావాలు రక్తములోకి నేరుగా శోషించబడతాయి. ఈ వినాళ గ్రంధులనే ఎండోక్రైన్ అవయవాలు



(endocrine organs) అని అంటారు. అవి ఉత్పత్తి చేసే పదార్థాలను అంతఃస్రావాలు (internal secretions) అంటారు. కాని వాటి పని చేసే తీరు ఎండోక్రైన్ వ్యవస్థ మీద ఆధారపడి వుంది.

The blood system and the nervous system pursue their own activities but are closely linked with the endocrine system. The blood acts mysteriously as the carrier of the peculiar hormones of the different glands, and the nervous system seems more specifically related to the psychical development incident to the normal, or abnormal, functioning of endocrine glands.

అంతేకాక రక్త ప్రసరణ చేసే వ్యవస్థ, నాడీ వ్యవస్థ వాటి పని అవి చేసుకుంటూ ఉంటాయి. ఎండోక్రైన్ వ్యవస్థ, నాడీ వ్యవస్థ, రక్త ప్రసరణా వ్యవస్థల మధ్య సంబంధాన్ని కలుపుతూ పనిచేస్తుంది. అంటే మన యొక్క నాడులు ఎలా పనిచేయాలో నిర్ణయించేది ఎండోక్రైన్ వ్యవస్థ. ఇవి సరిగ్గా ఉంటే మన నరాలు సరిగ్గా పనిచేస్తాయి, అవయవాలు సరిగ్గా పనిచేస్తాయి. రక్త ప్రసరణ సరిగ్గా ఉంటుంది. ఇక్కడ ఇంకో త్రిపుటి వచ్చింది.

1. రక్త ప్రసరణ వ్యవస్థ.

2. నాడీ వ్యవస్థ.

3. ఎండోక్రైన్ వ్యవస్థ.

# THE CIRCULATORY SYSTEM GENERAL




రక్త ప్రసరణ వ్యవస్థ





## HUMAN CIRCULATORY SYSTEM






## The Nervous System




నాడీ వ్యవస్థ

## Endocrine System




ఎండోక్రైన్ వ్యవస్థ



పట్టికలోని మొదటి గ్రంధి పీనియల్ గ్రంథి.

**1. పీనియల్ గ్రంధి** - సహస్రారం. ఈ గ్రంధి మనలను కాంతి ఎలా ప్రభావితం చేస్తుందో తెలుపుతుంది. మానవ జాతి ఎప్పుడైతే విద్యుత్తుని ఉపయోగించుకుని కాంతిని ఉపయోగించుకోవటం మొదలెట్టిందో, అప్పటినుంచి మన సహస్రార చక్రం జాగృత మౌతున్నది అని అర్థం. టీ.వి.ల ద్వారా, సినిమాల ద్వారా, సైకోడెలిక్ ఎఫెక్ట్స్ ద్వారా, ఇండ్లలో లైట్స్ ద్వారా, వీధిలైట్స్ ద్వారా మన సహస్రార చక్రం ప్రభావితమౌతోందని గుర్తించాలి. ఈ గ్రంధి లింగ- స్వభావం(sex nature) మీద కూడా ఖచ్చితమైన ప్రభావాన్ని చూపిస్తుంది. brain growth మీద కూడా దీని ప్రభావం ఉంటుంది. మన పూర్వీకులు పీనియల్ గ్లాండ్‌ని ఆత్మ యొక్క స్థానంగా గుర్తించారు. బాల్యావస్థలో చాలా ప్రముఖ పాత్ర వహించే ఈ గ్రంధి. తర్వాత కుంచించుకుపోవటం ఒక ఆధ్యాత్మిక రహస్యాన్ని తెల్పుతున్నట్లుందిగదా!

ఫ్రెంచ్ దార్శనికుడు Rene Descarte ప్రకారం పీనియల్ గ్లాండ్ -మనస్సు- మెదడు కలిసే స్థానము. అనగా మెదడు మనస్సు యొక్క కర్మేంద్రియము. మనస్సు మెదడు యొక్క జ్ఞానేంద్రియము.ఈ స్థానాన్ని ఆదిశంకరులు సౌందర్య లహరిలో -

**సుధాధారా సారై- శ్చరణ యుగళాంతర్విగళితైః**
**ప్రపంచం సించన్తీ-పునరపి రసామ్నాయ మహసా।**
**అవాప్య త్వాం భూమం- భుజగనిభ మధ్యుష్ట వలయం**
**స్వమాత్మానం కృత్వా - స్వపిషి కులకుండే విహారిణి॥ (సౌం.ల. 10)**

అని వర్ణించారు. అంటే - తల్లీ భగవతీ! నీవు నీ పాదద్వయము నడిమ భాగమునుండీ స్రవించిన అమృతధారా వర్షముచే 72 వేల నాడుల ప్రపంచమును తడుపుచున్నదానవై, తిరిగి అమృతాశయు కాంతి గల చంద్రుని వీడి మరల స్వస్థానమైన మూలాధార చక్రమును చేరి, అందు స్వస్వరూపమున పాము వలె చుట్ట చుట్టుకొని పృథ్వీ తత్త్వమునందు (కముల మధ్యస్థితమైన సన్నని రంధ్రమున సూక్ష్మముగా ఉన్నదానియందు) కుండలినీ శక్తివై నిద్రింతువు. (ఈ వివరణ పీనియల్, పిట్యూటరి గ్రంధుల జీవాత్మ యొక్క లేక లోనున్న గురువు యొక్క చరణ యుగళముగా గుర్తించాలి.)

అనేక మంది ప్రాచీన తత్త్వవేత్తలకిది 'ఆత్మనివసించే స్థానమే'. పైన్‌కోన్ ఆకృతి కల్గిన ఈ చిన్ని నిర్మాణం ఇప్పటికీ రహస్యంగానే ఉండి పోయింది. నేటి వైజ్ఞానికులు మాత్రము ఇదొక ఆంతరిక గడియారం వలె పని చేస్తుందనే నిర్ణయానికి వచ్చారు. అత్యంత చీకటిలో దాగి ఉన్నప్పటికీ ఇది కాంతి తీవ్రతకి పరోక్షంగా స్పందిస్తుంది. ఈ గ్రంధికి కావల్సిన వివరాలు కన్నుల ద్వారా అందచేయబడతాయి. సంధ్యాసమయమాసన్నమైనప్పుడు మాత్రమే ఈ గ్రంధి సక్రియమౌతుంది. melanine అనే హార్మన్‌ను స్రవించటం మొదలెడుతుంది. సూర్యోదయం కాగానే ఈ melanine ఉత్పత్తి ఆగిపోతుంది.

2. పిట్యూటరీ:- నిజానికిది రెండు గ్రంధుల కలయిక. anterior and posterior. ఇది లింగస్వభావానికి, కామోద్రేకానికి సంబంధించినది. periodic phenomena ( ఒక పద్ధతి ప్రకారం మళ్ళీ మళ్ళీ వచ్చే సంఘటనలు) ఉదా:- నిద్ర, ఋతుస్రావాలు మొదలగునవి దీని ద్వారా నియంత్రించబడతాయి. ఇది నిరంతర కృషికి సంబంధించిన గ్రంధి. శక్తిని ఉపయోగించుకునే గ్రంధి. ఇది జీవితంలో చాలా ప్రముఖ పాత్ర వహిస్తుంది. పిట్యూటరీ గ్రంధి యొక్క insufficient development అతిస్పష్టమైన నైతిక మరియు బౌద్ధిక తగ్గుదలను చూపిస్తుంది; self control (ఆత్మ నియంత్రణ) లేకపోవుటను సూచిస్తుంది.

ముందున్న పిట్యూటరీ భాగము మాతృ భావన దాంపత్య జీవితమును (maternal- sexual instincts) నియంత్రణ చేస్తుంది. దీని సక్రియమైన పనితీరు, వ్యక్తిలోని సృజనాత్మక శక్తిని పెంపొందిస్తుంది మరియు కోమల భావాలకి శక్తినిస్తుంది. దీనినే పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య సజల శ్రద్ధ (మాతృ శక్తి)అన్నారు.

వెనుక పిట్యూటరీ గ్రంధి ప్రజ్ఞని (intellect) పెంచుతుంది. సిద్ధాంతాల ద్వారా: Abstract ideas ద్వారా వాతావరణాన్ని మార్చగల్గే శక్తినిస్తుంది. దీన్నే గురుదేవులు ప్రఖర ప్రజ్ఞ అన్నారు (శివ శక్తి)

హం, క్షం దళాలుగా ఆజ్ఞా చక్రము ఈ శివశక్తుల కలయికను తెల్పుతుంది. దీన్నే శంకరాచార్యుల వారు 'శివః శక్త్యా యుక్తో............' అన్నారు.





3. **థైరాయిడ్ గ్రంధి**- ఇది చాలా పెద్ద గ్రంధి. Larynxకి దగ్గరగా wind pipe కి పైన కంఠము వద్ద ఉన్నది. ఇదొకక్కప్పుడుsex gland. తరచు దీనిని 3వ ovary గా వర్ణిస్తారు. అనేక ovarion cases లో ఇది involve అయివుంటుంది. అంతేకాక tissues మధ్య బేధాలను గుర్తించగలదు. దీనికి Anti toxic power ఉన్నది. విషప్రభావం నుంచీ రక్షణనిస్తుంది. మరియు విషనిరోధక శక్తిని పెంచుతుంది. శివుని యొక్క గరళ కంఠము దీనికి ఉదాహరణేమో! విషమనగా విషయ వాసనలు వైపుకి మనకి మనలను ఆకర్షించే స్పందనలు. థైరాయిడ్ గ్రంధి యొక్క అతి ముఖ్య క్రియాకలాపము ఎంటంటే శక్తి యొక్క metabolism ని నియంత్రణ చేయటం. అందువల్లే దీనిని శక్తి రూపాంతరణ యొక్క సక్షమ లుబ్రికెటర్ (efficient lubricator)గా పేర్కొంటారు. శరీరంలో ఉన్న శక్తి యొక్క అత్యంత శక్తివంతమైన ఉత్ప్రేరకము. ఇది జీవించే విధానము యొక్క వేగాన్ని నియంత్రణ చేస్తుంది. ఈనాటి ఫాస్ట్ లైఫ్, ఇన్‌స్టెంట్ ప్రొడెక్ట్స్ ఫాస్ట్ ఫూడ్స్‌కి థైరాయిడ్ గ్రంధి- విశుద్ధి చక్రం యొక్క క్రియాశీలతే కారణం. ఇది endocrine system యొక్క ఆధారశిల.

4. **థైమస్**:- ఇది ఛాతి యొక్క పై భాగమున ఉండును. ఇది పిల్లల యొక్క బాధ్యతా రహిత స్వభావమునకు సంబంధించి ఉంటుంది. పెద్దలలో దీని యొక్క అతి సక్రియత వలన బాధ్యతారహితంగా, నైతిక విలువల్ని పట్టించుకోని వ్యక్తులుగా తయారౌతారు.

5. **పాంక్రియాస్**:- ఇది బొడ్డు దగ్గరుంటుంది. దీని స్రావం insulin. ఇది solar plexus కి దగ్గరుండి జంతు స్వభావము(instinct) యొక్క మెదడుగా పని చేస్తుంది. భౌతిక, మానసిక లక్ష్య సాధనగా(mobilization of energy center) పని చేస్తుంది. ఇది రెండు రకాల స్రావాలని ఉత్పత్తి చేస్తుంది. రెండింటినీ insulin అనే అంటారు. ఒకటి జీర్ణప్రక్రియకి ఉపయోగపడితే రెండోది షుగర్ metabolism లో ప్రధాన పాత్ర వహిస్తుంది.

6. **ఎడ్రినల్స్**:- ఇది కిడ్నీ వెనుక ఉంటుంది. స్వాధిష్ఠాన చక్రము దగ్గర ఉంటుంది. కోర్‌టెక్స్ ఎడ్రినల్ యొక్క స్రావము తెలియదు. మెడుల్లా ఎడ్రినల్ నుండి ఎడ్రినలైన్ అనే స్రావము వస్తుంది. ఇది సాధారణంగా పెదుగుదల మీద ప్రభావాన్ని చూపిస్తుంది. బ్రెయిన్



సెల్స్ పెరుగుదలకి కూడా ఇదే కారణము. ముఖ్యంగా దీనిని combat gland అంటారు. ప్రస్తుతం లభించిన సాక్ష్యాలాధారంగా మెడుల్లా భయాన్ని కల్గించే స్రావాలను ఉత్పత్తి చేస్తే, కోర్‌టెక్స్ ఉత్పత్తి చేసే స్రావాలు కోపాన్ని కలుగ చేస్తాయి.

7. **గొనాడ్స్**:- పొత్తి కడుపు క్రింది భాగము. పురుషులలో టెస్టీస్, స్త్రీలలో ఒవరీస్ గా ఉంటాయి.

ఒక సాధువు దుర్మార్గుడుగానూ, ఒక దుర్మార్గుడు సాధువుగానూ మారటం అనేది గ్రంధుల అంతః స్రావాల యొక్క ఎక్కువ లేక తక్కువ సక్రియత వలన జరుగుతుంది. ఈ విధంగా వ్యక్తి తను ప్రపంచములోకి ఏ విధమైన పరికరాలతో వచ్చాడో( ఎండోక్రైన్ సిస్టమ్) ఆ విధంగానే ఉంటాడు. అతను దీనిని దురుపయోగము చేసుకోనూవచ్చు, అభివృద్ధి పరుచుకోనూ వచ్చు. కానీ ఈ పరికరమే నిర్ణయాత్మకమైనది. దీని వలన free will అనేది తీసివేయబడుతుంది. అందుచేత ఈ ఆధునిక విజ్ఞాన సిద్ధాంతాల వలన అమరత్వము అసంభవమౌతుంది.

వ్యక్తికి గ్రంధులు, ఆ గ్రంధుల స్రావాలు ప్రాధమిక కారణాలా? లేక అవి కేవలము విశేషస్థితుల యొక్క ప్రభావాలా? ఈ గ్రంధులు, శరీరము వెనకాతల(మెకానిజమ్ ) ఇంకా ముఖ్యమైన పెద్దదైన సత్యమేదైనా ఉన్నదా? ప్రతీ వ్యక్తిలోనూ ఒక ఆత్మ ఈ పరికరముల ద్వారా అభివ్యక్తమౌతున్నదా? ఈ ప్రశ్నలకి జవాబుగా మనము భారతీయ ఋషుల జ్ఞానాన్ని తెల్సుకోవాల్సి ఉంటుంది.

ఆధునిక విజ్ఞానము నేడు వేటినైతే ఊహలు అనుకుంటుందో, యోగులు అక్కడ్నుంచీ మొదలెడతారు. యోగుల సిద్ధాంతాన్ని క్లుప్తంగా ఇలా చెప్పవచ్చు.

1. శక్తి తప్ప మరింకేదీ లేదు. ఇది అన్ని పదార్థాలలోనూ వ్యాపించి సర్వత్రా ఉండి అన్ని రూపాలకి చేతనత్వాన్ని కల్గిస్తుంది. దీనిని ఆధునిక విజ్ఞానం యొక్క ఈథర్‌తో పోల్చవచ్చు. పదార్థము, శక్తి లేక ఆత్మ యొక్క స్థూల స్వరూపము. శక్తి లేక ఆత్మ, పదార్థము యొక్క రూపాంతరణ చెందిన స్థితి.

2. ఈ ఈథర్ అన్ని ఆకృతులలోకి చొచ్చుకొనిపోయి ఉంటుంది. కనుక ప్రతీ రూపానికి ఒక ఈథరిక్ శరీరం ఉంటుంది.

3. ఏ విధంగా పరమాణువులో ధనాత్మక ఋణాత్మక కేంద్రాలు ఉంటాయో అలాగే ప్రతీ ఈథరిక్ శరీరంలో ఋణాత్మక పదార్థానికి మధ్య ధనాత్మక శక్తి కేంద్రాలుంటాయి. మనిషిక్కూడా ఒక ఈథరిక్ శరీరం ఉంటుంది. ఇది అతని యొక్క ఋణాత్మక భౌతిక శరీరానికి ధనాత్మకంగా(+)గా ఉంటుంది. ఈ ధనాత్మకమైన ఈథరిక్ శరీరమే శరీరాన్ని సక్రియంగా ఉంచుతుంది. అంతేకాక దానిని ఒక పరిపూర్ణమైన సువ్యవస్థగల శరీరంగా ఉంచగల్గుతుంది. దీనినే యోగులు ప్రాణమయ శరీరం అన్నారు.

4. మనిషి యొక్క ఈథరిక్ శరీరం లేక ప్రాణమయ కోశము లేక భౌతిక శరీరానికి ధనాత్మకంగా ఉన్న శరీరం ఏడు ముఖ్యమైన శక్తి కేంద్రాలద్వారా విభిన్న రకములైన శక్తులు ప్రవహింపచేస్తూ, అతని యొక్క చేతనత్వమును క్రియాన్వితము చేస్తుంది. ఈ కేంద్రాలు cerebro spinal వ్యవస్థకి సంబంధించి ఉంటాయి. ఈ చేతనత్వ సక్రియత లేక భౌతిక మరియు మానసిక సక్రియతకి అధారం (seat of soul nature) మస్తిష్కములో స్థితమై ఉన్నది. ఇది మానవ శరీరము యొక్క క్రియాకలాపాలని నియంత్రించి, వ్యవస్థీకృతం చేస్తుంది. కనుక నియంత్రించే శక్తి శిరస్సులో ఉంది. శిరస్సులో ఉన్న ఈ కేంద్రము నుంచే మొత్తం పరికరము(మెకానిజమ్ లేక శరీరము) నియంత్రింపబడాలి. మిగతా ఆరు శక్తి కేంద్రాలు కూడా దీని నుంచే శక్తిని పొందుతాయి. (పీనియల్ గ్లాండ్- మిగతా ఆరు చక్రాలకు ధనాత్మకంగా పనిచేస్తుంది.)

5. ఈనాడు కొన్ని కేంద్రాలే మనిషిలో సక్రియంగా వున్నాయి. మిగిలినవి నిష్క్రియంగా ఉన్నాయి. ఒక పరిపూర్ణ వ్యక్తిలో అన్ని కేంద్రాలు పూర్తిగా పని చేస్తూ, పరిపూర్ణమైన మానసిక వికాసానికి దోహదం చేసే పరిపూర్ణ శరీరంగా రుపొందుతుంది.



ఆరవ అధ్యాయము

# మతములు - గ్రంథులు

ఈనాటి మానవులలో అన్ని చక్రాలు సక్రియముగా లేవు. కొన్ని మాత్రమే సక్రియంగా ఉన్నాయి. చక్రాలు ప్రాణమయకోశంలో ఉంటాయి. గ్రంథులు (glands) భౌతిక శరీరంలో ఉంటాయని గుర్తుంచుకోండి. జాగృతమై సక్రియంగా ఉన్న చక్రాలు కూడా అందరిలోనూ, ఒకే స్థాయిలో ఉండవు, ఒకే రకంగా అవి పని చెయ్యవు. చక్రాల యొక్క స్పందన తీవ్రత, జాగృతముగా లేని చక్రాలని బట్టి, చక్రాలcounterpart అయిన స్థూలశరీరములో ఉన్న గ్రంధుల స్రావాల బట్టీ, ఆ వ్యక్తుల యొక్క ఆలోచనా విధానము, నమ్మకాలు మారుతూ ఉంటాయి.

అందుకొరకే అలాంటి సక్రియముగా లేని చక్రాలు, సక్రియముగా ఉన్న కొన్ని చక్రాల స్థాయిని బట్టి, వాటిని సవరించటానికి అనేక మతాలు ఏర్పదుతూంటాయి. ఒకానొకప్పుడు ఈ మత సమూహాలన్నింటినీ స్పష్టంగా, వేర్వేరుగా గుర్తించగల్గాము. కనుక మతాలకు కఠిన నియమాలేర్పరచుకొన్నాము. వారలా సవ్యమైన దిశలో జీవించటానికి వీలుగా ప్రకృతి కూడా దానికి తగిన మానవ జాతి సమూహాలను మాత్రమే సృష్టించి, సహకరించేది. కానీ ఈనాడు అంతో, ఇంతో వ్యక్తులందరిలోనూ 5 చక్రాలు జాగృతమయ్యే ఉన్నాయి. దానికి తగ్గట్లు endocrine system లోని glands కూడా స్రావాలను స్రవిస్తూ, మానవజాతికి కావల్సిన విధంగా స్పందించటానికి వీలుగా ఉన్న response mechanism, అనగా శరీరాన్ని తయారు చేసుకుంటున్నది. అందువల్ల ఒక వ్యక్తి- కొన్నాళ్ళు ముస్లిమ్ మతానుకూల ఆచరణ వలన కొన్ని చక్రాలు సవరింపబడితే, తద్వారా endocrine system లో గ్రంధుల స్రావాలు సవరించబడి, మళ్ళీ ఇంకొన్ని చక్రాల్లోని లోపాలను సవరించటానికి క్రిష్టియన్ మతాచరణ చేయాల్సి వస్తుంది. తద్వారా సవరించబడినటువంటి చక్రాల ద్వారా endocrine glands లో ఇంకొన్ని రకాల స్రావాలు ఏర్పడి, ఆ తర్వాత మళ్ళీ హిందూ మతంలోని విభిన్న దేవీ, దేవతల ఉపాసనల ద్వారా,

అనేక విధములైన విశిష్టతాంత్రిక ప్రక్రియలద్వారా, ఒక పరిపూర్ణ వ్యక్తిత్వాన్ని సంతరించుకోవచ్చు. ఈ విషయాన్నే శ్రీరామకృష్ణ పరమహంస సాధనలు సుస్పష్టంగా తెల్పుతాయి. అంతేకాక మెహర్ బాబా, సత్యసాయి యొక్క సర్వమత సంకేతము ఇదే విషయాన్ని తెల్పుతున్నది. అందువల్ల నేటి మానవుడు మతాలపరంగా ఆలోచించకుండా, తన గ్రంథుల స్రావాలను బట్టి చక్రాలలోని లోపాలు తెల్సుకొని అవసరమైనన్ని రోజులు, అవసరమైన మతాల క్రియాకలాపాలు, వారి విధానంలోనే చేసి తీరాలి. వాతావరణంలో ఉన్న ఈ తరంగాలే మత మార్పిడికి కారణమవుతున్నాయి. మనక్కావలిసింది గ్రంథులయొక్క సవ్యమైన స్రావాల విడుదలేకానీ మతమార్పిడి కాదు.



## ఏడవ అధ్యాయము

# భవిష్యత్ విద్య ఆధారము

ఈ వివరాలు ఇంకా స్పష్టంగా అర్థం చేసుకోవటానికి కొన్ని ఆధారభూతమైన సూత్రాలు నేర్చుకోవాలి. శక్తి పదార్థములోకి అవతరణ చెందినప్పుడు ఏడు రకాలుగా సాంద్రతలను పెంచుకుంటూ ఏడు తలాలుగా ఆవిర్భవిస్తుంది.

1. ఆది తలం
2. అనుపాదక తలం
3. ఆనంద (ఆత్మ) తలం
4. విజ్ఞాన తలం
5. మనస్సు - (అరూప మనస్సు మరియు సరూప మనస్సు)
6. కామ తలం
7. భౌతిక తలం.

మొదట శక్తి మాత్రమే ఉన్నది. ఈ శక్తి ఘనీభవిస్తే పదార్థమౌతుంది. అత్యంత సూక్ష్మ సాంద్రత ఉంటే ఆత్మ అవుతుంది. ఈ శక్తి మొదట ఒక ఆది శక్తిగా ( the primary or the first) ఉన్నది. అది ఆది తలం. ఆదిలో కేవలం ఒకే రకమైన శక్తి ఉన్నది. ఆరు క్రమక్రమముగా పెరుగుతున్న సాంద్రతగల తలాలనుంచి క్రిందికి దిగి భౌతిక తలంగా మారింది. యోగ శాస్త్రజ్ఞులు ఏం చెప్తున్నారంటే పై ఆరింటి గురించి మనకేమి తెలియదు. మనకి తెలిసింది ఏంటంటే భౌతిక జగత్తులోని ఏడు ఉపతలాలు. మనము చెప్పుకుంటున్న ఈ ఏడు తలాలు, భౌతిక తలంలోని ఏడు ఉపతలాలు మాత్రమే. అవేంటంటే 7.1. భౌతిక - ఆది, 7. 2. భౌతిక - అనుపాదక, 7. 3. భౌతిక -ఆత్మ, 7. 4. భౌతిక- విజ్ఞాన, 7. 5. భౌతిక- మనస్సు(అరూప మరియు సరూప), 7. 6. భౌతిక- కామ, 7. 7.భౌతిక-భౌతిక తలాలు.

మనం ఆత్మ గురించి మాట్లాడుకున్నా, ఆది గురించి మాట్లాడుకున్నా మనకి అసలు ఆత్మ తలం గురించి గానీ, ఆ ఆది తలం గురించిగానీ ఏమి అర్థం కాదు. అర్థమైనవారు మహా యోగులు అవుతారు. మనం దేని గురించి మాట్లాడుకున్నా భౌతిక తలంలోని (ఏడవ తలంలోని) ఆ ఉపభాగమై ఉంటుంది. నిజానికి మనం ఎక్కడున్నామంటే - భౌతిక జగత్తు లోని మనోమయ సరూప తలంలో ఉన్నాము. (7.5. రూప తలంలో) రూపం లేకపోతే మనకేమీ అర్థం కాదు. యోగులు మానసిక తలంలోని అరూపా స్థితిలో జీవిస్తున్నారు. వారెవరైనా సరే. శ్రీరామశర్మ ఆచార్య కావచ్చు, సి.వి.వి కావచ్చు..... భౌతిక శరీరధారి ఎవరైనా ఇది దాటి వెళ్ళలేరు.

ఈ స్థితిని అరవిందో supramental descent అన్నారు. ఏ గురువు ఏ స్థాయిలో ఉన్నాడో అవగాహన చేసుకోవటానికి ఇది గుర్తుంచుకోవాలి. నా గురువు గొప్పంటే నా గురువు గొప్పని అనుకోవద్దు. కానీ గురువులందరూ ఎక్కడున్నారంటే- గాయత్రీ మంత్రంలోని స్వః తలంలోనే ఉన్నారు; కానీ మనకి చెప్పటానికి క్రిందికి దిగి వచ్చారు. మానవ జాతింక ఆధ్యాత్మిక విద్యలోకి ప్రవేశించుచున్నది తప్ప ఇంకా మానవ జాతికి ఆధ్యాత్మిక విద్య ఏమీ తెలియలేదు. ఎప్పుడు తెలుస్తుంది? జ్వాలాకుల్ మహర్షి వ్రాసిన పుస్తకం The Externalnalization of Hierarchy మనం మొదలెట్టినప్పుడు: 'సప్త ఋషులు బాహ్య అభివ్యక్తీకరణ' జరిగినప్పుడు ఆధ్యాత్మిక విద్య భూమిమీద స్థిరపడుతుంది. జ్వాలాకూల్ మహర్షి ఏం చెప్పారో తెలుసా?

ఇప్పటి మహా మేధావులైన వైజ్ఞానికలు ఏదో ఒక కారణం వల్ల ఆఫ్రికా అడవులలో బట్టలైనా కట్టుకోవటం చేతగాని వాళ్ళ జగత్తుకి వెళ్ళిపోయారు అనుకోండి. వీళ్ళ భౌతిక శరీర లక్షణాలు వారి భౌతిక శరీర లక్షణాలు ఒకేలా ఉంటాయి. కాకపోతే రంగు, ఒడ్డు, పొడవులలో తేడా ఉండవచ్చు. కానీ మానసిక స్థితిలో ఎంత తేడా ఉంది- శాస్త్రజ్ఞులతో పోలిస్తే వారికసలేమీ తెలియదు. అలాగే ఈ శాస్త్రజ్ఞుల స్థాయి కూడా ఆ ఋషుల స్థాయితో పోలిస్తే కొన్ని కోట్ల రెట్లు తక్కువ స్థాయిలో ఉంటుంది. మనకసలు ఏమీ తెలియదు. ఏదో నాలుగు ముక్కలు మాట్లాడేసుకొని అనుభూతి రహితంగా జీవ[illegible] ఈ ఏడు తలాల సాంద్రతను మీరు అర్థం చేసుకోవాలి. పరిపూర్ణమైనటువంటి ఘనీభవిం



చిన ఆత్మశక్తి ఏంటి అంటే భౌతిక శరీరం. కేవలం భౌతిక శరీరం ఇది. దీనినే ఏడవ తలం అన్నాము. అంటే ఫిజికల్ ప్లేన్. అంటే మెటీరియల్ ప్లేస్. అంటే ప్లేన ఆఫ్ మేటర్. మనం మాట్లాడుకునే ఆది తలం భౌతిక- ఆది తలం. అంటే 7.1 తలం. భౌతిక ఆది -శరీరము ఏడు రెట్లు ఘనీభవిస్తే మనక్కనిపిస్తున్న ఈ భౌతిక -భౌతిక (7.7 తలం) శరీరము ఏర్పడుతుంది.

ఇంకొంచెం స్పష్టంగా అర్థం చేసుకోవాలి అంటే- నీరు, బాష్పము, మంచు ఉంది అనుకోండి. మంచు నీటి యొక్క ఘనీభవించిన రూపమైతే, బాష్పము నీటి యొక్క వాయు రూపము. నీరు నీరులా ఉండడానికి మంచు ఘనీభవించి ఉండడానికి, బాష్పము వ్యాకోచించి ఉండడానికి కారణం సాంద్రతలలో తేడా. ఆయా పదార్థములలో ఉన్న అణువుల మధ్యనున్న ఖాళీ జాగాయే. ఈ ఖాళీ జాగాను ఆకాశము అంటాము. ఆకాశ తత్వము యొక్క లక్షణమేంటి? శబ్దమే కదా. రూపమునకు నామము ఉంది. నామాతీత స్థితిలో ఎక్కడుంటాం? విజ్ఞాన తలంలోనే ఉంటాం. నామాతీత స్థితిపైన ఏముందో అదే విజ్ఞాన మయ తలం. ఆత్మ దానికి పైనున్నది. దానికి పైనున్నది అనుపాదక తలం. దానికి పైనున్నది ఆది తలం.

మరి మీరెక్కడున్నారు? భౌతిక తలంలోనే ఉన్నారు. ఎంత నీచమైన స్థితిలో మనమున్నామో తెల్సుకోండి! ఎందుకు గురువులు మనల్ని పట్టించుకోరో మీకు అర్థమవ్వాలి. మీరు అరూప(నామరూపాతీత) స్థితికి వస్తే తప్ప గురువు చెప్పింది మీకేమీఅర్థం కాదు. ఇప్పుడు మీరున్న స్థితిలో మీకు గురువు ఏదైనా చెప్పాడనుకోండి, గీత గీసేసుకుంటారు. ఇంక ఆ గీత దాటరు. రూపం కదా, రూపాన్ని దాటగలగాలి. అగ్నిలో పదార్థాన్ని వేసి సూక్ష్మీకృతం చేసి, అంటే దాన్ని అరూపా స్థితికి తీసుకెళ్ళి చల్లార్చి (చల్లార్చటం అంటే సాంద్రత పెంచటం అన్నమాట) మనకి కావలసిన రూపాన్నిచ్చుకుంటాం. ఈ ప్రక్రియే యజ్ఞవిద్య అనే అద్భుతమైన శాస్త్రము. కాని ప్రస్తుతం మనం **'జీవాత్మ -దాని పరికరాలు'** అనే పుస్తకములో జీవాత్మ ఎక్కడున్నదో తెలుసుకోవటానికి ప్రయత్నిస్తున్నాము అది [illegible]ది యొక్క, ఆది తలంలో ఉంది.(1.1) ఆ స్థితికి చేరాలంటే భౌతిక ఏడు [illegible]టి(7.7- [illegible] యొక్క 7 తలాలు దాటాలి (6.7- 6.1.) అవి దాటాక మనస్సు యొక్క 7 తలాలు దాటాలి (5.7-

5.1). అలాగే 4.7-4.1, 3.7- 3.1, 2.7- 2.1, 1.7-1.1 అలా అన్ని తలాలు కలిపి మొత్తం 49 తలాలు దాటాలి. వీటినే 49 మరుద్గణాలు అని అంటారు. కానీ ఈ 49 మరుద్గణాలలో 42 కి మనం నమస్కారం పెట్టేస్తున్నాం. (అంటే ఆ తలాల గురించిన అవగాహన మనకు లేదు. (1.1- 6.7 తలాలు వరకు) ఆదిలో ఉన్నటువంటి 7, అనుపాదకలో ఉన్నటువంటి 7, (7+7= 14), ఆత్మలో ఉన్న ఏడు మొత్తం(14+7= 21). విజ్ఞానంలో ఉన్న ఏడు. (21+7= 28). మనస్సులో ఉన్న ఏడు కలిపితే మొత్తం 35. (28+7= 35). కామమయంలో ఉన్న ఏడు కలిపితే (35+7=42) మొత్తం 42 తలాలకి దణ్ణం పెట్టేస్తున్నాం. ఇంక మిగిలేదేమిటంటే ఏడవ తలమైన భౌతిక తలంలో ఉన్నటువంటి ఏడు తలాలో కూడా, మొదటి మూడు తలాలు భూర్ భువ: సువ: గురించి మనం మాట్లాడుకుంటున్నాం. తర్వాత ఉన్న మహః జనః తపః సత్యం ఈ తలాల గురించిన సవ్యమైన అవగాహన మనకు లేదు. ఒకవేళ తెలుసుకున్నా అది అసలైన సత్యము కాదు. కేవలం భౌతికమైన సత్యము మాత్రమే. ఇది మనం స్పష్టంగా చెప్పగలిగితే, ఈనాడు ఆధ్యాత్మికతలో చోటు చేసుకున్న అనేక గందరగోళాలు సమసిపోతాయి.

అందుచేత ఈ దేవాలయాలు కానీ, మసీదులు కానీ, ఈ గురుద్వారాలు కానీ ఇవన్నీ ఎక్కడున్నాయి? 2 1/2 తలాలలోనే ఉన్నాయి. (భూర్-1 + భువః-1+ స్వః లోని సరూప-1/2 =2 1/2 లో మాత్రమే ఉన్నాము. అరూప తలంలో లేము). 3 వ తలములోకి వస్తే నామము దాటిపోతాం. నామము దాటాక ఈ గందర గోళాలుండవు. కాని ఇది భౌతిక తలంలో జరిగేటటువంటిదే. అందుచేత ఈ రెండు రకాల వర్గీకరణలు మీరు గుర్తుంచు కోండి. శరీరములో ఉన్న ఏడు చక్రాలలో - మూలాధార చక్రము మీకు భౌతిక స్పందనలు అర్థమయ్యేటట్లు చేస్తుంది. స్వాధిష్టాన చక్రం లేదా కామమయ చక్రం మీకు కామమయ స్పందనలు అందేటట్టు చేస్తుంది. మనస్సు ప్రస్తుతము మీకు రూపాన్నే అందచేయగలు గుతోంది. మాట లేకపోతే భావాలు ప్రకటితం కావు. 'మౌనవ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ తత్వం' అనేది ఇక్కడ పనిచేస్తుంది. ఇంక మాట్లాడవల్సిన అవసరం లేదు. అసలు నిజమైన ఆధ్యాత్మిక తరగతులలో మీరు అక్కడికి వెళ్తారు, కూర్చుంటారు, వచ్చేస్తారు. 'మౌన వ్యాఖ్యా ప్రకటిత పరబ్రహ్మ తత్త్వం శిష్యాస్తే ఛిన్న సంశయః' అసలు గురువు ఏం చెప్పడు. కానీ వ్యాఖ్య ఇచ్చినట్లయిపోతుంది. సంశయాలు పోతాయి.





భరద్వాజ మాస్టారికి శిర్డీలో జరిగింది ఇదే. ఆ ఒక్క సంఘటనే ఆయన జీవితాన్ని మార్చివేసింది. శిర్డీ సాయికి, ఆయనకు భౌతిక సంబంధమేమీ లేదు. చెప్పవలసిందేదో బాబా మౌనంగా ఆ సమయంలో చెప్పేశాడు. బాబా చెప్పిన దానిని నేను పూర్తిగా చెప్పలేకపోయాను అని బాధను వ్యక్తం చేస్తుండేవారు భరద్వాజగారు. ఈ(సమాధి) అనుభూతి వచ్చాక ఆయనకి ఎంత ఆహారం తిన్నా అరిగిపోయేదట, హాయిగా నిద్ర పట్టేదిట, నిద్ర లేకపోయినా ఏమి అయ్యేది కాదట. ఆయనకి ఎవరిని చూడాలనుకుంటే వాళ్ళు వచ్చేవారట. భరద్వాజగారే స్వయంగా ఇదంతా వ్రాసుకున్నారు. దాన్ని మీరు చదవండి. మరి మనం సాయి దగ్గరకు వెళితే ఇది ఎందుకు జరగడం లేదు? ఎందుకు జరగడం లేదు అంటే మన చేతనత్వము విజ్ఞాన తలంలో లేదు కనుక. ఆ స్థాయిని ఎలా పొందాలో తెలిస్తే మనము కూడా ఆ అనుభూతిని పొందగలము.

ఆధునిక విజ్ఞానపరంగా సరూప మానసిక స్థితిని అర్థం చేసుకోవటానికి నీటి యొక్క ఉదాహరణ తీసుకుందాం. నీరు ద్రవ పదార్థము. మంచుగడ్డ దానియొక్క ఘనస్వరూపము. బాష్పము నీటియొక్క వాయుస్థితి. నీటిని వేడి చేస్తే బాష్పంగా మారుతుంది. అంటే నీటి అణువుల మధ్య శూన్యం వచ్చింది. అలాగే ఆల్కహాల్ వేడి చేశామనుకోండి. అది కూడా బాష్పంగా మారుతుంది. కానీ నీటి అణువుల మధ్య నున్న దూరం, ఆల్కాహాల్ అణువుల మధ్యనున్న దూరం ఒకటి కాదు. వేరువేరుగా ఉంటాయి. శూన్యంలో అణువుల మధ్య ఉన్న దూరాన్ని బట్టి ద్రవస్థితి మారుతుంది. నీటిని వేడి చేసినప్పుడు వాటి అణువుల మధ్య కొంత దూరం ఏర్పడుతుంది. దీనిని నీటి యొక్క బాష్పం అంటాము. ఆల్కహాల్‌ని వేడిచేసినప్పుడు వాటి అణువుల మధ్య కొంత దూరం ఏర్పడుతుంది. అలా ఏర్పడితే దాన్ని ఆల్కహాల్ బాష్పము అంటాము. నీటి అణువుల మధ్యకి ఆల్కహాల్ అణువుల మధ్యగల దూరాన్ని గనుక మనము చొప్పించగలిగితే అది ఆల్కహాల్ అవుతుంది. లేదా నీటి అణువుల మధ్యనున్న దూరాన్ని అలానే ఉంచితే అది నీరుగానే ఉంటుంది. ఈ ధర్మాన్ని ఉపయోగించుకొని బాబా నీటిని నూనెగా మార్చగలిగాడు. ఎందుకంటే బాబా అరూప తలంలో ఉన్నారు కనుక.



అందుచేత యోగి ఏమి చెయ్యగలడు? ఒక పదార్థానికి ఏ రూపము కావాలిస్తే ఆ రూపము ఇవ్వగలడు. ఆ మానసిక స్థితికి మీరు ఎదగగలగాలి. దానినే న్యూటన్ ఇలా చెప్పాడు- 'పదార్థాల మధ్య పదార్థాలు లేనప్పుడు కూడా 'ఈథర్' అనే ఒక పదార్థము ఉంటుంది'. శాస్త్రవేత్తలు దీనిని ఒప్పుకున్నారు. ముఖ్యముగా హైజెన్ అనే శాస్త్రవేత్త దీనిమీద చాలా ప్రయోగాలు చేశాడు. ఈథర్ గురించి వాళ్ళు చెప్పింది ఏంటంటే అది సర్వ వ్యాపకమ యిన ఒక పదార్థము. అసలు ఈథర్ లేని పదార్థము సృష్టిలో ఉండదు. పదార్థమే కాదు, ఆకాశముంది అంటే ఈథర్ ఉంది అని అర్థం. శాస్త్రవేత్తలు ఈథర్ అని ఎక్కడైతే వాడారో మన ఋషులు అక్కడ ప్రాణము అని వాడారు. అందుచేత ఆకాశం ఎక్కడ ఉంటుందో ప్రాణం అక్కడ ఉంటుంది. ప్రాణము ఎక్కడ ఉంటుందో ఆకాశం అక్కడ ఉంటుంది.

No less a scientist than Sir Isaac Newton accepts the universal medium of ether without question. In the last paragraph of his Prıcipia, he says –

> " And now we might add something concerning a most subtle spirit which pervades and lies hid in all gross bodies; by the force and action of which spirit, the particles of bodies mutually attract one another at near distances, and cohere if contiguous; and electric bodies operate to greater distances, as well repelling as attracting the neighboring corpuscles; and light is emitted, reflected, refracted, inflected, and heats bodies; and all sensation is excited, and the members of animal bodies move at the command of the will, namely by the vibrations of this spirit, mutually propagated along the solid firmaments of nerves, from the outward organs of sense to the brain, and from brain into the muscles. But these are things that cannot be explained in few words, nor are we furnished with that sufficiency of experiments which is required to an accurate determination and demonstration of the laws by which this electric and elastic spirit operates."

........Sir Oliver Lodge says- "What about ether which holds the atoms together, the welding ether which is essential to the characteristic configuration of a body [ *dwandwa samasakasyacha*... ] which is essential as the matter itself? " We do not usually attend to the ether aspect of a body; we have no sense organ for its appreciation, we only directly apprehend matter. Matter we apprehend clearly when young children, but as we grow up we infer the Ether too, or some of us do. We know that a body of characteristic shape, or indeed of any definite shape, cannot exist without the forces of cohesion – cannot exist therefore without the ether; - meaning by ether now not the whole, but the unmaterialized part of it, the part which is in the region of strain, the receptacle of potential energy, the substance in which the atoms of matter are embedded. Not only there is matter body, there is also an ether body; the two are coexistent."

" light is an affection of ether. Light is to ether as sound is to matter..."

తాంత్రికులు ఆకాశానికి 'శివ' అని పేరు పెట్టారు. ప్రాణానికి శక్తి అని పేరు పెట్టారు. ఆకాశం స్థిరంగా ఉంటుంది. ప్రాణశక్తికి గతి ఉంటుంది. అందుచేత ప్రాణ అంటే గతి. ఆకాశము అంటే స్థిరత్వము అని అర్థం. ఈ ఆకాశము సర్వవ్యాపకమైనది. ఆకాశం లేక ఈథర్ గురుత్వాకర్షణకు కారణమని న్యూటన్ చెప్పాడు. గురుత్వాకర్షణని కనిపెట్టిన న్యూటన్ ఈ ఈథర్ ఉండటం వల్లే గురుత్వాకర్షణ శక్తుందని అంటాడు. కానీ ఎక్కడ ఉంది ఈ ఈథర్? చంద్రునికి, సూర్యునికి మధ్య ఉంది. అందుచేత సూర్యునికి చంద్రునికి మధ్య గురుత్వాకర్షణ శక్తి పని చేస్తుంది. సూర్యునికి, పృధ్వికి, గ్రహాలకు మధ్య ఈ ఈథర్ ఉన్నది. కనుక గురుత్వాకర్షణ శక్తి పని చేస్తున్నది. న్యూక్లియస్‌కి ఎలక్ట్రాన్స్‌కి మధ్య ఈ 'ఈథర్' ఉంది కనుక ఎలక్ట్రాన్స్ దాని చుట్టు తిరుగుతున్నాయి.

ఎన్‌సైక్లోపీడియా ఆఫ్ బ్రిటానికాలో ఆకాశం గురించి చెబుతూ ఆకాశానికి భౌతిక లక్షణాలు ఉన్నవా? అని ప్రశ్న వేశారు. చివరికి శాస్త్రవేత్తలు కూడా ఆకాశము ఒక భౌతిక



పదార్థమే అని నమ్మవలసి వస్తోంది. ఎంత చిత్ర విచిత్రమయిన నమ్మకాలు వస్తున్నాయి అంటే శాస్త్రవేత్తల ప్రకారం అన్నిటికంటె బరువయిన పదార్థము ఏమిటంటే ఆకాశమే. మన దృష్టిలో ఆకాశం అంటే ఏమిటి? శూన్యం-ఖాళీ ప్రదేశము. కానీ అది ఖాళీ ప్రదేశము కాదు. అది చాలా చాలా పూర్ణ ప్రదేశము అని చెపుతున్నారు. 'పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే...' ఆకాశం నుంచి ఏ వస్తువును తీసినా మళ్ళీ అక్కడేగా పెట్టేది. దాన్ని ఎక్కడ విడదీస్తున్నావు నువ్వు. ఇక్కడ నుండి తీసి ఇక్కడే పెట్టినా, ఇక్కడ నుంచి తీసి ఎక్కడ పెట్టినా అదేమీ మారదు. కాని ఆకాశం యొక్క భౌతిక లక్షణాలు మనం ఎందుకు పట్టుకోలేకపోతున్నాం అంటే మన యొక్క ఇంద్రియాలలో ఆకాశము యొక్క లక్షణములను పట్టుకునే చక్రము సక్రియంగా లేదు. అనగా మన భౌతిక శరీరంలోని గ్రంధుల స్రావాలలో, ఆకాశాన్ని దర్శించగలిగే స్రావము ఏదీ లేదు. ఆకాశము యొక్క భౌతిక లక్షణాలని పట్టుకోవాలంటే మనలో నున్న విశుద్ధి చక్రము క్రియావంతమవ్వాలి.

ఆకాశము యొక్క స్వభావము ఏంటి? శబ్దము. నామానికి రూపం ఇస్తుంది. ఆకాశమే నువ్వు ఏ నామం ఉచ్ఛరిస్తే దానికి ఆ రూపం ఇస్తుంది. ఇక్కడ పద్మాలు కురవాలి అంటే పద్మాలు కురుస్తాయి. వర్షం కురవాలి అంటే వర్షం కురుస్తుంది. వర్షాలు ఆగిపోవాలి అంటే వర్షం ఆగిపోతుంది. ఇది విశుద్ధి చక్రాన్ని ఉపయోగించుకోవటం. చిన్న పిల్లలు ఎలా నడక నేర్చుకుంటున్నారో, అలాగే ఇప్పుడు మనం వాక్ ఇంద్రియాన్ని ఇష్టం వచ్చినట్లు ఉపయోగిస్తున్నాం. ఆధ్యాత్మిక జగత్తులో మొదటి మెట్టు ఏంటి అంటే మౌనం. పైథాగరస్ అనే శాస్త్రవేత్త ఎవరినైనా సరే పన్నెండు ఏళ్ళు మౌనంగా ఉంటే తప్ప తన ఏకాడమీలో చేర్చుకునేవాడు కాదు.

**ఆ మౌనము అనేది ఆకాశము యొక్క లక్షణము.** నువ్వు ఎంత మౌనముగా ఉండగలిగితే నీ యొక్క విశుద్ధి చక్రము అంత క్రియావంతం అవుతుంది. మీరు అవగాహన చేసుకోవలసింది ఏంటి అంటే, ఆకాశము కూడ ఒక భౌతిక పదార్థమే. ఒక భౌతిక పదార్థాన్ని నువ్వు ఎలా ఖండించగలవో, ఎలాగ దానికి ఆకృతి ఇవ్వగలవో, ఆకాశానికి కూడా నువ్వు అలాంటి ఆకృతి ఇవ్వవచ్చు. అలాంటి ఆకృతి ఇవ్వగలిగే ఋషే లాహిరీ మహాశయునికి దీక్ష ఇవ్వదలచుకున్నప్పుడు రాత్రికి రాత్రే ఏం చేయగలిగాడు? ఓ బంగారు కోటను

నిర్మించేయగలిగాడు. అందులో లాహిరీ మహాశయులు దీక్ష తీసుకున్నాడు. దీని వివరాలు 'ఒక యోగి ఆత్మకథ' అనే పుస్తకంలో దొరుకుతాయి. కృష్ణుడు తన యొక్క శక్తితో ఒక సంవత్సరం పాటు గోప బాల బాలికలను, ఆవులను, ఆవు దూడలను సృష్టించాడు. కనుక ఆకాశం ఖాళీ ప్రదేశము మాత్రం కాదు.

Modern physicians are recognizing increasingly the energy factor in connection with man. The electrical nature of the human unit is a natural out-growth of a necessary recognition that the physical body is formed of atoms, as all forms in the natural world.

The Occidental scientist recognizes ether and motion. The Oriental teacher speaks of Akasha and Prana.

The characteristic property of the vibrations of Akasha Tattva is to make the space in which the other tattvas and their derivatives exist.

Vivekananda says – Just as the Akasha is the infinite omnipresent material of this universe so is this Prana the infinite omnipresent manifesting power of this universe.

The energies which utilize the Akasha are divided into three main divisions according to the Ageless Wisdom –

1. Fohat – the will to exist – Iccha Shakti.
2. Prana – activity of the consciousness principle
   Kriya Shakti.
3. Kundalini – force latent in matter itself – Gyana Shakti.

ఆకాశ తత్వాన్ని ఉపయోగించుకోవటంలో ఉన్న సార్థకత మన వేదాంతం చెపుతుంది అని వివేకానంద అన్నాడు. వివేకానంద ఆకాశమే- ప్రాణము అని అంటాడు. శాస్త్రవేత్తలు దీనినే ఈథర్ అంటున్నారు. ఆకాశానికి కూడా భౌతిక లక్షణాలున్నాయి కానీ, దాన్ని ఎలా కొలవాలో మాకు తెలియటం లేదు అని అంటారు. అక్కడ ఆగిపోయారు వాళ్ళు. అక్కడే వాళ్ళు ఎందుకు ఆగివుంటారు? ఆకాశతత్వాన్ని పట్టుకోగల్గే విశుద్ధి చక్రం, దాని కంటే పైన ఉన్న చక్రాలు క్రియావంతమైతే తప్ప ఇది పట్టుకోలేరు. కానీ అసలు చక్రాలు ఉన్నాయి అని వాళ్ళకి తెలీదు. ఉన్నాయి అని తెలిస్తే కదా వాళ్ళు ఏదైనా చేయ



గలిగేది. అందుచేత మనం ఏం చేయ్యాలంటే ముందు అవి ఉన్నాయి అని వాళ్ళకి చెప్పాలి. వాళ్ళకి చెపుతూ మనం వాటిని సక్రియం చేసుకోవాలి. మనకే ఆ గొప్పతనం వస్తుంది, లేకపోతే వాళ్ళే దానిని పట్టుకుంటారు.

ఆకాశము, ప్రాణము యొక్క కలయికతోనే ఈ సంపూర్ణ సృష్టి ఏర్పడింది. దాన్నే మనం నామ రూపాత్మక సృష్టి అంటాము. రూపం, నామం మాత్రమే ఉన్నాయి. నామానికి తగిన రూపం ఉంది. కానీ ఇవి రెండూ దేని మీద ఆధారపడి ఉన్నాయి? ఆకాశము మీద ఆధారపడి ఉన్నాయి. విజ్ఞానమయ తలం మీద ఆధారపడి ఉన్నాయి. ఇంకోటి ఏం చెప్తున్నారు. శబ్దము- పదార్థానికి ఎలాగో, ఆకాశానికి కాంతి అలాగ. ఇది మన యోగులు మనకి ఇచ్చినటువంటి సూత్రం. చేతనత్వ విజ్ఞానం అర్థం కావాలంటే నేను మీకు వివేకానందలాగా భృకుటి వద్ద కాంతి దర్శనము చేస్తూ పడుకోవటం నేర్చుకోండి అని చెప్పాను.

సాధన:- మీరు పడుకున్నపుడు నల్లటి త్రికోణంలో తెల్లటి బిందువుని ఊహించుకోండి. కాంతి బిందువు దర్శనము అయితే మెల్లమెల్లగా ఆకాశ తత్వములోకి వెళ్ళిపోతారు. దాన్నే త్రాటకము అనేటువంటి పేరుతో తాంత్రికులు చేస్తూ ఉంటారు. రాత్రి పడుకునేటప్పుడు ఖచ్చితముగా జ్యోతి దర్శనము చేస్తూ పడుకోవాలి. మీరది చేస్తే మెల్లగా విజ్ఞానమయ కోశానికి వెళ్ళిపోగలుగుతారు.

అందుచేత ఇక్కడ ఏం చేప్తాడు అంటే "Light is an affection of ether. Light is to ether as sound is to matter" ఈ ఆకాశానికి ఏ విధముగా అయితే కాంతి ఉంటుందో అలాగే పదార్థానికి శబ్దము ఉంటుంది. The Ether is Endowed with creative power in space and on earth.

ఈ ఆకాశానికి సృజనాత్మకమైనటువంటి శక్తి ఉన్నది. గురు బ్రహ్మాగురుర్విష్ణు: గురుర్దేవో.... అంటే ఎవరి గురించి మనం చెప్పుకుంటున్నాం? ఆకాశాన్ని గురించి చెప్పుకుంటున్నాం. ఆకాశాన్ని మీరు ఎప్పుడైనా చూశారా! మీ మధ్య ఉన్నదంతా ఆకాశమేగా. మీరు లేనిది చూస్తున్నారు. "యన్నేతిన్నేతి వచనైర్నిగమా ఊచు: " అంటారు వేదాలలో. మనమధ్య ఉన్నది ఆకాశమేగా, కానీ మన మధ్యవున్న ఆకాశాన్ని మీరు ఎలా చూస్తున్నారు? 'ఏమీ లేదు' అనే ఉద్దేశ్యంతో చూస్తున్నారు. కానీ శాస్త్రవేత్తలు ఏం చెప్తున్నారు ?

The Ether is Endowed with creative power in space and on earth. ఈ ఆకాశానికి సృజనాత్మకమైనటువంటి శక్తి ఉన్నది అని. ఆకాశము యొక్క లక్షణము వాక్కు. వాక్కు యొక్క సృజనాత్మక శక్తిని మనం ఎలా ఉపయోగించుకుంటాం? మంత్రముతో. మంత్రాన్ని ఉపయోగించి మనము రకరకాలైనటువంటి సృజనాత్మకమైన పనులను చేయవచ్చు.

అన్నిటికంటే చాలా శక్తివంతమైన రెండు మంత్రాలున్నాయి. ఒకదాన్ని శ్రీ యంత్రము- శ్రీవిద్య అంటాం. మరొకదాన్ని గాయత్రీ మంత్రము అంటాం. శ్రీ విద్య- సూక్ష్మ గాయత్రీ అయితే, గాయత్రి -స్థూల గాయత్రి. అంటే ఏమిటి? సృజనాత్మకత పృధ్విలో లేదు. ఆకాశానికి ఉంది.

"ఊర్ధ్వమూలమధశ్శాఖమశ్వత్థం ప్రాహురవ్యయమ్।
ఛందాంసి యస్య పర్ణాని యస్తం వేద స వేదవిత్ ॥ (భ.గీ. 15-1).

భగవద్గీతలో శ్రీకృష్ణుడు అన్నింటికి మూలం సృజనాత్మక శక్తి అంటాడు. సృజనాత్మక శక్తిని మీరు ఎక్కడనుంచి లాక్కొస్తారు. వేళ్ళు ఆకాశంలో ఉంటాయి. పృధ్వి మీద ఉన్న చెట్ల వేళ్ళు, ఆకాశము నుంచి వచ్చే పర్జన్య వర్షాన్ని పీల్చుకుంటాయి. ఆ తేడా అర్థము చేసుకోండి. చెట్లు పృధ్విలోంచి శక్తిని లాక్కుంటాయి. కానీ పృధ్వికి కావలసినటువంటి రసము ఎక్కడ నుండి వస్తుంది? ఆకాశము నుంచి వస్తుంది. అందుచేత ఆకాశములోంచి వస్తున్నటువంటి పర్జన్య వర్షము పృధ్వి తీసుకుని ఏ చెట్టుకి ఎటువంటి, ఎంత పర్జన్యము కావాలో అంత ఇస్తుంది కనుక ఆకాశానికి చాలా ఎక్కువ సృజనాత్మక శక్తి ఉంది. కనుక దాన్ని గురుర్ బ్రహ్మ అన్నారు. అందుచేత ఆకాశమే బ్రహ్మ.

The Ether of Space therefore builds solar systems as it does matter, with coordination and intelligence, and endows all chemical elements it forms with properties they are known to possess....

ఈ ఆకాశం ఈ సూర్య మండలాన్ని సృజిస్తుంది. ఈ సూర్యమండలాన్ని మాత్రమే కాదు ఈ రసాయనిక పరమాణువులని కూడా ఆకాశమే నిర్మిస్తుంది. ప్రతీ రసాయనిక పరమాణువుకి ఏ లక్షణము ఉండాలో ఆ లక్షణాన్ని ఏది నిర్ణయిస్తుంది?ఆకాశము.



హైడ్రోజన్ పరమాణువు అన్నిటికంటే చిన్నది. ఇందులో తక్కువ ఆకాశం ఉంది. యురేనియం అన్నిటికంటే పెద్దది. అంటే అందులో ఎక్కువ ఆకాశం ఉన్నది. ఇలా ఏర్పడి నటువంటి ఆకాశానికి మన ఋషులు ఘటాకాశము అని పేరు పెట్టారు. ఘటాకాశము అంటే ఆవరించుకున్నటువంటి ఆకాశము.

అలాగే చిత్ ఆకాశం అని రకరకాల ఆకాశాల గురించి మనం చెప్పుకుంటాం. సౌరమండల నిర్మాణం జరిగిన తరువాత రకరకాల రసాయనాలు, ఎలిమెంట్స్, పరమాణు వులు ఆకాశం వలన ఏర్పడ్డాయి. ఈ ఆకాశంలో మార్పుల వలన పరమాణువులు రకరకాల అణువులుగా మారతాయి. ఈ అణువులుగా మారినవి మన శరీరంలో సెల్స్‌గా ఏర్పడతాయి. ఈ సెల్స్ టిష్యూస్‌గా మారతాయి. రకరకాలైన వ్యవస్థలుగా మారతాయి. అవి 1. Skeletal System. 2.Muscular System 3. Nervous System 4. Endocrine System 5. Cardiovascular System 6.Lymphatic and immune Systems 7. Respiratory System 8. Digestive System 9. Urinary System 10. Reproductive System. ఈ వ్యవస్థలనే పురుష సూక్తం 'అత్యతిష్ఠ దశాంగులమ్......' అని వివరిస్తుంది. పది వ్యవస్థలు ఏర్పడతాయని పురుష సూక్తం వర్ణిస్తుంది.

వివేకానంద ఏం చెప్పాడో చాలా జాగ్రత్తగా గమనించండి.

Vivekananda says that 'Just as Akasa is the inifinite omnipresent material of the Universe'.

ఈ సృష్టి నిర్మించడానికి ఆకాశం పదార్థం. ముడి సరుకు ఆకాశం. ఆకాశాన్ని ఉపయోగించుకుని ఈ ప్రపంచం నిర్మాణమయ్యింది. So is the prana the infinite omnipresent manifestation of the Universe. తరువాత ప్రాణశక్తి ఏం చేస్తుందంటే ఈ ప్రపంచం ఏర్పడిన తరువాత దానికి గతి ఇవ్వడానికి ఉపయోగపడుతుంది. ఆకాశం పదార్థమును సృష్టిస్తే, ప్రాణము గతిని సృష్టించిది. కనుక ఈ మొత్తం ప్రపంచాన్ని ఏమంటాం? జగతి- గతిలో పుట్టినదని.

The energies which utilize akasa are divided into three main divisions according to the Agsless Wisdom.

1. Fohat-the will to exist- iccha sakthi.
2. Prana-activity of the consciousness principle-Kriya sakthi.
3. Kundalini-force latent in matter itself- Gynana sakthi.

## The five Gyanendriyas & the five Karmendriyas use the Nervous System

| చక్రము | గ్రంధి | తన్మాత్ర | జ్ఞానేంద్రియము | కర్మేంద్రియము |
|---|---|---|---|---|
| 1. మూలాధారము | గొనాడ్స్ | వాసన | ముక్కు | ఉపస్థ |
| 2. స్వాధిష్టానము | ఎడ్రినల్ | రుచి | నాలుక | పాయు |
| 3. మణిపూరకము | పాంక్రియాస్ | దృష్టి | కన్ను | కాళ్ళు |
| 4. అనాహతము | థైమస్ | స్పర్శ | చర్మము | చేతులు |
| 5. విశుద్ధి | థైరాయిడ్ | శబ్దము | నోరు | వాక్ |
| 6. ఆజ్ఞ | పిట్యూటరీ | ——— | మనస్సు | మస్తిష్కము |



సనాతన భారతీయ ధర్మం ప్రకారం ఈ ఆకాశాన్ని ఉపయోగించుకోవటానికి మూడు శక్తులు పని చేస్తూ ఉంటాయి. అవి ఇచ్ఛాశక్తి, జ్ఞాన శక్తి, క్రియా శక్తి. అందుకని సత్య సాయిబాబాలాంటి వారు ఇలా చేయితిప్పి ఏదైనా సృష్టించగలిగాడంటే, ఆకాశంలో ఉన్న ఈ మూడు శక్తులనీ ఉపయోగించుకున్నాడని అర్థం. ఇచ్ఛా శక్తి = సంకల్ప శక్తి. సంకల్పం సరిగ్గా చేసుకోగలిగితే, తరువాత దానికి సంబంధించిన జ్ఞాన శక్తిని ఉపయోగించుకోగలిగితే, ఇప్పుడే ఇక్కడే ఈ ఆకాశంలో నుంచే ఏదైనా పదార్థమును పుట్టించవచ్చు.

ఇదంతా గురుగీతలో చాలా స్పష్టంగా ఇచ్చారు. రామాయణంలోనూ, భారతం లోనూ కూడా చాలా స్పష్టంగా ఇచ్చారు. ఉపనిషత్తులలో చాలా సూటిగానే చెప్పారు. కానీ వినినంత తేలికగా ఆ జ్ఞానాన్ని పొందలేం. వైద్యం అంటే ఏంటి? రోగిని చూసి, రోగం కనిపెట్టి, తగిన మందు ఇచ్చి సేవ చేయటం. అంతేగా! కానీ అది నేర్చుకోవాలంటే ఎన్ని సంవత్సరాలు పడుతుంది?

సృష్టిక్రమం అంతా ఏంటి? ఇచ్ఛాశక్తి, క్రియాశక్తి, జ్ఞానశక్తి. కానీ దీనిని ఎలా ఉపయోగించుకోవాలనేదే మనమిక్కడ నేర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాం. ఈ ఇచ్ఛాశక్తికే గుప్తవిద్యలో 'ఫొహెట్' అని పేరు. ఈ పేర్లని గుర్తుంచుకోండి. ఇచ్ఛాశక్తి లేదా సంకల్పశక్తినే వేదాంతంలో సత్ అంటారు. సత్ అంటే ఉనికి. రెండవది ప్రాణ, క్రియా శక్తి. అంటే చేతనత్వం యొక్క క్రియాశీలత. దీనినే శాస్త్రవేత్తలు ఈథర్ అంటున్నారు. ఆకాశాన్ని స్పేస్ అంటున్నారు. దీని తరువాత జ్ఞాన శక్తిని మనం దేన్ని అంటున్నామో, తాంత్రికులు దాన్ని కుండలిని శక్తి అంటున్నారు. force latent in matter itself పదార్థములో నిద్రాణమై ఉన్న శక్తి కుండలిని. కుండలిని శక్తినే, అణుశక్తిని కూడా అనవచ్చు. ప్రాణశక్తిని వేదాంతులు చిత్ శక్తి అని అంటారు. సంకల్ప శక్తిని సత్ అంటారు. కుండలినీ శక్తిని ఆనందం అంటారు. అందుకని పేర్ల మార్పు తప్ప విషయం ఒకటే.

## ఎనిమిదవ అధ్యాయము

# హృదయము

ఉపనిషత్తులు ఈ శక్తి ఎక్కడుందని చెపుతాయి. ఈ శక్తి హృదయంలో ఉందని - మంత్రపుష్పంలోని " నీవారశూక వర్తన్వీభావస్వణూపమా ' శ్లోకం చెపుతుంది.

డాక్టర్ పాల్ 'ది ఫిలాసఫీ ఆఫ్ ఉపనిషత్'లో ఏం చెపుతాడంటే - ఉపనిషత్తులు వ్రాసిన వాళ్ళు శిరస్సు కంటే హృదయానికి ఎక్కువ ప్రాముఖ్యమిచ్చారు. It is there that the vital breathe reside -ప్రాణ, అపాన, సమాన, ఉదాన, వ్యాన వాయువులన్నీ హృదయం దగ్గరే నివసిస్తాయి. ఊపిరితిత్తులు కూడా హృదయం దగ్గర ఉంటాయి. అవి రెండు భాగాలుగా విభజింపబడున్నాయి. ఊపిరితిత్తులకి రెండు భాగాలు ఒకవైపు, మూడు భాగాలు ఒకవైపు ఉంటాయి. అంటే వాయువు ద్వారా పీల్చుకున్న ప్రాణశక్తి 5 ప్రాణవాయువులుగా విభజింపబడుతుంది. ప్రాణశక్తి లేకుండా మనం బ్రతకలేం. ఋషులు చాలా స్పష్టంగా ఆ ప్రక్రియ, అంటే మన హృదయం ప్రాణశక్తిని ఎలా ఉత్పత్తి చేస్తుందో చెప్పారు. ఈ ప్రక్రియ నేటి శాస్త్రవేత్తలకి అర్థం కాలేదు కానీ హృదయం నుంచే ప్రాణశక్తి వస్తుందని మాత్రం పట్టుకున్నారు.

మన కర్మేంద్రియ, జ్ఞానేంద్రియాలన్నీ హృదయం నుంచే వస్తాయి.

The heart and the head is the home of manas, and former therefore is the centre also of conscious life

అందుచేత మనస్సు హృదయంలోంచి ఉద్భవిస్తుంది. కనుకనే హృదయమును చూపించి 'నేను' అని చెపుతాం. హృదయానికి, మనస్సుకి దగ్గర సంబంధముంది.

మన హృదయంలో పంచప్రాణాలను, జ్ఞానేంద్రియ, కర్మేంద్రియాలు తయారు చేస్తున్న ఆ హృదయస్థిత ఈశ్వరుడిని మనం పట్టుకోవాలి. దాన్నే అగ్నివిద్యని చెపుతారు. అతనిని మనం ఉపాసన చెయ్యాలి.

According to the eastern teaching the vital or etheric body acts as a conductor of prana. It is also the vehicle of soul.



ఈథరిక్ శరీరాన్ని మనము ప్రాణమయకోశము అని చెప్పవచ్చు. భౌతిక శరీరానికి గ్రంథులున్నాయి. ఈ గ్రంథులు మన ప్రాణమయకోశంలో ఉన్న చక్రాల యొక్క ప్రతిబింబాలు. ఏ ప్రాణమయ కోశంలో అయితే ఈ చక్రాలున్నాయో, అది ప్రాణశక్తికి వాహకంగా పనిచేస్తుంది. చక్రాలు ఏడు. అవి మూలాధారం, స్వాధిష్ఠానం, మణిపూరకం, అనాహతం, విశుద్ధి, ఆజ్ఞ, సహస్రార చక్రాలు. ఈ ఏడు చక్రాలు సర్వత్రా వ్యాపించి ఉన్న ప్రాణానికి వాహకాలుగా పనిచేస్తాయి. రాత్రి మీరు నిద్రపోతున్నప్పుడు ఈ ప్రాణశక్తి అంతా హృదయంలో కేంద్రీకృతమైపోయి బయటికి రాకుండా ఉంటుంది. మీకంతా చీకటిగా కనిపిస్తుంది. మీకు ఏదీ అనుభూతిలోకి రాదు. మెలుకువ రాగానే ఈ ప్రాణమయ శక్తి ఐదు ప్రాణాలుగాను, ఐదు ప్రాణాల నుంచి కర్మేంద్రియ, జ్ఞానేంద్రియాలుగానూ మారిపోయి సంపూర్ణ సృష్టితో సంబంధం ఏర్పరుస్తుంది.

అందుకే గురువుగారు ఏం చెపుతారంటే ప్రతి రాత్రి నువ్వు చనిపోతున్నావు. ప్రతి ఉదయం నీకు క్రొత్త జన్మ అవుతోంది. అది మీకు తెలియటం లేదు అని. చివరి ఘడియలలో కూడా ఈ పంచ ప్రాణాలు హృదయంలోకి వెళతాయి. ఈ ప్రాణాలు ఎక్కడ బలహీనమైన బిందువు ఉంటే అక్కడ నుంచి ఛేదించుకుని బయటికి వెళ్ళిపోతాయి. బలహీన బిందువు అంటే ఏంటి? ఏదైతే ఎక్కువ వాడామో అది బలహీనమైపోతుంది. మన శరీరంలో ఏది ఎక్కువ అరిగిపోతుంది? మస్తిష్కాన్ని ఎక్కువ వాడం కనుక మనకి బ్రహ్మరంధ్రం ఛేదింపబడదు. (అటునుంచి ప్రాణాలు పోవు) ఋషులు దాన్ని ఎక్కువ వాడతారు కనుక వాళ్ళ బ్రహ్మరంధ్రం నుంచి వారికి ప్రాణాలు బహిర్గతమౌతాయి. మనం నోటిని ఎక్కువ వాడతాం కనుక మన ప్రాణాలు నోటిలోంచి పోతాయి. అలాగే మిగతావి.

ప్రతీ రాత్రి పడుకోబోయేముందు ఆజ్ఞా చక్రంలో ఉన్న జ్యోతిని చూడగలిగితే మీరు కూడా హృదయంలో ఉన్న ఈశ్వరుని ఎప్పుడో అప్పుడు పట్టుకోగల్గుతారు. ఎందుకంటే ఆ రెండింటికీ మధ్య దగ్గర సంబంధం ఉంది కనుక. కాబట్టి ప్రాణమయకోశమే(ఈథరిక్ శరీరం) జీవాత్మకి వాహకంగా పనిచేస్తుంది. ఈ ప్రాణమయకోశం ఉన్నంత వరకు మనం బ్రతికుంటాం. ప్రాణమయకోశం లేకపోతే ప్రాణాలు పోయాయంటాం.

మన శరీరంలో ఈ ప్రాణ శక్తి రెండు రకాలుగా విభజింపబడింది. ఒకటేంటంటే blood as to caloric quality, నెత్తురు ద్వారా కెలోరిఫిక్ వాల్యూ - వేడి and by the

nervous system as to the luminous quality. అంటే వెలుతురు. కాబట్టి వెలుతురు అనేది నెర్వస్ సిస్టమ్ ద్వారా పట్టుకోవాలి. యజ్ఞం చేసేటప్పుడు వచ్చేటటువంటి వేడి ద్వారా రక్తం మారుతుంది. రక్తంలో ఉన్న టాక్సిన్స్ వల్లే కదా రోగాలొస్తాయి. అందుచేత యజ్ఞవిద్యను మనం ఈ రెండు రకాలుగా ఉపయోగించుకోవచ్చు

1. యజ్ఞం చేసేటప్పుడు వచ్చే వేడి యొక్క శక్తిని కనుక ఉపయోగించుకోగలిగితే రోగనివారణ అవుతుంది.

2. యజ్ఞంలో వచ్చే కాంతిని పట్టుకోగలిగితే దేవతా సాక్షాత్కారమౌతుంది. అందుకు మనవారు దీపారాధనకంత ప్రాముఖ్యతనిచ్చారు. ఆ దీపం నుంచి వచ్చే వేడి వలన, శరీరంలో రక్తం శుద్ధి అవుతుంది.

యజ్ఞ విద్యలో ఈ రెండూ మీరు వేరు చేయగలగాలి.

1. వేడి
2. వెలుతురు

వేడి మీరు అందులో వేసే సమిధల మీద ఆధారపడివుంటుంది. సమిధల యొక్క నాణ్యతతో వేడిని నియంత్రిస్తాం. మామిడి చెట్టు సమిధలు వేస్తే ఒకరకం వేడి వస్తుంది. రావి చెట్టు సమిధలు వేస్తే ఇంకొకరకం వేడి వస్తుంది. ఆ వేడి మనకి రోగ క్రిములను నివారణ చెయ్యటానికి పనికివస్తుంది.

ఇదే కాకుండా మంత్రంతో వేసే ఆహుతులతోనూ, హవన సామాగ్రి వలన జ్వాల మారుతుంది. వెలుతురు మారుతుంది. ఆ వెలుతురుతో నాడీ వ్యవస్థ మారుతుంది. అది సరౌతుంది. అందుచేత మనం కొంచెం ఆలోచిస్తే - హిస్టీరియా రోగులకి ఎక్కువ వెలుతురు రావాలి. రోగగ్రస్తులకు ఎక్కువ వేడి కావాలి. అందుచేత రోగనివారణా యజ్ఞం చేస్తున్నపుడు జ్వాల ఎక్కువ కాకుండా చూసుకోవాలి. దేవతా ఆహుతులు వేస్తున్నపుడు ఖచ్చితంగా జ్వాల ఉండాలి. మనం దేవతలకే ఎక్కువ ప్రాముఖ్యం ఇస్తాం కనుక యజ్ఞం చేసేటప్పుడు జ్వాల లేకుండా ఆహుతులు వెయ్యవద్దు అంటాం.

ఇంకోటేం చెప్పాను. దృష్టద్యుమ్నుడు, ద్రౌపది యజ్ఞకుండము నుండి సర్వాభరణ భూషితులుగా బయటకు వచ్చుటకు కారణమేమిటంటే హోత- తన రక్త మరియు నాడీ వ్యవస్థను కలుపగలిగాడు కనుక. ఆకాశం దేన్నయినా సృష్టించగలదు అని చెప్పాం కదా!



ఎలాగైతే హైడ్రోజన్, ఆక్సిజన్ కలిపితే నీరుగా మారిపోతుందో, అలాగే కావల్సినంత పరిమాణంలో కేలరీల విలువలని, ఈ దేవతా విలువలని దగ్గరకు తీసుకొస్తే, సహజంగానే కోరుకున్నవన్నీ నడుచుకుంటూ మీ దగ్గరికి వస్తాయి. అది సంభవమే. కాని ఆ స్థాయి ప్రయోగాలు చేసేవాడు కావాలి. చెప్పటం చాలా తేలికే. దాన్ని మరలా మనం పరిశోధన చెయ్యాలి. యజ్ఞకుండం యొక్క ఆకృతులను సవరించుకోవాలి. ఆకారాన్ని సవరించుకోవాలి. దానికి తగిన సమిధలు, హవన ద్రవ్యాలను సమీకరించుకోవాలి. ఆ తరువాత యజ్ఞ మంత్రాలతో ఈ విజ్ఞానాన్ని ఎలా పొందుపరచారో జాగ్రత్తగా గమనించండి.

ప్రాణమయ కోశములో ఏడు శక్తి కేంద్రాలు ఉన్నాయి. ఆ ఏడు శక్తి కేంద్రాల యొక్క ప్రతిబింబాలుగా జీవ శాస్త్రవేత్తలు చెప్పిన ఈ ఏడు గ్రంధులు ఉంటాయి. ఈ ఏడు గ్రంధుల వల్ల ఈ భౌతిక శరీరం నిర్మితమవుతుంది. అది మనం ఇంత వరకూ చదువుకున్నది. మనం హృదయమని దేన్నయితే అంటున్నామో, ఆ హృదయంలోనే మనం అనుకునే జీవాత్మ నివసిస్తూ ఉన్నాడు. కఠోపనిషత్తు 12 వ శ్లోకంలో ఏం చెప్తున్నాడు అంటే

**తందుర్దర్శం గూఢమను ప్రవిష్టం గుహాహితం గుహ్వరేష్ఠం పురాణం।**
**అధ్యాత్మయోగాధి గమేన దేవం మత్వా ధీరో హర్ష శోకే జహాతి॥**

**(కఠోపనిషత్తు 12 వ శ్లోకం)**

అర్థం:- ఆత్మను ధ్యానించి తేజోమయము. సులభంగా దర్శనంకానిది, గూఢము, అనుభూతిలో దాగున్నది, హృదయ కుహరంలో ఉండునని, శరీరంలో వసించు సనాతనమైన దానిని ధీరుడు సాక్షాత్కరించుకుని హర్ష శోకాలను విడనాడును.

An inch in height here in the body the purusha dwells. lord of the past and future: he who knows him frets no more. in truth. this is that..

కఠోపనిషత్తులోని ఆ శ్లోకంలో చెప్పేది ఏమిటంటే ఈశ్వరుడు ఒక అంగుష్ఠ మాత్రంగా హృదయంలో ఉంటున్నాడు. అతను he is the lord of the past and the future భూత భవిష్యత్తుల యొక్క ఈశ్వరుడు. అందుచేత వర్తమానానికి కూడా అతనే ఈశ్వరుడు. ఎందుచేత? భూత, భవిష్యత్తులను బట్టి వర్తమానం కూడా నిర్ణయింపబడుతుంది గనుక.




The cardiovascular system is a complex system with one central organ, the heart. The heart is the body's pacemaker. It pumps oxygen-rich blood to the different parts of the body. The blood's journey through the body is an extensive trip through highways of veins, arteries, and other branches. The heart is somewhat centrally located. Two thirds of the heart is on the left side of the sternum. It is the size of your fist, weighing in at a whopping pound and a half. Although it appears small, its importance cannot be understated.

The heart is divided into four chambers, the left and right atria, and the left and right ventricle. The atria are on the upper half of the heart, and the ventricles make up the lower portion.

The object of the blood is to circulate oxygen for the growth and development of cells. The blood is composed of red and white blood cells, platelets, lymph, plasma, and water. The red blood cells carry the oxygen. The white blood cells are part of the immune system. Platelets are used when blood clots, to stop the bleeding. Lymph is the interstitial fluid in the blood, also part of the immune system. Plasma is the remaining portion of the blood, the water in which the blood cells are suspended. Blood enters the heart in the left atrium, from the superior and inferior vena cava. The superior vena cava is the vein that collects the blood returning from the upper body, and the inferior vena cava returns blood from the lower body. The deoxygenated blood of these two veins enters the heart in the right atrium and is pumped to the right ventricle. Then the blood travels out of the heart and enters the pulmonary artery. This artery carries the blood to the lungs to get oxygen.Once the blood reaches the lungs, carbon dioxide already in the blood is diffused into the lungs. Carbon dioxide is a cell's waste product after using oxygen. This is where the circulatory system and the respiratory system intertwine. The oxygen in the lungs is diffused through the alveoli sacs and then through the wall of the lungs into the bloodstream. The blood



carries the oxygen to the various cells in the body. To get the oxygen to the actual cells, the arteries branch off into smaller arterioles. These even branch off to capillaries, the smallest of blood vessels. Their walls are extremely thin and elastic. In these vessels, the red blood cells must travel single file to pass through. The oxygen diffuses across the capillary wall. It then travels to a nearby cell and enters through the cell membrane.The carbon dioxide that leaves the cell to allow room for the oxygen makes its way to the bloodstream. Once it reaches the capillaries, it has entered the bloodstream. The capillaries then fork into venules, which then fork into veins. The veins carry the carbon dioxide in the blood back to the heart. This completes the cycle of the circulatory system.

శరీరంలోని కార్డియో వాస్క్యులర్ వ్యవస్థ(cardiovascular system ) ఒక కాంప్లెక్స్ వ్యవస్థ. దీని యొక్క కేంద్ర అవయవము హృదయము. హృదయము, శరీరము యొక్క పేస్‌మేకర్. ఇది ఆక్సిజన్‌తో నిండిన రక్తాన్ని శరీరంలోని వివిధ భాగాలకు పంప్ చేస్తుంది. రక్తము యొక్క ఈ ప్రయాణము శరీరంలోని వీన్స్, ఆర్టరీస్(veins, arteries,) మరియు వాటి బ్రాంచెస్ ద్వారా జరుగుతుంది. హృదయము, శరీరంలో దాదాపుగా మధ్య భాగము. 2/3 వ వంతు హృదయము స్టెరనమ్(sternum) యొక్క ఎడమ భాగములో ఉంటుంది. పిడికిలంత ఉంటుంది. దీని బరువు 11/2 పౌండ్స్. చూడటానికి చిన్నదైనా, దీని యొక్క శక్తి అపారము. హృదయము నాలుగు భాగాలుగా విభజింపబడింది. అవి

1. ఎడమ ఆట్రియా,
2. కుడి ఆట్రియా,
3. ఎడమ వెంట్రికల్,
4. కుడి వెంట్రికల్.

హృదయము యొక్క పై సగభాగాన్ని ఆట్రియా అంటారు. క్రింది భాగాన్ని వెంట్రికల్స్ అంటారు. రక్తము, ఆక్సిజన్‌ని సరఫరా చేస్తూ, కణాల యొక్క పెరుగుదల, అభివృద్ధికి దోహదం చేస్తుంది. రక్తములో ఎరుపు మరియు తెలుపు రక్త కణములు, ప్లేట్‌లెట్స్, లింఫ్, ప్లాస్మా మరియు నీరు ఉంటాయి. ఎరుపు రక్తకణములు ఆక్సిజన్‌ని సరఫరా చేస్తాయి. తెలుపు రక్తకణములు రోగనిరోధక వ్యవస్థలో భాగము పంచుకుంటాయి. ప్లేట్‌లెట్స్ రక్తము గడ్డకట్టడానికి ఉపయోగపడతాయి. లింఫ్ రక్తములోని ఇంటర్‌స్టీషియల్ ద్రవము(interstitial fluid), మరియు రోగనిరోధక వ్యవస్థలో ఒక భాగము. రక్తములోని మిగిలిన భాగం ప్లాస్మా. నీరులో రక్తకణాలన్నీ ఉంటాయి. రక్తము సుపీరియర్ మరియు ఇన్‌ఫీరియర్ వినాకేవా(superior and inferior vena cava) ద్వారా హృదయములోని ఎడమ ఆట్రియమ్‌లోకి ప్రవేశిస్తుంది. శరీరంలోని పై భాగమునుండి వచ్చే రక్తాన్ని సుపీరియర్ వినాకేవా(superior vena cava)తీసుకుంటుంది. ఇన్‌ఫీరియర్ వినాకేవా(inferior vena cava) శరీరంలోని క్రింది భాగానికి రక్తాన్ని పంపిస్తుంది. ఈ రెండు వీన్స్ నుండి వచ్చిన ఆక్సిజన్‌లేని(deoxygenated) రక్తము కుడి ఆట్రియమ్ ద్వారా హృదయములోకి ప్రవేశించి, కుడి వెంట్రికల్‌లోకి పంప్ చేయబడుతుంది. హృదయము నుంచి బయటకి వచ్చిన రక్తము పల్మోనరీ ఆర్టరీ(pulmonary artery)లోకి ప్రవేశిస్తుంది. ఈ ఆర్టరీ, ఆక్సిజన్ కోసం ఊపిరితిత్తులకి రక్తాన్ని పంపిస్తుంది. రక్తము ఊపిరితిత్తులను చేరగానే, రక్తములోని మలిన వాయువైన కార్బన్‌డయాక్సైడ్ ఊపిరితిత్తుల్లోకి వ్యాపిస్తుంది. ఇక్కడ సర్క్యులేటరీ వ్యవస్థ మరియు రెస్పిరేటరీ వ్యవస్థ(circulatory system and the respiratory system) పరస్పరం కలుస్తాయి. ఊపిరితిత్తుల్లోనున్న ఆల్వియోలై సాక్స్(alveoli sacs) మరియు ఊపిరితిత్తుల యొక్క గోడల ద్వారా ఆక్సిజన్ రక్తములోకి వ్యాపిస్తుంది. రక్తము శరీరంలోని అన్ని కణాలకు ఆక్సిజన్‌ని తీసుకెళుతుంది. కణాలలోకి ఆక్సిజన్‌ని చొప్పించడానికి ఆర్టరీస్ చిన్న చిన్న ఆర్టిరియోల్స్‌గా విభజింపబడతాయి. ఈ ఆర్టిరియోల్స్ ఇంకా అతి చిన్న క్యాపిలరీస్‌గా విభజింపబడతాయి. వీటి యొక్క గోడలు చాలా పలుచగా, ఇలాస్టిక్‌గా ఉంటాయి. ఈ గొట్టాల ద్వారానే ఎర్ర రక్త కణాలు ఒకే త్రోవలో ప్రయాణిస్తాయి. ఆక్సిజన్ క్యాపిలరీస్(capillaries) గోడల ద్వారా, దగ్గరున్న కణాల యొక్క పల్చని పొరలోకి వ్యాపిస్తుంది. కణాలనుంచి వెలువడిన కార్బన్‌డయాక్సైడ్, క్యాపిలరీస్ ద్వారా రక్త వ్యవస్థలోకి ప్రవేశిస్తుంది. ఈ క్యాపిలరీస్ చిన్న చిన్న వెన్యూల్స్‌గా విభజింపబడతాయి. ఈ వెన్యూల్స్ వీన్స్‌గా విభజింపబడతాయి. ఈ వీన్స్ రక్తములోని కార్బన్‌డయాక్సైడ్‌ని తిరిగి హృదయములోకి పంపిస్తాయి. ఇది ఒక ప్రక్రియ గమనం.

Like flame without smoke, an inch in height the purusha is in size, lord of the past and future; it is he today and also tomorrow, in truth, this is that.

హృదయంలో ఉన్న ఈ పురుషుడి యొక్క శక్తిని గురించి మనం చెప్పు కుంటున్నాం. ఈ జీవాత్మ లేక పురుషుడు ఏ శక్తిని ఉపయోగించుకుంటున్నాడు. ఆకాశంలో ఉన్న ఇఛ్ఛా శక్తి, జ్ఞాన శక్తి, క్రియా శక్తిని. దాన్నే ఫోహెట్, ప్రాణా, కుండలినీ అని ఇంకా అనేక పేర్లతో చెప్పుకుంటాము. అగ్నిలో ఏ విధంగా అయితే వేడి, వెలుతురు ఉన్నాయో, వేడిని ఉపయోగించుకొని నెత్తురు, వెలుతురును ఉపయోగించుకొని నాడీ మండలమూ స్పందిస్తాయని తెలుసుకున్నాం.

The nerves are positive, the blood vessels the negative system of the body.

ఈ నాడీమండల వ్యవస్థ ధనాత్మకమైనటువంటిది. నెత్తురు ఋణాత్మకమై నటువంటిది. ఇక్కడ ఏం చెప్తున్నాడో చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. నాడీ మండల వ్యవస్థ ధనాత్మకం అంటున్నాడు. నెత్తురు ఋణాత్మకం అంటున్నాడు. ఋణాత్మకం అంటే ఏంటీ (స్వీకరించడం) స్వీకరించేది. ధనాత్మకం అంటే ఇచ్చేది. రక్తంలో హార్మోన్స్ యొక్క మార్పు దేనివల్ల వస్తుంది? నాడీ మండల వ్యవస్థ వల్ల వస్తుంది. నాడీ వ్యవస్థ అనగా భావనాత్మక వ్యవస్థ electrical impulses. అందువల్ల మన భావాల్ని మార్చుకోగలిగితే endocrine system మారుతుంది. తద్వారా రక్తములోని హార్మోన్స్ మారుతాయి.

నాడీ వ్యవస్థ nervous system నే దేవత(ఉపాసన) అన్నారు.

తద్వారా endocrine system లో మార్పు సాధించాలి.(సాధన).

ఆ మార్పు సమాజానికి ఉపయోగపడినప్పుడు ఆరాధన అవుతుంది.

wherever there are nerves there are corresponding blood vessels

ఎక్కడెక్కడ నాడులున్నాయో అక్కడక్కడ రక్త నాళాలు కూడా ఉన్నాయి. నాడీ మండల వ్యవస్థ ఎలా ఉందో దానికి అనుకృతిగా రక్త వ్యవస్థ ఉంది. అంటే రక్త వ్యవస్థ దేని మీద ఆధారపడి ఉంది? నాడీ మండల వ్యవస్థ మీద ఆధారపడి ఉంది. రక్త వ్యవస్థలో ఏదైనా అవకతవకలొస్తే డయాబిటీస్ కానీ, బ్లడ్ ప్రెషర్ కానీ వస్తాయి. రక్తాన్ని విశ్లేషించి



లేక పరీక్షించి అవి ఉన్నాయని చెప్తాం. కానీ ఈ రోగాలన్ని నాడీ మండల వ్యవస్థ సరిగా పనిచేయకపోవటం వలన వస్తాయి.

ఎందుకంటే రోగాలకి మూలకారణమైన అలసట మరియు వత్తిడి నాడుల మీదే ఉంటుంది, రక్తం మీదేమీ ఉండదు. ఈ అలసట మరియు వత్తిడి ఎందుకు వస్తుంది? నాడీ మండల వ్యవస్థ దెబ్బతింటోంది కనుక. విచక్షణారహితముగా ఈ రెండు వ్యవస్థలని నాడీ వ్యవస్థలని వాడుతున్నారు. కానీ ఇవి రెండు

1. రక్త నాళ వ్యవస్థ.
2. నాడీ వ్యవస్థలుగా వేర్వేరుగా ఉన్నాయి.

వీటి యొక్క పనితీరు, క్రియాకలాపాలు వేర్వేరుగానే ఉంటాయి.

ఈ రక్త నాళాలన్నిటికి కూడా కేంద్ర స్థానము హృదయం. హృదయం నుంచే కదా రక్త ప్రసరణ జరుగుతూ ఉంటుంది. నాడీ మండలానికి మస్తిష్కం కేంద్రం. అందుచేత నాడీ మండల వ్యవస్థ యొక్క ఛాయ మాత్రమే రక్త నాళ వ్యవస్థ.

Like the heart, the brain has its upper and lower divisions – the cerebrum and cerebellum – and, as well, its right and left divisions.'

హృదయంలో ఎలా అయితే రెండు భాగాలుంటాయో, శిరస్సు లో కూడా పెద్ద మెదడు, చిన్న మెదడు అని రెండు భాగాలుంటాయి. హృదయానికి ఎడమ, కుడి భాగాలున్నట్లే, మస్తిష్కంలో కూడా ఎడమ, కుడి భాగాలున్నాయి. అన్నిటికంటే చాలా ముఖ్యమైనది గుర్తుంచుకోవలసిందేంటంటే, మొత్తం నాడీ మండల వ్యవస్థ మన వెన్నుపూస మీద ఆధారపడి ఉంది. తమాషా ఏంటి - ఏవిధంగా అయితే ఐదు చక్రాల గురించి మన ఋషులు చెప్పారో - అదే విధంగా మన ఎముకల కూర్పు కూడా వెన్నుపూసలో ఉంది. అన్నిటికంటే క్రింద ఉన్న ఎముకని 'కొకిక్స్' అంటాం. అందులో నాలుగు అసంపూర్ణమై నటువంటి ఎముకలు ఉన్నాయి. అవి నాలుగు ఒకదానితో ఒకటి కలిసిపోయి ఒకే ఎముకగా ఉంటుంది.

'కొకిక్స్' క్రింద భాగంలో మొనదేలి ఉంటుంది. సయాటికా నొప్పి రావడానికి కారణం ఈ కొకిక్స్‌కు దెబ్బతగలటమే. దానికి పైన శాక్రల్ రీజియన్ అని ఉంది. మూలాధారం నుంచి స్వాధిష్టానానికి వచ్చేటటువంటి దానిని - మనం ఇంగ్లీషులో శాక్రల్ అంటాము.

అక్కడ ఐదు ఎముకలు ఉన్నాయి. ఇవన్నీ కూడా కలిసిపోయి ఉంటాయి. వాటిని శాక్రమ్ ఎముక అంటాం. శ్రీచక్రంలో కూడా నాలుగు ఊర్ధ్వములో ఉండే త్రికోణాలుంటాయి (కొకిన్స్), ఐదు అధోముఖంలో ఉండే త్రికోణాలు(శాక్రల్) ఉంటాయి. ఇవన్నీ కలిసి ఒకే తలంలో ఉంటాయి. ఆ విద్యని ఋషులు చాలా రహస్యంగా అభివృద్ధి చేసారు. తర్వాత దాన్ని అర్థం చేసుకుందాం.

ఈ క్రిందిన ఎముకలు వాటికి సంబంధించిన చక్రాల స్థానాలు ఇవ్వబడినవి.

1. కొకిన్స్- మూలాధారం - 4 ఎముకలు కలిసి ఒకే ఎముకగా మారుతుంది.
2. శాక్రల్- స్వాధిష్టానం - 5 ఎముకలు కలిసి ఒకే ఎముకగా మారుతుంది.
3. లంబార్- మణిపూరకం- 5 ఎముకలు
4. తొరాసిక్- అనాహతం- 12 ఎముకలు
5. సెర్వికల్- విశుద్ధి- 7 ఎముకలు

మొత్తం =33 ఎముకలు.

ఎముకల సంఖ్యలో ఉన్నటువంటి ఆధ్యాత్మిక జ్ఞానము- ఏడు అనేది గ్రహాలకి, పన్నెండు అనేది రాశులకి సంబంధించినది. ఈ ఏడు గ్రహాలు, పన్నెండు రాశులలోనే మానవ జీవితం తిరుగుతూ వుంటుంది. ఈ మొత్తము ఎముకలు కలిపితే 33 వస్తాయి. దానినే 33 దేవతలు అని చెప్పుకుంటాం. ఇవన్నీ కూడా మన శరీరంలో ఉన్నటువంటి గ్రంధులకు సంబంధించినటువంటివి. మన వెన్నుపూసలో ఉన్న ఈ ఎముకలు, ఋషులు చెప్పినటువంటి చక్రాలు చాలా దగ్గర సంబంధంలో ఉన్నాయి.

ఈ చక్రాలన్ని కూడా వాటితో అవి కలిసి, పరస్పరం సంబంధం కలిగి వున్నాయి. వేరు వేరుగా ఏంలేవు. ఈ వెన్నుపూస పై అయిదింటినీ కలపటమే కాకుండా శిరస్సులో ఉన్న ఆజ్ఞా చక్రమూ, సహస్రారమూ అంటే పిట్యూటరీ, పీనియల్ గ్రంధులు రెండింటితోనూ కలుపుతోంది. మొత్తము ప్రకృతిలో ఉన్న ప్రాణశక్తి ఈ ఏడు చక్రాల కేంద్రాల ద్వారా మన శరీరంలోకి దిగుతోంది కనుకే, మనం జీవించి వున్నాము. ఈ చక్రాలు ఎలా [illegible]యి అన్నది వ్యక్తి పరిణామక్రమంలో ఎంత ముందు ఉన్నాడు అన్నదాని మీద ఆధారపడి ఉంటుంది.



## LOCATION OF THE CHAKRAS



ఇవి మనం చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. ఎందుకంటే ఇంతవరకూ అందరికీ తెలిసివున్న విషయాలే. మనం ఉన్నది ఉన్నట్లు చెప్పుకున్నాం అంతే. అంతకంటే మనమేమీ చెయ్యలేదు. కానీ ఇక్కడ ఏం చెప్పుకుంటున్నాము. ఏ చక్రము ఎంత పని చేస్తోంది, ఎలా పని చేస్తోందో అన్నది పరిణామక్రమంలో వాడు ఎక్కడ ఉన్నాడు అన్నదాన్ని మీద ఆధారపడి ఉంటుంది. ఇక్కడ నుంచి మనం లోతుకి వెళ్లదల్చుకున్నప్పుడు - బ్లావెట్స్కీ వ్రాసిన గుప్తవిద్య(Secret Doctrine)కి వెళ్లాల్సి ఉంటుంది.

| | | |
|---|---|---|
| మూలాధారము | కొకిక్స్ | మొదటి కిరణం. |
| స్వాధిష్ఠానము | శాక్రల్ | రెండవ కిరణం. |
| మణిపూరకము | లంబార్ | మూడవ కిరణం. |
| అనాహతము | తొరాసిక్ | నాల్గవ కిరణం. |

కానీ తమాషా ఏంటంటే ఈ నాల్గవ కిరణం వరకూ మీరు పైకివెళ్ళి మళ్ళీ క్రిందకి పడిపోతూ ఉండొచ్చు. నాల్గవ కిరణానికి వచ్చాం కదా ఇంక పైకెళ్లి పోవచ్చు అనుకోటానికి వీలు లేదు. పైనుంచి మళ్ళా క్రిందకి పడిపోవచ్చు. అలా పడుతూ లేస్తూ ఉంటాము. అలా క్రింద పడుతూ వుండటమే ప్రళయ స్థితులు. అలా అనేకసార్లు రకరకాల ప్రళయాలు వచ్చాయి. ఆ ప్రళయాల గుర్తులన్నీ కూడా మన శరీరంలో ఉండి తీరుతాయి. అంటేకదా మనం నేర్చుకుంటున్నది. పిండాండ బ్రహ్మాండ సమన్వయములా మనకు అర్థమవ్వ వలసిందేమిటీ -అంత పెద్ద మహా ప్రళయం జరిగినప్పుడు ఖచ్చితంగా వాటి యొక్క గీతలు మన శరీరంలో ఉంటాయి అని.

ఉదా: ఈమధ్య ఒకాయనకి కారు ప్రమాదము జరిగింది. మెడమీద చాలా గట్టి దెబ్బ తగిలింది కానీ విరగలేదు. ఎక్స్రే చూశాక మీకు ఇదివరకెప్పుడైనా మెడకు బలమైన దెబ్బ తగిలిందా అని అడిగాడుట వైద్యుడు. ఆయనకు ఇదివరకు అంటే ఒక 10-15 ఏళ్ల క్రిందట ఇలాగే కారు ప్రమాదం జరిగి నాలుగు రోజులు కోమాలో ఉన్నాడు. మెడకి తగిలిన ఆ దెబ్బని ఇప్పుడు వైద్యుడు చూసి, దాన్ని గుర్తించి చెప్పగలిగాడు.

అలాగే ఈ మొదటి కిరణం, రెండవ కిరణం, మూడవ కిరణం, నాల్గవ కిరణం అంటే భౌతిక, కామమయ, మనోమయ తలాలలో వ్యక్తి సరూప నుంచి అరూపకీ, అరూపా నుంచి సరూపాకీ దుముకుతూ వుంటాడు. ఇంక అది ఎన్ని జన్మలు దూకుతూ ఉంటాడు



అనేది వాడి యొక్క పరిస్థితులని ఉపయోగించుకొనే విధానం బట్టి వుంటుంది. అసలు తీవ్రతే లేకపోతే, ఈ కోట్ల కోట్ల సంవత్సరాల పరిణామంలో వాడసలు ఎదగక పోవచ్చుకూడా. వాడు ఎక్కడ ఉన్నాడో అక్కడే ఉండిపోతాడు. ఇవాళ ముందుకు వెళ్తావుంటాడు, మళ్లా క్రిందపడి పోతూవుంటాడు.

కానీ ఇవన్నీ కూడా మన యొక్క పరిణామ చరిత్రలో నమోదు అయివుంటాయి. దీన్ని మనం అర్థం చేసుకోగలగాలి. ఏంటి మనం అర్థం చేసుకోగలగాలి? మనం ఈ సాధనలు చేస్తున్నప్పుడు, ఈ విజ్ఞానాన్ని మనం నేర్చుకుంటున్నపుడు మనం ఖచ్చితంగా ఎక్కడ ఉన్నాము అన్నది తెలియాలి. మొదటి రూట్ రేస్ వాళ్లమా? ఆరవ వాళ్లమా? ఏడవ వాళ్లమా? ఇక్కడ ఒకటి గుర్తుంచుకోండి వాడు ఏడవ రేస వాళ్ళకైనా మొదటిది వుంటుంది. 10వ తరగతి చదువుతున్నాను కనుక నేను ఒకటవ తరగతి చదవలేదు అంటాడా ఎవడన్నా! 10వ తరగతి చదివాడంటేనే, 1,2,3,4.... ఇలా 10 వరకూ అన్ని తరగతులూ చదివి ఉత్తీర్ణుడు అయ్యాడని అర్థం. క్రింది తరగతి జ్ఞానము లేకుండా పై తరగతికి వెళ్ళలేదు కదా. కానీ ఈ జ్ఞానాలని దాటుతూ ఉంటాడు; సమన్వయం చేసుకుంటూ ఉంటాడు.

అన్ని చక్రాలు ఒకదానితో ఒకటి పరస్పరమూ రకరకాలుగా కలిసి వుంటాయి. శరీరంలో ఎన్ని రకాల నాడులున్నాయని చెప్పుకుంటున్నాము మనము. 72 వేల నాడులు న్నాయని చెప్పుకుంటున్నాము. అవి అన్నీ ఒకదానితో ఒకటి ఇంటర్ లింకప్ అయివుంటాయి. రెండు చక్రాలు శిరస్సులో, ఐదు చక్రాలు వెన్నుపూసలో ఉన్నాయి.

The two centers in the head have a direct relation to the faculties of mind and motion

శిరస్సులో ఉన్నటువంటి ఈ రెండూ మనస్సుకూ, గతికి సంబంధించినటువంటివి. సహస్రారము మనస్సుకు సంబంధించినది, ఆజ్ఞ గతికి సంబంధించినది.

The sahasrara center is the embodiment of spiritual energy, demonstrating as Will, as the abstract or spiritual mind, and as the intuition.

సహస్రారంలో సంకల్పం వుంటుంది. మీ సహస్రారము జాగృతం అవ్వాలంటే అనుకున్నది తక్షణమే చేసేస్తే చాలు. మీ సంకల్ప శక్తి జాగృతమవుతూ ఉంటుంది. పెద్ద సంకల్పాలు మనమేం చెయ్యలేం. ఒకేసారి పెద్ద మొత్తం ఇవ్వలేము, కానీ రోజుకు

ఒకరూపాయి చొప్పున వెయ్యి రోజుల్లో వెయ్యి రూపాయలు దాచి పెట్టగలము కదా! ఒకేసారి వెయ్యి రూపాయలు కావాలంటే ఇబ్బంది పడవచ్చు. అందుచేత చిన్న చిన్న పనులను తక్షణమే చెయ్యటం సాధనాత్మకంగా అలవాటు చేసుకోండి.

The Agna center, or the center between eyebrows, concerns the lower mind and psychic nature of that integrated organism we call man, the personality.

**ఆజ్ఞా చక్రము దేన్ని నియంత్రణ చేస్తుంది? మనిషి యొక్క వ్యక్తిత్వాన్ని నియంత్రణ చేస్తుంది. అంటే క్రింద వున్న ఐదు చక్రాలనూ ఆజ్ఞా చక్రము నియంత్రిస్తుంది.** ఆజ్ఞా చక్రాన్ని శాసించేది సహస్రారం. మన శరీరంలో ఈ ఏడు చక్రాలు వున్నాయి. మీకున్నటువంటి పరిచయస్తుల పేర్లు వ్రాసి వాళ్లలో ఏ చక్రము చాలా ఎక్కువగా జాగృతమై వుందో, ఏ చక్రము చాలా ఎక్కువగా పని చేస్తోందో, ఏ చక్రము చాలా తక్కువగా పని చేస్తుందో చెప్పగలగాలి. చెప్పేస్తే సరిపోదు - కారణాలు కూడా చెప్పగలగాలి. ఫలానా వాళ్లు ఆజ్ఞ చక్రంలో ఉన్నారని చెప్పటమే కాకుండా ఏ కారణాల వల్ల వీళ్లు ఆజ్ఞా చక్రంలో వున్నారో కూడా చెప్పగలగాలి. ఇలా రోజూ ఒక పట్టికను వెయ్యండి. అప్పుడు మీకు ఈ చక్రాల గురించి చాలా బాగా అవగాహన వస్తుంది.

తక్షణమే ఆ పరిశీలన మొదలెట్టెయ్యండి - ముఖ్యంగా మీ చుట్టుప్రక్కల వాళ్ళని, మీ పిల్లలని, మీ స్నేహితులని పరిశీలించండి. చక్రాలకు మార్కులు వేసుకోండి. ఒక్కొక్కళ్లకు ఒక చక్రమే కాకుండా రెండు మూడు చక్రాలు సక్రియంగా ఉండొచ్చు. కొంతమందిలో ఒక్కొక్కరోజు ఒక్కొక్క చక్రం ఎక్కువ పని చేస్తూవుండొచ్చు. అందుచేత మీరు వాళ్ళలో ఏ చక్రం జాగృతమై ఉన్నదో రాసుకుంటే మీకు రెండు లాభాలు.

1. మిమ్మల్ని మీరు విశ్లేషించుకోవచ్చు.

2. ఈ షట్చక్ర [illegible] ('జీవాత్మ -దాని పరికరాలు') ప్రపంచానికి సవ్యంగా అంద చేసిన వాళ్లవుతారు. [illegible]మే కాలంలో విద్య [illegible] విద్య లాగా ఉండదు. మూలాధార చక్రం గురించి చెప్పే [illegible] సంస్థలు, మణిపూరక చక్రం గురించి చెప్పే విద్యా సంస్థలు, అలా అన్ని చక్రాల గురించి చెప్పే అనేక విద్యా సంస్థలు వస్తాయి. అలాంటి సంస్థలను మనం అభివృద్ధి చెయ[illegible]. ఎందుకు చెయ్యాలి అనేది కూడా అర్థం చేసుకోండి.



మూలాధార చక్రం ఎక్కువ జాగృతంగా ఉన్న వారు రాజనీతిజ్ఞులు అవుతారు.

స్వాధిష్ఠాన చక్రం ఎక్కువ జాగృతంగా ఉంటే వ్యాపారవేత్తలవుతారు,

ధనవంతులవుతారు.

మణిపూరక చక్రం ఎక్కువ జాగృతంగా ఉన్నవాళ్లు శాస్త్రజ్ఞులౌతారు.

విజ్ఞానవేత్తలు అవుతారు.

అనాహత చక్రం ఎక్కువ జాగృతంగా ఉన్నవాళ్లు నటులౌతారు.

విశుద్ధి చక్రం బాగా జాగృతమైనటువంటి వాళ్లు సాహితీ వేత్తలు,

న్యాయవాదులు, లెక్చరర్స్ అవుతారు.

అందుచేత రాజకీయ నాయకుడు ఉన్నాడనుకోండి వాడు మంచి ప్రసంగము ఇవ్వగలిగితే- మూలాధారము, విశుద్ధి చక్రము రెండూ జాగృతమై ఉన్నట్లు లెక్క.

ఉదా:- యన్.టి.రామారావు ఉన్నాడనుకోండి. ఆయన మంచి నటుడు కాబట్టి అనాహత చక్రము; రాజకీయ నాయకుడయ్యాడు కాబట్టి మూలాధార చక్రము; డబ్బు కూడా బాగానే సంపాదించాడు కాబట్టి స్వాధిష్ఠాన చక్రమూ జాగృతమైంది. తెలుగు భాషలో నాకు తెలిసి ఇంత వరకు అంత అందంగా మాట్లాడగలిగే వాడిని చూడలేదు. వాక్ శక్తి అంటే విశుద్ధి చక్రమూ జాగృతమైంది. మిగతావి కూడా ఉన్నాయేమో మనకి తెలీదు.

ఇప్పుడు అర్థమైందా మార్కులు ఎలా వేసుకోవాలో. డబ్బు అనగానే తాతలు సంపాదించిన ఆస్తులుంటే మాత్రం స్వాధిష్ఠాన చక్రం జాగృతమైనట్లు కాదు. స్వంతంగా సంపాదించుకోవాలి. ఈ సాధన అంతా వ్యక్తిగత సాధన. ఇతరుల ద్వారా వచ్చేదేం కాదు. ఇతరులెవరో వ్రాసి పెట్టిన మాటలు మాట్లాడేస్తే వాడు ఎక్కడున్నాడన్నమాట - అనాహత చక్రంలో ఉన్నాడు. అంటే వేషాలేస్తున్నాడు. ఇది ఒక అభ్యాసముగా మీరు ప్రతిరోజు అలవాటు చేసుకోండి. ఇవాళ ఏ చక్రం జాగృతమై ఉంది అని పరస్పరం మాట్లాడుకోవాలి. కొంచెం ఆ చక్రాల భాష వాడుకలోకి రావాలి. ఆజ్ఞా చక్రం జాగృతమైతే గురువు యొక్క శిష్యులు. వాళ్ళకి సొంతంగా ఏ ఆలోచనా ఉండదు. గురువు ఏది చెపితే అది చేస్తారు. ఉదా॥ శ్రీరామశర్మ ఆచార్య, శిర్డీసాయి. వాళ్ళ ఐదు చక్రాలు వారి గురువు యొక్క నియంత్రణలోకి వెళ్ళిపోయాయి.

మన ప్రాచీన ఋషులు చెప్పిన చక్రాలు, విదేశీయులు చెప్పినటువంటి గ్రంధులు అన్నీ ఒకే పరిసర ప్రాంతంలో ఉన్నాయి. తేడా ఎక్కడవుంది అంటే - మనం చక్రము అంటే వాళ్లేమంటున్నారు గ్రంధి అంటున్నారు. వాళ్లు భౌతిక శరీరంలో ఉంది అంటే మనము ప్రాణమయ కోశంలో ఉంది అంటున్నాము. ప్రాణమయ కోశంలో మూలాధారము ఎక్కడుందని మనం చెప్తున్నామో వాళ్లు భౌతిక శరీరంలో 'కొకిక్స్' ఉందని అంటున్నారు. ఎక్కడ మనం స్వాధిష్ఠాన చక్రం ఉందంటున్నామో, వాళ్లు అక్కడ 'శాక్రల్' ఉందని చెప్తున్నారు. అన్నింటికంటే చాలా ముఖ్యమైనది ఏమిటంటే, ఏ చక్రాలు జాగృతమై ఉన్నాయో ఆ చక్రాలకి సంబంధించిన గ్రంధుల యొక్క స్రావాలను మాత్రమే మనం కనిపెట్టగలిగాము. ఈ పాయింట్‌ని చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

ఏ గ్రంధుల నుండి విడుదలయ్యే స్రావాలు మనకు తెలియవో, ఆ చక్రాలు మనకు జాగృతమై లేవు. **ఇవుడు వైద్యులు పట్టుకున్న స్రావాలు ఎందుకు పట్టుకోగలిగారంటే ప్రస్తుతం మానవ జాతికి ఆ చక్రాలు మాత్రమే జాగృతమై ఉన్నాయి. నగటు మానవ జాతి ఆ చక్ర విద్యను ఎంత తొందరగా నేర్చుకోగలిగితే అన్ని చక్రాలని అంత తొందరగా అభివృద్ధి చెయ్యగలుగుతాము.** ఇంకొదాన్ని మనం అర్థం చేసుకొంటున్నాము. గ్రంధులు సవ్యంగా పని చేయటం కానీ అపసవ్యంగా పని చేయటం కానీ చక్రాల యొక్క స్థితి మీద ఆధారపడి ఉంటుందేకానీ గ్రంధుల మీద ఆధారపడి ఉండదు.

గ్రంధి సవ్యంగా పని చేస్తుంటే - ఆ చక్రం సవ్యంగా పనిచేస్తుందని అర్థం. గ్రంధి సరిగా పని చేయకపోతే ఆ చక్రం సవ్యంగా పని చేయడం లేదని అర్థం. గ్రంధి వోవర్ యాక్టివ్ అయిందనుకోండి - చక్రం కూడా వోవర్ యాక్టివ్ అయిందని. అండర్ యాక్టివ్ అయిందంటే చక్రం తక్కువగా పని చేస్తుందని అర్థం. ఈ ప్రక్రియలన్నీ దేన్ని బట్టి చెప్తున్నాము. స్రావాన్ని బట్టి చెప్తున్నాము. స్రావము ఎక్కువగా స్రవిస్తే వోవర్ యాక్టివిటీ over-activity), తక్కువగా స్రవిస్తే అండర్ యాక్టివిటీ(under activity)

ఇక్కడ మనం గుర్తించవలసినదేంటంటే ఈ ఎక్కువ తక్కువ అనేది సగటు మానవ జాతి స్థాయిలో చెప్తున్నారు. సగటు మనిషిలో అన్ని చక్రాలు అంటే-ఏడు చక్రాలు జాగృతమైనవాళ్లు ఎవరూ లేరు. రెండో, మూడో జాగృతమైనవాళ్లు ఉన్నారు. వాళ్ల యొక్క స్రావాల యొక్క విలువలని తీసుకొని మీరు అది సరైనదంటున్నారు. కాని అది సరి కాదు.



ఎందుకని అది తప్పు అంటున్నానంటే - మన చక్రాలలో చాలా చక్రాలు సక్రియంగా లేవు; సబ్ యాక్టివ్‌గా వున్నాయేమో. అందుచేత మన బాధ్యత ఏమిటంటే (ఈ చేతనత్వ విజ్ఞానము నేర్చుకుంటున్న వారు) మనలో ఏ చక్రాలు జాగృతంగా ఉన్నాయో చూసుకుంటూ, పూర్తి జాగృతావస్థలో ఉన్నప్పుడు అవి ఎలా పని చేస్తాయో తెలుసుకోవాలి.

ఒక యోగిలో అవి ఎలా పని చేస్తాయో తెలియాలి. ఇవన్నీ కూడా అద్భుతంగా మానవ జాతికి అందించిన ఏకైక వ్యక్తి 'లాహిరి మహాశయ.' ఈ చక్రాల గురించి పూర్తిగా చెప్పాడు. పరిపూర్ణముగా షట్ చక్ర విద్యను గురించి చెప్పిన మహానుభావుడు 'లాహిరి మహాశయ'. ఆయన మన గురు పరంపరలో ఒకరు కనుక ఆయనను మనం అడగవచ్చు; గురుదేవా ఇది మాకు కాస్త చెప్పండి' అని. కాని ఎప్పుడు? ఆయన చెప్పినవన్నీ అర్థం చేసుకొని మనం సాధన మొదలెట్టినప్పుడు, గురువు మనల్ని వెతుక్కుంటూ మన దగ్గరికి వస్తాడు. అందుచేత **ఆధ్యాత్మిక జగత్తులో మీరు గురువు దగ్గరకు వెళ్ళాలనే మూర్ఖత్వాన్ని ఇంక వదలెయ్యండి.**

ఎప్పుడూ కూడా ఫలానా వాడు నా గురువు అని చెప్పకండి. మీరు ఏం చెయ్యాలి - వాళ్లు చెప్పిన విధానాన్ని అనుసరించండి. మీరెప్పుడైతే గురువు చెప్పిన సాధనా విధానాలను ఆచరించటం మొదలెడతారో, అప్పుడు గురువే వెతుక్కుంటూ వచ్చి తరువాతది చెప్తాడు. గురువు చెప్పటానికి మీ దగ్గరికి రాలేదు అంటే అర్థం ఏమిటి - ఇంకా మీరు ఆయన చెప్పినది చెయ్యలేదని. కనుక నిరాశపడకుండా, ఇంకాస్త మీ సాధనను తీవ్రతరం చేసుకోవాలి. అది మీరు ముందు ప్రపంచానికి అందచేయండి, లేకపోతే ఈ గురువుల పరంపర ఉన్నా, మానవజాతి వారినుంచి ఈ జ్ఞానము పొందలేకపోతుంది. ఎవరికి ఏమీ తెలియటం లేదు.

అందుచేత లాహిరి మహాశయుని మీరు దింపుకురాగలగాలి. ఆయన సాధన ఏంటో మీకు తెలియాలి. ఆయన సాధననే " సమర్థ సద్గురు స్పర్శ" ధ్యానమనే పేరుతో నేర్పించాను. అంతేకాని అది క్రొత్తదేం కాదు. ఆ సాధనా విధానము మొత్తం లాహిరి మహాశయ సాధనా విధానమే - ఏమి తేడా లేదు. ఇంకా చెప్పదలుచుకుంటే లాహిరి మహాశయ సాధన విధానాన్ని మెరుగుపెట్టి చెప్పాను. అందుచేత మీరు ఎవరూ దయచేసి గురువును వెతుక్కోకండి, గురువే మీ దగ్గరకు వస్తాడు. మనం ఏం చెయ్యగలం? కలిసి

పని చెయ్యగలం. కలసి పని చేస్తున్నప్పుడు మాత్రమే గురువులు వస్తారు. సామూహికంగా చేసినప్పుడు మాత్రమే గురువులు వస్తారు. అందుచేత మీరు ఎంత పెద్ద సమూహం అయితే, అంత పెద్ద గురువు మీ దగ్గరకు వచ్చే అవకాశం ఉంది. ఎవరి దగ్గరకి? మీ దగ్గరకి. వ్యక్తిగతంగా ఒక వ్యక్తి దగ్గరకు వస్తారు అనే భ్రమను కూడా మరచిపోండి.

The condition of the glands and their super-activity or sub-normality, and their right or wrong functioning may be determined by the state of these centers.

గ్రంథుల స్థితిని చూసి చక్రాలేస్థితిలో ఉన్నాయో మనం పట్టుకోగలం. చక్రాలని మనం చూడలేము కానీ, మన గ్రంథుల యొక్క పరిస్థితి చూస్తే, ఏ చక్రం దెబ్బతిందో అర్థమైపోతుంది.

ఉదా:- దయాబిటీస్ ఉంది. ఏ చక్రం దెబ్బతిందన్నమాట? మణిపూరక చక్రం దెబ్బతింది అని అర్థం అయిపోతుంది కదా! రివర్సుగా పట్టుకోగలం మనం. మనకు దివ్య దృష్టులేం లేవు. ఆ చక్రాన్ని చూసే యోగ్యత ప్రస్తుతం లేదు. కాని ఈ విద్యను అభ్యాసం చెయ్యటం వలన మనకు ఏం అర్థమౌతుందంటే ఏ గ్రంథి సరిగా లేదో ఆ చక్రం సరిగా పని చెయ్యటం లేదు అని.

పిల్లలు పుట్టటం లేదు. ఏ చక్రం దెబ్బతింది? స్వాధిష్టానం లేక మూలాధారం లేక రెండూ దెబ్బతిని ఉంటాయి. వాటిని సరిచేసుకునే విధానాం శ్రీదత్తాత్రేయ షట్చక్ర స్తోత్రములో ఉంది. ఆ ఆరతి విధానంలో చాలా బాగా చెప్పాడు. అది నేర్చుకోవటం పెద్ద కష్టం కాదు. ఈ విధానం మనం నేర్చుకోవటం వల్ల కేవలము శబ్దములు ఉపయోగించుకొని చక్రాలను మనం ఎలా ఉపయోగించుకోగ లము అనేది తెలుస్తుంది.

వ,శ, ష, స అనే అక్షరాలు మూలాధారానికి సంబంధించినవి అని తెలుసుగదా! అందుచేత ఇలాగ ఏ చక్రానికి, ఏ దళానికి, ఏ ఏ అక్షరాలు ఉపయోగించి, ఏది ఏ విధంగా చెయ్యాలనేది, తత్సంబంధమైనటువంటి గ్రంధుల స్రావాల బట్టి తెలుస్తాయి. ఏ గ్రంధి సరిగ్గా పని చెయ్యడం లేదో కూడా తెలుస్తుంది. డయాబిటీస్ తీసుకోండి. డయాబిటీస్ తగ్గించుకోవాలంటే మణిపూరకంలో ఏ అక్షరాలు ఉపయోగించుకోవాలో తెలియాలి. అక్కడ పది అక్షరాలున్నాయి. కనీసం పది రకాల డయాబిటీస్‌లున్నాయని తెలుసుకోవచ్చు. ఏ



దళంలో, ఏ అక్షరాన్ని ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకొనే విద్యను వెంటనే అభ్యాసంలో పెట్టుకోవచ్చు. అది పెద్ద లాభం. కానీ అభ్యాసంలో మీరు ఒక చక్రం మీద ఎక్కువ ఏకాగ్రతుంచారనుకోండి, అది అతిగా క్రియావంతమైపోయిందనుకోండి. దాంతో వచ్చే బాధలు మనకు వస్తాయి. కనుక అవేవీ మనం చెయ్యవద్దు. కానీ ఈ గ్రంధి వ్యవస్థ యొక్క తాత్పర్యాన్ని కనుక మనం అర్థం చేసుకోగలిగితే మనలో ఏ చక్రంలో లోటు ఉందో మనకు అర్థం అవుతుంది.



తొమ్మిదవ అధ్యాయము

# చక్రములు, వాటి దళముల మీదున్న అక్షరములు

## శ్రీ దత్తాత్రేయ షట్చక్ర స్తోత్రము

1. మూలాధారే వారిజ పత్రే స చతుష్కే
వం, శం, షం, సం వర్ణ విశాలైః సువిశాలైః ।
రక్తం వర్ణం శ్రీగణనాథం భగవంతం
దత్తాత్రేయం శ్రీ గురు మూర్తిం ప్రణతోస్మి ॥





2. స్వాధిష్ఠానే షడ్దళ పత్రే తనులింగే
బాలాంతావత్ వర్ణ విశాలైః సువిశాలైః ।
పీతం వర్ణం వాక్పతి రూపం ద్రుహిణం తం
దత్తాత్రేయం శ్రీ గురు మూర్తిం ప్రణతోస్మి ॥
(బాలాంతావత్--బ,భ,మ,య,ర,ల)



3. నాభీ పత్రే పద్మదళాంతే డఫవర్ణే
లక్ష్మీ కాంతం గరుడారూఢం నరవీరం ।
నీలంవర్ణం నిర్గుణరూపం నిగమాఖ్యం
దత్తాత్రేయం శ్రీ గురు మూర్తిం ప్రణతోస్మి॥
(డఫవర్ణే--డ,ఢ,ణ,త,థ,ద,ధ,న,ప,ఫ)






4. హృత్ పద్మాంతే ద్వాదశ పత్రే కఠవర్ణే
శంభుం శేషం హంసవిశేషం శమయంతం ।
సర్గ స్థిత్యంతం కుర్వంతం శివకాంతిం
దత్తాత్రేయం శ్రీ గురు మూర్తిం ప్రణతోస్మి ॥
(కఠవర్ణే--క,ఖ,గ,ఘ,ఙ,చ,ఛ,జ,ఝ,ఞ,ట,ఠ)



5. చక్రస్థానే చక్రవిశుద్ధే కుసుమాంతే
చంద్రాకారే షోడశ పత్రే స్వరవర్ణే ।
మాయా ధీశం జీవ శివంతం నిజమూర్తిం
దత్తాత్రేయం శ్రీ గురు మూర్తిం ప్రణతోస్మి॥
(స్వరవర్ణే--అ,ఆ,ఇ,ఈ,ఉ,ఊ, ఋ,ౠ,ఎ, ఏ,ఐ, ఒ,ఓ,ఔ, అం,అః)





6. ఆజ్ఞాచక్రే భృకుటిస్థానే ద్వి దళాంతే
హం, క్షం బీజం జ్ఞాననిధిం తం గురుమూర్తిం ।
విద్యుద్వర్ణం జ్ఞానమయంతం నిటలాక్షం
దత్తాత్రేయం శ్రీ గురు మూర్తిం ప్రణతోస్మి ॥



*Chakra 6: Ajna*

7. మూర్ధ్నిస్థానే వారిజ పత్రే శశి బీజే
శుభ్రం వర్ణం పద్మ సహస్రం సువిశాలం ।
హం బీజాఖ్యం వర్ణం సహస్రం తురీయాంతం
దత్తాత్రేయం శ్రీ గురు మూర్తిం ప్రణతోస్మి ॥





8. శాంతాకారం శేషశయనం సురవంద్యం
కాంతానాథం కోమలగాత్రం కమలాక్షం ।
చింతారత్నం చిద్ఘన పూర్ణం ద్విజరాజం
దత్తాత్రేయం శ్రీ గురు మూర్తిం ప్రణతోస్మి ॥

9. బ్రహ్మానందం బ్రహ్మముకుందం భగవంతం
సత్యం జ్ఞానం సత్యమనంతం భవరూపం ।
పూర్ణ బ్రహ్మానందమయం తం గురుమూర్తిం
దత్తాత్రేయం శ్రీ గురు మూర్తిం ప్రణతోస్మి ॥





The state of the centers, then, is dependent upon the type and quality of soul force vibrating through them.

అంటే ఇందాక నేను చెప్పాను కదా! జన్మ జన్మల బట్టి ఎప్పుడో కొన్ని కోట్ల సంవత్సరాల క్రిందట ఈ జీవాత్మలు పరిణామక్రమంలో మానవ శరీర ధారులం అవ్వాలి అని నిర్ణయించుకున్నాయి. ఇది తెలుసుకోవాలంటే ఒకే ఒక పుస్తకం దీన్ని గురించి స్పష్టంగా చెప్తుంది. అది Lead beater, Annie Besant వ్రాసిన 'Man, whence how and whither', దీన్ని ఖచ్చితంగా చదవండి. చాలా తేలిగ్గా అర్థమవుతుంది. ఇది థియోసాఫికల్ సంస్థ సాహిత్యంలో దొరుకుతుంది.

జీవాత్మ ప్రతిజన్మలో ఎక్కడుంటుంది? హృదయంలో ఉంటుంది. తనక్కావలసిన శక్తినది సంపాయించుకొని వస్తుంది. దాన్నే " లైఫ్ ఫోర్స్ " అంటాం.

The state of the centers, then, is dependent upon the type and quality of soul force vibrating through them. ఈ " వైబ్రేటింగ్ సోల్ ఫోర్స్" సహస్రారం ద్వారా, ఆజ్ఞ చక్రం ద్వారా క్రిందనున్న ఐదు చక్రాలకి తన ప్రాణశక్తిని పంపిస్తూ ఉంటుంది. ఈ ప్రాణశక్తి మొట్ట మొదట క్రిందనున్న మూడు చక్రాలనీ క్రియావంతం చేస్తుంది. మూలాధారము, స్వాధిష్టానము, మణిపూరకము ఈ మూడు చక్రాలు ప్రస్తుతము సక్రియంగా ఉన్నాయి.

This center, instinctual brain (మణిపూరక చక్రం) is the seat of the lower psychic sentient life both in man and in the animal, and is often referred to as the instinctual brain. Instinctual brain (మణిపూరక చక్రం) మన అధీనంలో ఉండదు. అంటే ఏమిటి? ఆకలేస్తే తినాలనిపిస్తుంది. కోపం వస్తే కొట్టాలనిపిస్తుంది. దాహం వేస్తే మంచినీళ్ళు త్రాగాలనిపిస్తుంది. ఈ మణిపూరక చక్రాన్ని ఉత్తేజపరచటానికి 'ద్రాం' బీజాక్షరాన్ని ఉపయోగించి "నాభిదర్శన ప్రక్రియ" ను సాధనను చెప్పాను. ఆ నాభి దర్శన క్రియలో మీరు ఆ నాభిని చూస్తూవుంటే మెల్లిమెల్లిగా instinct అంటే అలవాట్లకు బానిసలు కారు. మీకున్న ఏ అలవాట్లను మీరు పోగొట్టుకోదలచుకున్నా కూడా ఈ నాభి క్రియని చెయ్యండి.

సాధన చేయు విధానం:- పద్మాసనంలో కూర్చుని శిరస్సుని వంచి నాభి చక్రమును దర్శిస్తూ 'ఓం ద్రాం' అనే మంత్రమును 100 సార్లు చెయ్యాలి. తరువాత మెడను వెనక్కి వంచి భావనాత్మకంగా మణిపూరకాన్ని చూస్తూ అదే మంత్రమును 25 సార్లు జపించాలి. కానీ దీనిని 3 పర్యాయముల కంటే ఎక్కువసార్లు చెయ్యవద్దు. ఒకేసారి చేసుకోవచ్చు లేక 3 సార్లుగా చేసుకోవచ్చు. ఇక్కడ 100, 25 అనే లెక్క చాలా ముఖ్యం.

ఇది కాకుండా మహా ముద్ర అని ఒక ముద్ర ఉన్నది. మహాముద్ర అంటే ఒక కాలు చాపుతాం. ఒకకాలు మడిచి ఉంచుతాం. గాలి వదుల్తూ శిరస్సు వంచి చాపి ఉంచిన కాలు యొక్క మోకాలికి నుదురును ఆనిస్తాం. ఇలా ఎడమ కాలితో ఒకసారి కుడి కాలుతో ఒకసారి చేస్తాం

ముద్ర అంటే అర్థం ఏమిటి? ఆ ముద్రని వేస్తే మీ మానసిక స్థితి మారాలి. అందుచేత ఇది వేసేముందు 'తాడన క్రియ' అని ఒక క్రియ చేసి, ఖేచరీ ముద్రలో ఉండాల్సి వస్తుంది. ఇలాంటి ముద్రలు ఉన్నాయని, వాటి వల్ల ఫలానా ఫలితాలు వస్తాయని తెలిస్తే, నేర్చుకోవాలనే ఆసక్తి ఉన్నవారు ఏదో విధంగా వాటిని నేర్చుకోవటానికి ప్రయత్నిస్తారు. ఇలాంటి మహావిద్య ఉన్నదని తెలియకపోతే ఎవరూ, ఎవర్ని, ఏమీ అడగరు. అడగకపోతే ఎవడికివాడు చాలా గొప్ప గురువునైపోయాను అనే భ్రమలో ఉంటాడు. అసలైన గురువుల స్థాయిని మనం ఊహించలేం.' **సప్త ఋషుల బాహ్య ప్రకటీకరణ ' అనే పుస్తకం చదివితే ఎంత గొప్ప వ్యక్తులు మనకి తెలియకుండా మన మధ్య తిరుగుతూ ఉన్నారో తెలుస్తుంది.**

అందుచేత ఏమేమి చెప్పాలి మీరు? ఖేచరీ ముద్ర గురించి చెప్పాలి. ఖేచరీ ముద్ర నుంచి సమానక్రియ- శ్వాస స్థిరమవ్వటం గురించి చెప్పాలి. ఆ స్థితిలో ఇది చేస్తే మహా ముద్ర అవుతుంది. లేకపోతే ఆసనం అవుతుంది. ముద్ర అనేది ఒక మానసిక స్థితి అని అర్థమౌతోంది కదా! అందుచేత మహా ముద్ర - నాభిక్రియకి catalyst. ఈ నాభిక్రియ చెయ్యటం వల్ల ఏమౌతుందంటే - మీలో ఉన్న బలహీనమైన అలవాట్లను పోగొట్టుకో గలుగుతారు. కానీ ఎప్పుడు? పోగొట్టుకోవటానికి మీరు ప్రయత్నం చేస్తే, నీ యొక్క ప్రయత్నానికి ఇది సహకరిస్తుంది. ప్రయత్నాలేవీ లేకుండా ఉంటే నిద్ర పోతారంతే. అందుచేత మానవ ప్రయత్నానికి మించిందేదీ లేదని గుర్తుంచుకోండి.



The 'navel' represents the solar plexus, perhaps the most important plexus of the sympathetic system.

నరాలలో సింపథిటిక్ సిస్టమ్, పారా సింపథిటిక్ సిస్టమ్ అని ఉంటాయి. ఈ సోలార్ ప్లెక్సస్ సింపథిటిక్ నెర్వస్ సిస్టమ్‌ని నియంత్రిస్తుంది.

It controls the digestive tract, and sends its branches to liver, spleen, stomach, as well as to alimentary canal and generative organs.

ఒక విధంగా ఏంటీ అంటే పంచముఖీ గాయత్రి ఈ స్వరూపాన్ని తెలియచేస్తుంది. ఇక్కడే ఆ దేవి యొక్క దర్శనం అవుతుంది. పంచముఖీ గాయత్రి దర్శనం నాభి చక్రం దగ్గర అవుతుంది. కానీ ఈ సోలార్ ప్లెక్సస్ ఇటు హృదయానికి సంబంధించి ఉంటుంది, అటు ఊపిరితిత్తులకు సంబంధించి ఉంటుంది. ఒక విధంగా చెప్పాలంటే ఈ సోలార్ ప్లెక్సస్ ప్రస్తుతం మన మస్తిష్కం. చాలామంది చాలా చోట్ల కొన్ని పుస్తకాలలో ఏం రాశారంటే ఆకలే లేకపోతే తాజ్‌మహల్ నిర్మాణమే జరిగివుండేది కాదు అని. అంటే తాజ్‌మహల్‌ను నిర్మించిన కళాకారులు ఆకలివల్ల దాన్ని నిర్మించారు కానీ, ఆకలి లేకపోతే అది నిర్మించేవాళ్లు కారు. అందుచేత కేవలము జ్ఞానము- జ్ఞానము కొరకే, కళ- కళ కొరకే అనేది కబుర్లు మాత్రమే. ఎక్కువమంది వాళ్ల జ్ఞానమును దేనికి ఉపయోగించుకుంటారు. కడుపు నింపుకొవటానికి. డబ్బు ఎందుకు కావాలి అంటే తిండి కోసం. ఆకలే లేకపోతే మనం ఎన్ని పనులు మానేస్తామో. we have our own doubts.

మనమందరమూ ప్రస్తుతం దేనిమీద కేంద్రీకృతమైవున్నాము. మణిపూరక చక్రం మీద కేంద్రీకృతమై ఉన్నామన్నమాట. కానీ మణిపూరక చక్రం మీద కేంద్రీకృతం చేస్తే చాలా బావుంటుంది అన్నారు కనుక, చాలా మంచిది కనుక, మీరు దానిమీద ధ్యానం చేస్తారేమో -responds with dangerous facility to thought మణిపూరకము చక్రం మీద ఆలోచనల ప్రభావం చాలా సులభంగా పడుతుంది.

Concentration on it, often rashly undertaken, is apt to result in a peculiarly intractable form of nervous disease.

ఎందుకంటే దాని మీద దృష్టి పెట్టిన తర్వాత, అది కొంచెం అతికి వెళ్తే, ఇంక నివారణ కానటువంటి నాడీ మండలానికి సంబంధించిన అద్భుతమైన రోగాలు వస్తాయి.

అందుచేత ఏదీ అతిగా చెయ్యకూడదు. ఇందాకనే చెప్పాను కదా. (ప్రాం సాధనని 3 సార్లకంటే ఎక్కువ చెయ్యకండి.)

Emotions set up in it violent disturbances, and the feeling of nausea, which often follows an emotional shock, is due to its excited action.

కొన్ని కొన్ని సార్లు వాంతులు అవటం రోగం కాకపోవచ్చు, మణిపూరక చక్రం యొక్క అత్యధిక జాగృతం వలన కూడా మీకు వాంతులు కావచ్చు. నాడీ మండల వ్యవస్థ దెబ్బతినవచ్చు. అందుచేత నాడీ మండల వ్యవస్థ బాగుపడేవరకు మీరు ఏం చేస్తారు అంటే ఏమీ చెయ్యకుండా ఉండండి. ఎందుచేత? నాడులు దెబ్బతిన్నప్పుడు ఆ నాడీ మండల వ్యవస్థ స్థిరపడేవరకూ మీరు ఓపికపట్టాలి. ఇక్కడ మనం చేసే తప్పులు చెప్తున్నాడు. మనకొచ్చె అనేక రకాలైన వాంతులు- ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్ అని గర్భిణీ స్త్రీలకి వస్తూంటుంది. నాకు తెలిసినంతవరకూ దానికి మందు లేదు. ఎందుకంటే అక్కడ మణిపూరక చక్రం సక్రియం అయివుంటుంది. గర్భిణీ స్త్రీలకి మణిపూరకం క్రియావంతమై, నాడీమండల వ్యవస్థ అత్యధికంగా సక్రియమయినందు వలన వాంతులు వస్తాయి.

Man functions today through these three centers for the most part.

ఆ మూడు కేంద్రాలు.ఏవి? మూలాధారము, స్వాధిష్ఠానం, మణిపూరకం.

మన భౌతిక జీవితంలో ఆహార, నిద్ర, భయ, మైధునం అనే ఈ నాలుగు క్రియలూ కూడా మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక చక్రాల ద్వారా జరుగుతూ ఉంటాయి.

As is his evolution proceeds, the self or soul becomes more and more active and dominant in man and in his corporeal existence

మెల్లిమెల్లిగా హృదయంలో ఉన్నటువంటి జీవన శక్తి; హృదయంలో ఉన్న జీవాత్మ క్రిందనున్న చక్రాల మీద తన ప్రభావం చూపించటం మొదలెడతుంది.

అందుచేత క్రిందనున్న మూలాధార, స్వాధిష్ఠాన, మణిపూరక చక్రాల నుంచి మీ యొక్క శక్తి ఎక్కడికెళ్ళాలి? అనాహత, విశుద్ధి, ఆజ్ఞా చక్రాల దగ్గరికి వెళ్ళాలి. ఇక్కడ ఎనిమిది రకాలైనటువంటి సిద్ధులు మీకందరికి లభిస్తాయి. కొన్ని ఇప్పటికే మీలో సక్రియంగా ఉన్నాయి. వచ్చిన గొడవేంటీ అంటే అందరికి అవి ఉన్నాయి కనుక, మనకి



నచ్చటం లేదు. అందరికంటే మనకి కొంచెం ఎక్కువుండాలి. అణిమ, మహిమ, గరిమ, లఘిమ, ప్రాప్తి, ప్రాకామ్య, ఈశిత్వ, వశిత్వమనే ఈ ఎనిమిది రకాలైన సిద్ధులలో, ఎన్నోకొన్ని సిద్ధులు అందరికీ ఉన్నాయి. దానిగురించి మనం పెద్ద చింతించఖర్లేదు కానీ, చివరికి అన్నీ మాట్లాడుకున్నాక మనకి మూడు ముఖ్యమైన సూత్రాలు దొరికాయి.

మొదటిదేంటి అంటే మామూలు మనుష్యులు, ఆధ్యాత్మిక విద్యలో ఆసక్తి లేనివాళ్ళు, వాళ్ళు వేదాంతులైనా, రాజకీయ నాయకులైనా, శాస్త్రవేత్తలైనా, ఎంత గొప్పవాళ్ళయినా As a man's glands and nervous system, so is he మనిషి యొక్క గ్రంధులు, నాడీ వ్యవస్థ ఎలావున్నదో వాడు అలాగే జీవిస్తాడు. ఇది మొదటి సూత్రం. ఇందులో వాడి ప్రమేయం ఏమీ లేదు. ప్రకృతి వాడ్ని ఎలా వుంచిందో అలా ఉంటాడు.

రెండవదేంటి? As a man's centers are, so is he మనిషి యొక్క చక్రాలు ఎలా ఉన్నాయో వాడు అలావున్నాడు. అది మనకి వర్తిస్తుంది. మనకి చక్రాల భాష కొంచెం తెలును. ఇప్పటికే మీరు మొదలుపెట్టే ఉంటారు. మీరు మనుష్యులని. ఎలా పిలుచుకుంటారు- మూలాధారం వాడిలో ఎక్కువగా ఉందా, స్వాధిష్ఠానం ఎక్కువగా ఉందా.... అని మీరు ఆ భాష ఎప్పుడైతే అలవాటు చేసుకున్నారో మీరు రెండవ శ్రేణి క్రిందకొస్తారు. మీకు చక్రాల మీద దృష్టి రావటం మొదలెడుతుంది.

3. The glands and neuroses as well as the centers are conditioned by the control or lackof control exerted by the soul.

## పదవ అధ్యాయము

# చక్రముల శక్తి ద్వారా గ్రంధులను ప్రభావితం చేసుకొనుట

ఆత్మ యొక్క ప్రభావంలో మీరు ఎంత ఉన్నారు అన్న దాన్నిబట్టే మీయొక్క భవితవ్యత నిర్ణయించబడుతుంది. అందుచేత

1. ప్రాకృతికంగా జీవించేవాళ్ళు.
2. చక్రాలు ఉన్నాయి అని తెలుసుకొని దాని గురించి అర్థం చేసుకొనే వాళ్ళు.
3. చక్రాలను ఉపయోగించుకొనేటటువంటి ఆత్మజ్ఞానం కలిగిన వ్యక్తులు.

మూడు రకాలైనటువంటి వ్యక్తుల గురించి చెప్పు, ఇవన్నీ సాధించటానికి ఏకైక మార్గము ఏంటీ అంటే, పతంజలి యొక్క అష్టాంగ యోగము. ఆయన యమ, నియమ, ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధారణ, ధ్యాన, సమాధుల గురించి అంతా చెప్పుకుంటూ వచ్చారు. మనం వాటి గురించి చర్చ చేయఖ్ఖర్లేదు. ఆత్మశక్తిని, చక్రాలను ఉపయోగించుకుని మనిషిని పూర్ణత్వం వైపుకి తీసికెళ్ళటానికి కావలసినటువంటి ఏకైక విధానము ఏంటంటే-"పతంజలి యోగ సూత్రాలు".

ఇదంతా ఎందుకు చదువుతున్నామంటే పదార్థానికి, సూక్ష్మ పదార్థానికి మధ్యనున్న సంబంధం తెలుసుకోవటానికి. ఇంత వరకు ఏం చెప్పుకున్నామంటే, పదార్థము శక్తి యొక్క ఘనీభవించిన రూపము అని. శక్తి పదార్థము యొక్క అతి సూక్ష్మ రూపము. అందుచేత పదార్థము యొక్క సూక్ష్మ రూపానికి వెళ్తావుంటే మనకి ఏ విధమైన ఫలితాలు వస్తాయి అని చెప్తూ, షట్చక్రాల వివరణ ఇచ్చాము..

1. మూలాధారం - పృథ్వి - వాసన:- పృథ్వీ తత్వాన్ని కనుక నువ్వు అవగాహన చేసుకుంటే, నీ యొక్క ఘ్రాణశక్తి పెరుగుతుంది. భగవద్గీతలో ఏకాదశాధ్యాయంలో 'దివ్యగంధాను లేపనం'-అంటాడు. గంధం అంటే ఏంటి? లేపనం- అంటే పూత - ఆ వాసనలు మన శరీరాన్ని నిర్మిస్తాయి. అందుచేత ఒక మనిషి దగ్గర కొస్తూవుంటే ఆ మనిషి యొక్క స్వభావాన్ని గురువులు ఎలా చెప్పగలుగుతారంటే ఈ దివ్యగంధం వల్ల. వాడి శరీరం నుంచి ఒక విశేషమైన గంధం వస్తుంది. కుక్కలు ఈ వాసనని ఎక్కువ పసికట్ట



గలుగుతాయి. అందుచేతే కుక్కలకి time sense ఉంది; ఘ్రాణశక్తి ఉంది కనుక, గురువుల యొక్క చేతనత్వానికి చాలా దగ్గరగా, వాహకంగా పనిచేస్తాయి. ముఖ్యంగా దత్తావతారం దగ్గర.

పృథ్వీతత్వం మనలో ఎప్పుడు జాగృతమైతే అప్పుడు వాసనలు తెలుస్తాయి. వాసనలు తెలుస్తాయి అంటే ఏంటి? మన దగ్గరికి వచ్చిన వాడు ఏ కోరికలతో వచ్చాడు అనేది చాలా స్పష్టంగా అర్థమౌతుంది. ముఖ్యంగా నాయకులలో ఈ లక్షణం చాలా బాగా ఉంటుంది. అందుచేతనే వాళ్ళకు మూలాధారం జాగృతమైవుంటుంది అంటాం. వాసనలు తెలీకపోతే వాడు నాయకుడు కాలేడు. వాడు తెలుసుకొని అది చేస్తాడో, పూర్వజన్మ సుకృతం వల్ల అది వస్తుందో, అది వేరే విషయం. కానీ వాళ్ళు వాసనలను మాత్రం చాలా బాగా పట్టేయగలరు.

2. స్వాధిష్ఠానం- జలం - రుచి:- ప్రజల రుచి ఎవరైతే పట్టుకుంటాడో వాడు డబ్బు బాగా సంపాదించుకోగలుగుతాడు కదా. వ్యాపారం దేనిమీద చేయాలి అనేదానిమీద జపాన్ నుంచి ఆఫ్రికాకి చెప్పుల కంపెనీ వాళ్ళు ఒకళ్ళు వెళ్ళారు. ఇంకొకళ్ళు అమెరికా నుంచి సర్వే చెయ్యటానికి వెళ్ళారట. అమెరికా వాళ్ళు రిపోర్టు రాశారుట. ఏమని? ఆఫ్రికావాళ్ళు ఎవరు చెప్పులు వేసుకోరు అందుచేత ఇక్కడ చెప్పుల కంపెనీ పెడితే ఫ్లాప్ అవుతుంది అని. జపాను వాళ్ళు' ఇక్కడ ఎవ్వరూ చెప్పులు వేసుకోరు. అందుచేత ఇక్కడ ఖచ్చితంగా మనం పెట్టవచ్చు. కానీ ముందు వాళ్ళకు చెప్పుల మీద రుచి కలగచేయాలి' అని రాశారు. ఈ జలతత్వము యొక్క నియంత్రణని, రుచి ద్వారా మనం అర్థం చేసుకోగలుగుతాం. అదే ధన సంపాదనకి కారణం.

3. మణిపూరకం - అగ్ని - ఆకృతి మరియు ఆకారం:- మనం ప్రస్తుతం ఉన్న జీవిత విధానం శాస్త్రవేత్తల మీదే ఆధారపడి ఉంది కదా! మన సమాజం యొక్క ఆకృతి, మనం జీవించే విధానం యొక్క రూపురేఖలు, శాస్త్రవేత్తల మీదే కదా ఆధారపడి ఉన్నాయి. రూపం అనేది మణిపూరక చక్రానికి - అగ్నితత్వానికి సంబంధించినది. అందుచేత ఆకృతి దేనిమీద ఆధారపడి ఉందని చెప్పుకున్నాం? అగ్ని మీద. వైజ్ఞానికులు దీనివల్లే తయారౌతారు.

4. అనాహతం- వాయువు- స్పర్శ :- నటులు తెరమీద జీవిస్తుంటే మనల్ని ఇక్కడ స్పృశించగలుగుతున్నారు. వారికి నిజంగా ఏడుపు రాకపోయినా, వాళ్ళు ఏడుస్తుంటే నిజంగా మనకు ఏడుపు వచ్చేస్తుంది. అంటే వాళ్ళేం చేయగల్గుతున్నారు? మనల్ని స్పృశించ

గల్గుతున్నారు. గురువులు మనల్ని అలా స్పృశించగలరా? గురువు యొక్క స్పర్శ మీరు పట్టుకోగలిగితే..... ఈ స్పర్శ ఎక్కడ నుంచి వస్తుంది మళ్ళా? హృదయం దగ్గర్నుంచి వస్తుంది.

5. విశుద్ధి- ఆకాశము- శబ్దము:- ఆకాశంలో ఏముంది. శబ్దము. శబ్దము యొక్క సృజనాత్మక శక్తిని ఉపయోగించుకోగలరు. రచయితలు.

| | | |
|---|---|---|
| 6. ఆజ్ఞా | - | మనస్సు |
| పృధ్వి ద్వారా | - | గంధము |
| నీరు ద్వారా | - | రుచి |
| అగ్ని ద్వారా | - | ఆకృతి |
| వాయువు ద్వారా | - | స్పర్శ |
| ఆకాశము ద్వారా | - | శబ్దము |
| మనస్సు ద్వారా | - | సర్వజ్ఞత్వము(omniscient), |
| బుద్ధి ద్వారా | - | సర్వసమర్థత (omnipotent), |
| అహంకారం ద్వారా | - | సర్వవ్యాపకత్వం(omnipresent) |

వస్తాయి. ఈ చక్రాలన్నీ అభివృద్ధి అవ్వాలంటే ఏమేమి అభివృద్ధి అవ్వాలి? మణిపూరకంలో నున్నటువంటి రూపం ఇవ్వగలిగేటటువంటి శక్తి, అనాహతంలోకి వెళ్ళాలి. ఈ సాధన చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. చాలామందికి ఈ కుండలినీ విధానంలో ఏ శక్తిని ఎక్కడికి తీసికెళ్ళాలో తెలియదు. మీరు గుర్తుంచుకోండి. మూలాధారంలోని శక్తి ఎక్కడికెళ్ళాలి? సహస్రారంలోకి.

సహస్రారంలోనికి అంటే పీనియల్ గ్లాండ్‌లోకి.

స్వాధిష్ఠానము యొక్క శక్తి - విశుద్ధిలోకెళ్ళాలి.

మణిపూరకములోని శక్తి ఎక్కడికెళ్ళాలి? అనాహతములోకి వెళ్ళాలి.

ఇవన్నీ ఎక్కడ నియంత్రింపబడాలంటే, ఆజ్ఞా చక్రంలో నియంత్రింపబడాలి. అందుచేత ఈ క్రమమును చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి. చాలా అద్భుతమైనటువంటి విషయం ఇక్కడ చెప్తున్నాడు. మనకందరికి ఈ సాధన చెయ్యాలనుంది. మన శక్తులు ఉర్ధ్వగతికి వెళ్ళాలని ఉంది. ఈ ఉర్ధ్వగతికి చెందటానికి, మన యొక్క శరీరంలో మూలాధారంలోని శక్తిని సహస్రారానికి ఎలా తీసుకువెళ్ళాలో చెప్పే గురువు లేదు. ఆ



విధానం మనకి తెలీదు. ఆ సంబంధాలు ఎలా కొనసాగుతాయో మనకి తెలియదు. స్వాధిష్ఠానంలోని శక్తిని విశుద్ధికి తీసికెళ్ళాలి. మణిపూరకంలోని శక్తిని అనాహతానికి తీసికెళ్ళాలి. ఇది తీసికెళ్ళటానికి అన్నిటినీ నియంత్రణ చేసే శక్తి ఆజ్ఞా చక్రములో ఉంది అని చెప్పాం కదా. అందుచేత మీరు నిరంతరం ఆజ్ఞా చక్రం దగ్గర ఉండిపోతే అదే అన్నిటినీ నియంత్రిస్తుంది. ఇవన్నీ వాటంతటవే ఆ సమయం వచ్చినప్పుడు పైకి లేస్తాయి. మీరు ప్రయత్నం చేస్తే, ఎక్కడైనా తప్పుదార్లో పడితే, దాన్ని సవరించగలిగే గురువులు ప్రస్తుతం ప్రపంచములో లేరు. హిమాలయాలలో ఉంటే ఉండవచ్చు. కానీ వాళ్ళు మన దగ్గరికి రారు. ఎందుకంటే, వాళ్ళు మనల్ని ఆ అభ్యాసం చెయ్యమని చెప్పలేదు, అందుకే వాళ్ళ బాధ్యత ఏమీ లేదు. కనుక చాలా సురక్షిత మార్గమేమిటి? ఆజ్ఞ దగ్గర నిరంతరముగా ఉండిపోవటమే.

ఈ 'జీవాత్మ దాని క్రియాకలాపాలు' లో కుండలినీ జాగరణ గురించి మొత్తము ఆయన చెప్తున్నా కూడా, చెప్పేటటువంటి విధానము ఒకటే. మీరు మాత్రం ఏ విధమైన ప్రయత్నమూ చేయకండి. మీరు ఆజ్ఞా చక్రం దగ్గర మీ మనసును ఉంచుకోగలిగితే, మీ యొక్క ప్రవర్తన. మీ యొక్క ఆలోచన, మీ యొక్క జీవిత విధానమూ. నీ మానసిక స్థితి దానికి అనుకూలంగా ఉంటే, ఆ శక్తులు, ఆయా స్థానాలలోకి వెళ్ళటానికి సరైన సమయం వచ్చినప్పుడు వెళ్ళిపోతాయి. ముందే వెళ్ళిపోయాయనుకోండి మతిభ్రమణ కలుగుతుంది. పిచ్చి ఎక్కుతుంది. అందుకని చాలా తీవ్రమైన హెచ్చరికని ఇచ్చారు. అందుకనే చెప్పబడనటువంటి, చెయ్యమని చెప్పనటువంటి సాధనలు మీరు చెయ్యకూడదు. ఇది చెయ్యవచ్చు అంటేనే చెయ్యండి. మిగతాదంతా జ్ఞానం కోసమే. ఈ జ్ఞానాన్ని ఎలా ఉపయోగించుకుంటాం? గురువులే చెప్తారు మనకి.

Then the Soul is "enthroned" in the head, it attracts upwards to itself, through the power of its magnetism, The force latent at the base of the spine.

నిరంతరమూ నువ్వు నీ శిరస్సులో కనుక ఈ జ్ఞానాన్ని ఉంచుకోగలిగితే, మూలాధారము దగ్గరున్న శక్తిని అదే పైకి లాగుతుంది.

This is what is meant by arousing of kundalini-power and it should be done by the magnetism of the dominant soul, and not by meditation on any particular center or by conscious action of the force of the matter.

నీ యొక్క ప్రయత్నం వల్ల అది లేవకూడదు. మీ యొక్క ప్రయత్నం వల్ల అది లేస్తే మాత్రం ప్రమాదాలు జరుగుతాయి. దానియొక్క అయస్కాంత శక్తి... 'కర్షయతి ఇతి కృష్ణః' ఆకర్షించుకుంటాడు కనుక కృష్ణుడు. అందుచేత కృష్ణ చైతన్యం అనేది మన ఆజ్ఞా చక్రంలో జగద్గురువు అనే రూపంలో నిరంతరమూ ఉంటుంది కనుక, ఆ ఆజ్ఞా చక్రంలో నిరంతరమూ మనస్సును ఉంచుకోగలిగితే కుండలినీ జాగరణననేది కాలక్రమంలో సహజంగానే జరిగిపోతుంది. నేను చెయ్యగలను అని అన్నావనుకో లేక నేను చేశాను..... అలా అనుకున్నంత వరకు నీకు సరైన మార్గం దొరకదు. నువ్వు అనేది లేకుండా ఎలా చేసుకుంటావో చేసుకో. అది సంభవమేనా?

ఈత కొడుతున్నప్పుడు నువ్వు లేవు, సైకిల్ నడుపుతున్నప్పుడు నువ్వు లేవు. చాలామంది ఆడవాళ్ళు వంట చేస్తున్నప్పుడు వాళ్ళు ఉండరక్కడ. భావన అర్థమౌతోంది కదా! కొన్ని యాంత్రికంగానే మనస్సు లేకుండానే చేస్తూంటాము. ఆ మానసిక స్థితిలో కుండలినీ జాగరణ చేయాలి తప్ప, సాధకులుగా మీరు మఠం వేసుక్కూర్చొని - నేను సాధనకు కూర్చున్నాను - అంటే అయిపోయింది గంగలో దిగినట్టే - గంగలో దిగటానికి మొదటి మెట్టు పడిపోయినట్టే. అందుచేత నిజమైన కుండలినీ జాగరణ ఎప్పుడు జరుగుతుంది? మీరు నిరంతరం ఆజ్ఞా చక్రంలో ఉండటం అభ్యాసం చేస్తే, కానీ చేస్తూ ఉంటే ఎప్పుడో మీకు తెలియకుండా నిత్య జీవితంలో కుండలీని జాగరణ జరిగిపోతుంది.

There is a wide field of research once this relationship between center and center, and between center and glands, is grasped. The effects, physiological as well as psychical, will warrant close study.

ఇక్కడ ఏం చెప్తున్నాడు అంటే చక్రాలకీ, గ్రంధులకీ ఉన్న సంబంధం గురించి, గ్రంధులకీ వాటి స్రావాలకీ ఉన్న సంబంధం గురించి, చక్రాలకు చక్రాలకు ఉన్న సంబంధం గురించి ముందు మీరు థియరిటికల్‌గా నేర్చుకొంది అని. అభ్యాసం మాత్రం ఏం చేస్తారు?



**చందనస్యమహాత్పుణ్యం పవిత్రం పాపనాశనం.**

**ఆపదాం హరతే నిత్యం లక్ష్మీతిష్ఠతి సర్వదా॥**

మనస్సు ఆజ్ఞా చక్రం దగ్గర ఉంటే కుండలినీ జాగరణేంటి, అన్ని జాగరణలూ అక్కడే జరిగిపోతాయి. మళ్ళా ఇది వాగాడంబరం కాకూడదు. నోటితో శ్లోకం చదివేస్తాం, మనస్సు మాత్రం అక్కడుండదు. దానికి ఏ గురువు ఏమీ చెయ్యలేడు.

మనము ఇంత వరకూ అర్థం చేసుకున్నది ఏంటంటే- ఆధునిక వైజ్ఞానికులు గ్రంధుల గురించి తెలుసుకున్నారు. గ్రంధుల యొక్క స్రావాలు గురించి తెలుసుకున్నారు. ఆశ్చర్యకరమైనటువంటి విషయమేమిటంటే మన భౌతిక శరీరంలో ఈ గ్రంధులు ఎక్కడ ఉన్నాయి అని ఈ ఆధునిక శాస్త్రవేత్తలు చెప్తున్నారో, అదే స్థలంలో ప్రాణమయ కోశంలో చక్రాలు ఉన్నాయని మన ఋషులు చెప్తున్నారు. ఇంకోటేం తెలుసుకున్నాం మనం. మన చక్రాలు ఎంత పరిణతి చెందివుంటాయో, మన భౌతిక జీవితము, గ్రంధులు కూడా అంతే పరిణతి చెంది ఉంటాయి.

మన లక్ష్యము ఏమిటీ అంటే మూలాధారాన్ని - సహస్రారంలోకి, స్వాధిష్ఠానాన్ని విశుద్ధిలోకి, మణిపురకాన్ని -అనాహతంలోకి కలపగలటం. అలా వెళ్ళటానికి ఏకైక మార్గము ఏమిటంటే ఆజ్ఞా చక్రం దగ్గర స్థిరంగా ఉండిపోవటం. ఇవి మనం చదువుకున్న విషయాలు. ఇంకా ఏం చెప్తున్నాడు అంటే

It is interesting also to note another claim made by the students of the Ageless Wisdom. When man has reached a fairly high state of evolution the throat center is functioning and he is beginning to take his place in the work of the world; he has a definite output in some field of world activity.

The psychologists tell us that the pituitary body [*Ajna*] is the seat of the emotional and mental characteristics. In one lobe the reasoning mind has its seat, whilst the other is responsible for the imaginative emotional faculties, the power to visualize. In man with creative power, and, therefore with a developed personality, the two lobes of the pituitary body are equal to the demand, and from them can be deduced the status of the material aspect, the mechanism through which the soul moves and expresses itself. This gland is concerned with center be-

tween the eye- brows. This center is negative to the center of the head [Sahasrara] which is responsive to the energy of the soul. When through the conformity of the outlined technique, soul assumes control, energizes the head center and brings the pineal gland [Sahasrara] from a atrophied to a functioning condition as in the days of childhood, the positive aspect begins to play its part. A relationship is set up between the negative center [ Ajya] and its counter part the pituitary body [ the gland] & the positive center [Sahasrara] and its counter part the pineal gland. [*Understand the sentence*]. As time proceeds, it is claimed, a magnetic field is set up, soul and body meet, the father and mother come into relationship and the soul is brought to the birth in the consciousness of man. This is the birth of the Christ in the house of God, and the coming into being of the true man; of this the sex organs and their reproductive activities on the physical plane are the outer concretized symbol. Sex magic [Tantra] relegates the process to the center below the diaphragm and to a relation between two persons on the physical plane. The true process is carried forward within a man's own nature, centered in the head and the relation is between soul and the body, instead of between man and woman.

Another effect claimed for this relationship between the two head centers – the Sahasrara and Ajya – and their corresponding glands, the pineal and pituitary, is that the interplay between the two produces the shining forth of light. There is much corroborative evidence in this connection in all the scriptures of the world. There is a cumulative evidence also in the lives of the mystics, who again and again in their writings bear testimony to light that has been seen.

An interesting field for investigation lies here also, and the results may have a basis in the fact, now recognized by science, that light is matter, and matter is light. When the soul is functioning and the man has achieved conscious union with that soul, he may then, through the extra stimulation involved, become aware of the light of etheric body at its main point of junction with physical body at the most important center in the body, the head center.



**Pituitary and Pineal Glands**






## Medical Geography

In November 1917, in St. Gallen, **Rudolf Steiner** spoke about the important future task of establishing a new geographic medicine, or rather a medical geography:

"Some things will only be understood when the connection becomes clear that exists between the illness-producing agent inherent in the human being, and earth-geography witth all its fusions,with all its radiations coming out of this earth to varying degrees, depending on the particular region of the earth."(6)

Both these glands in the head region of a human being are, then, in various respects interwoven with the etheric sphere of light, as well as with the subterranean sphere of electricity. In this regard contemprary humans have the option to either consciously develop their morality with the aid of altruistic acts of will, penetrated by love, or to yield to base inclinations and instincts laced with uninhibited selfishness that can pour into them. And this is not without consequences for the future development and function of these two glands. In this context **Rudolf Steiner** drew attention to the fact that an etheric stream of light flows through the human being, that links heart and blood stream to the pituitary gland, and that, in certain moments, makes manifest (for the one who has developed such a supersensual perception) a person's moral principles and qualtities.(21)

నవంబర్ 1917న సెయింట్ గాలన్‌లో, రూఢాల్ఫ్ స్టెయినర్, భవిష్యత్‌లో నూతన భౌగోళిక రోగనివారక శాస్త్రమును అభివృద్ధి పరచవలసిన అవశ్యకతను గూర్చి ఇలా మాట్లాడారు.

"కొన్ని విషయాలు సవ్యంగా అర్థం కావాలంటే, మనిషి శరీరంలో రోగప్రవర్తక శక్తికి, భూగోళములోని కొన్ని ప్రదేశాలనుంచి వివిధ కోణములలో వచ్చే శక్తి ప్రకంపనలకి మధ్యనున్న సంబంధము తెలియాలి".

మనిషి మస్తిష్కములోనున్న పిట్యూటరీ మరియు పీనియల్ గ్రంథులకి, ఈథర్‌లోని కాంతి పుంజము మరియు భూఅంతరాలలోనున్న ఎలక్ట్రిసిటికి చాలా విషయాలలో సారూప్యత ఉన్నది. ఈ సందర్భంలో ప్రస్తుత మానవాళి మంచి పనులను అంటే ప్రేమతో కూడిన సామాజిక శ్రేయస్సుకు దోహదపడే కార్యక్రమములను చేపట్టామా, లేదా నీచ మానసిక ప్రవృత్తులకు లోబడి, స్వార్థముతో వ్యవహరించటమా అనేది నిర్ణయించుకునే హక్కు ఎప్పుడూ ఉన్నది. ఈ నిర్ణయం మీద, ఆ రెండు గ్రంథుల యొక్క పనితీరు మరియు అభివృద్ధి ఆధారపడి ఉంది. ఈథరిక్ కాంతి పుంజము మనిషి శరీరంలోకి ప్రవేశించి, హృదయము మరియు రక్త వ్యవస్థలను పిట్యూటరీ గ్రంథికి కలుపుతుంది. ప్రత్యేక సందర్భాలలో, ఈ ఈథరిక్ కాంతి పుంజము (అతీంద్రియ గ్రాహ్య శక్తిని కలిగియున్న వ్యక్తికి) వ్యక్తి యొక్క నీతి-నియమాలు మరియు సత్ప్రవర్తనకి దోహదపడతాయి.



మనం క్రింద చక్రాల నుంచి పై చక్రాలకు వెళ్తున్నాయి అనటానికి ఒకే ఒక్క నిరూపణ ఏమిటంటే- ఈ విధంగా ఎదుగుతున్న వ్యక్తి ప్రపంచము యొక్క బాధ్యతలలో తనవంతుగా ఏదో ఒకటి చెయ్యటం మొదలెట్టేస్తాడు. చిన్నగా కావచ్చు, తడబడుతోన్న అడుగులే కావొచ్చు. రెండుసార్లు చేసి పడిపోవచ్చు. ఐదు సంవత్సరాలు తర్వాత రెండురోజులు పనిచేసి మళ్ళా పడిపోవచ్చు.... అలా చెయ్యవచ్చు. కానీ ఈ పైనున్న చక్రాలు అంటే- అనాహతము, విశుద్ధి, ఆజ్ఞ ఇవి మూడూ జాగృతమైనప్పుడు ఖచ్చితముగా ప్రపంచము యొక్క కార్యక్రమాలలో, ప్రపంచము యొక్క క్రియాకలాపాలలో వాడి పాత్ర చాలా ఉంటుంది. ఒక గాంధీ ఉన్నాడు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చేశాడు. ఒక భగత్‌సింగ్ ఉన్నాడు. ఒక బాంబు పేల్చాడు. ప్రపంచము మొత్తం గుర్తించింది.

పిట్యూటరీ అంటే ఆజ్ఞా చక్రం. ఈ ఆజ్ఞా చక్రం మనిషి యొక్క భావనాత్మక మానసిక స్థితిని తెలుపుతుంది. ఆజ్ఞా చక్రంలో రెండు దళాలుంటాయి. అందులో ఒకటి ముందు ఉంటుంది. ఇంకోటి వెనకాతల ఉంటుంది. ఆ ముందున్న దాన్ని 'దర్శనం' అంటాము. మన ఇమేజనింగ్ ఫెసిలిటి. మీరక్కడ ఏ బొమ్మను ఊహించుకోగలిగితే ఆ బొమ్మ భౌతిక జగత్తులో దిగిపోతుంది.

ఉదా॥ శాస్త్రవేత్తలు పదే పదే క్యాన్సర్‌కి మందు కావాలి, మందు కావాలి అనే బొమ్మను ఊహించుకుంటున్నారు. మెల్లిగా ఎప్పుడో అప్పుడు అది క్రిందికి దిగుతుంది. కానీ ఎప్పుడు? ఆజ్ఞా చక్రం యొక్క రెండవ దళం కూడా క్రియాన్వితం అయినప్పుడు.

ఒకటి రూపకల్పన, ఆలోచన, ఇంకొకటి దానికి కావల్సిన విశ్లేషించే బుద్ధి. అంటే ఏంటి? ఆలోచనని అరూప మన: స్థితి నుండి - సరూప మన: స్థితి మీదికి దింపుతూ ఉండాలి. చాలాసార్లు అది సరిగ్గా దిగదు. శాస్త్రవేత్తలు ప్రయోగాలు చేస్తూ ఉంటారు. ఫలితం రాదు. ఆ ప్రయోగాన్నే మార్చి మార్చి చేస్తారు. ఆ ప్రయోగాన్ని ఎప్పటి వరకు చేస్తాడు? అరూప స్థితిలో ఉన్నది సరూప అయ్యేంత వరకు. అందుచేత మీ ఆజ్ఞా చక్రాన్ని ఆ విధంగా ఉపయోగించుకోవటం నేర్చుకోండి. అంటే రూపకల్పన చెయ్యటానికి ఉపయోగించుకోవాలి. అది నేర్చుకోవటానికి శ్రీచక్రం ఉపయోగపడుతుంది. మనకి ఏ రూపం కావాలన్నా ఆ రూపం ఊహించుకోవటానికి తగిన ప్రయోగాత్మక శిక్షణ మీకు శ్రీ చక్రంలో దొరుకుతుంది.

తర్వాతది పీనియల్ అంటే సహస్రారం. భౌతిక శరీరంలో కనిపించే పీనియల్ గ్రంధి ప్రాణమయకోశంలో ఉన్న సహస్రారం యొక్క ప్రతిరూపం. పిట్యూటరీ గ్రంధి ప్రాణమయకోశంలో ఉన్న ఆజ్ఞా చక్రం యొక్క ప్రతిరూపం. అందుచేత ఇవి మొత్తం నాలుగున్నాయి. 1. పీనియల్ ప్రాణమయ, 2. పీనియల్ భౌతిక, 3. పిట్యూటరీ ప్రాణమయ, 4. పిట్యూటరీ భౌతిక.

ఇందులో సహస్రారానికి ఆజ్ఞా చక్రం ఋణాత్మకంగా పనిచేస్తుంది. అంటే సహస్రారంలో ఉన్న (+) శక్తిని ఆజ్ఞా చక్రం అందుకుని అది క్రిందున్న ఐదు చక్రాలకి అందిస్తుంది. దాన్నిబట్టి ఈ సృష్టి కార్యక్రమాలన్నీ జరుగుతూ ఉంటాయి. కానీ ఎప్పుడైతే ధనాత్మక మరియు ఋణాత్మక కేంద్రాలు కలుస్తాయో కాంతి వస్తుంది. అందువలన ఆజ్ఞా చక్రం మీద దృష్టి ఉంచుకుని ఉంటే, సహజంగానే దాని ధనాత్మక కేంద్రం సహస్రారం నిద్రలేస్తుంది. సహస్రారం ఎప్పుడు నిద్ర లేస్తే అప్పుడు జ్యోతి దర్శనం అవుతుంది. అందుచేత ఆధ్యాత్మిక జగత్తులో ఋషులు చూసే కాంతి కాని, వాళ్ల వెనకాతలున్న కాంతినికాని మనము నిజంగానే చూడవచ్చు. మనకి కనిపించలేదంటే ఆ స్థాయి శక్తి మనకి లేదని అర్థం.

మొదటి ప్రపంచ యుద్ధంలో లోకసాంగ్ రంపా అనే టిబెటన్ వైద్యుడు ఉన్నాడు. యుద్ధం జరుగుతున్నప్పుడు పట్టణాన్నంతా శత్రువులు చుట్టుముట్టి ఉంటే, తోచక ఆయన ఆజ్ఞా చక్రం మీద ధ్యానం చెయ్యటం మొదలెట్టాడు. అప్పుడు బయటున్న సైనికులకి ఒక కాంతి కనిపించిందిట. వాళ్ళు వచ్చి ఎవరిక్కడ లైట్ వెలిగించారని అడిగితే, నాకు తెలీదన్నాడు. కానీ ఆజ్ఞా చక్రం మీద ధ్యానం చేస్తూండటం వలన అలా వస్తుందని చెపితే, వాళ్లు మేమిది నమ్మము అని అన్నారు. నమ్మకపోవటమే మంచిదనుకొని వాళ్ళకి కృతజ్ఞతలు చెప్పాడు.

**కాబట్టి మీరు నిరంతరం ఆజ్ఞాచక్రం మీద ధ్యానం చేస్తే, మీకు కూడా జ్యోతి దర్శనం అవుతుంది. ఈ జ్యోతి వెలిగిన తరువాత మీకింక కష్టాలుండవు. ఇన్ని పుస్తకాలు చదవక్కర్లేదు. వాళ్లు చెపుతూ ఉంటే మనం ఆచరిస్తూంటాం. కానీ మనం ఒక ప్రయోగం చెయ్యాలి. అదేంటంటే**



The phenomena of death can be studied from the angle of the withdrawal of the soul.

మృత్యువు అంటే ఎవడూ చనిపోడు. ఆత్మ మాత్రం శరీరాన్ని వదిలేసి ఇంకొక శరీరానికి వెళుతుంది. దీనికి మీరు శ్రీరామశర్మ ఆచార్య గురుదేవులు చెప్పిన 'ప్రతిరోజు క్రొత్త జన్మ, ప్రతి రాత్రి క్రొత్త మృత్యువు' అనే సాధన చెయ్యాలి. గీతలో

**అన్తకాలేచ మామేవ స్మరన్ ముక్త్వాకలేబరమ్।**

**యః ప్రయాతి సమద్భావం యాతి నాస్త్యత్ర సంశయః॥ (భ.గీ.8-5)**

అర్థం: అంత కాలంలో ఎవరైతే నన్నే స్మరిస్తూ శరీరాన్ని వదిలిపెడతారో, ఏ విధమైన సంశయము లేకుండా వాడు నన్నే చేరతాడు.

దీని ఆధారంగా, మీరు రాత్రి ఏమి ఆలోచిస్తూ పడుకుంటారో రెండవరోజు అదే జరుగుతుందని చెప్పాడు. అయితే దానికి సంకల్ప తీవ్రత చాలా కావాలి. దాన్ని మీరు రోజు ఆచరించండి.

The radiations from the human body have, of course, received attention but specific investigation of spine and its relation to centers is as yet a new field of study.

అంటే మనిషి శరీరంలో నుంచి రకరకాలైన వికిరణాలు, రేడియేషన్స్ వస్తూంటాయి. దీనికి నిరూపణ మనకి ఫోటోగ్రాఫ్స్‌లో కనిపిస్తుంది. విజ్ఞానం రేడియేషన్స్ వస్తున్నాయని చెప్పగలిగింది కాని, వాటిని ఎలా ఉపయోగించుకోవాలో శాస్త్రవేత్తలకి తెలీటం లేదు. అందుకనే కెర్లియన్ ఫోటోగ్రఫీ అంత ప్రాచుర్యంలోకి రాలేదు.

The whole subject of the vital body and its effects on the nervous system and the glands open up an immense field of study.

పైన మీకు గ్రంధుల గురించి చెప్పాను. ఆ గ్రంధులని బట్టి మన సూక్ష్మ శరీరం ఎలా ఉంటుంది? ప్రాణమయ కోశంలో ఉన్న లోపాలేంటి? దాన్నెలా సరిచేసుకోవాలి? మొదలైన వాటి గురించి గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్యగారు వ్రాసిన 'గాయత్రీ మహావిజ్ఞాన్' మూడవ భాగంలో వివరాలు దొరుకుతాయి, వాటిని చదవండి. అందులో మీకు వర్ణ ధ్యానం, ఆహారం, ఉపవాసం, గ్రహాల యొక్క ప్రభావం, మొదలైన వాని

గురించి ఉంటాయి. వాటిని చదివి మీరు ప్రయోగాలు చెయ్యవచ్చు. మీకు దేని మీద ఆసక్తి ఉంటే అందులో పరిశోధనలు చెయ్యాలన్న ఆకాంక్ష వస్తే, ఈ పుస్తకం చదివినందుకు లాభం ఉంటుంది.

The relationship of etheric body of man not only to his nerve apparatus but to the planetary etheric body or to the ether in which he, as an organism, has his place, is yet an untouched field.

ఇది ఏం చెపుతోందంటే పిండాండ బ్రహ్మాండ సమన్వయం. మనిషికి షట్చక్రాలు ఉన్నట్లే పృథ్వికి కూడా షట్చక్రాలుంటాయి. ఇవి రెండూ ఒకదానిమీద మరొకటి ఎలా ఆధారపడుంటాయి? దాన్నే మన భారతీయ ఋషుల భాషలో తీర్థాలన్నారు. తీర్థ స్థలాలు పిట్యూటరీ గ్రంధి మీద ప్రభావాన్ని చూపిస్తాయి. శిర్డీకి వెళ్ళాం, మా కోరిక నెరవేరింది అంటారు. ఎందుకు నెరవేరింది? ఈ సంబంధం ఏంటంటే, పృథ్వి యొక్క ఈథరిక్ శరీరానికి మన శరీరంలోని ఈథరిక్ శరీరానికి ఉన్న అద్భుతమైన సంబంధమది. శిర్డీసాయి లాంటి వాళ్ళు ఏం చేయగలరు? 'తీర్థీకుర్వంతి తీర్థాని' వాళ్ళ యొక్క పీనియల్, పిట్యూటరీ గ్రంధులని వాళ్ళున్న చోట స్థాపించగలరు. ఆయన అన్నమయ కోశం అక్కడే ఉందిగా! ఆయన ప్రాణమయ కోశం అక్కడే ఉంది. ఆయన అలా ఉండాలని కోరుకున్నాడు కనుక అవి అక్కడున్నాయి. ఆయన కోరుకోకపోతే అది అక్కడుండదు. అంటే ఆయన తన యొక్క పిట్యూటరీ గ్రంధిని, పీనియల్ గ్రంధిని అక్కడుంచేశాడు.

లాహిరీ మహాశయులు కూడా ఇదే కోరుకున్నాడు. తను చనిపోయినాక శరీరాన్ని తన ఇంటిలోనే స్థాపితం చేయమని భార్యకి చెప్పాడు. కానీ ఆవిడ మర్చిపోయింది. ఆయన శరీరం సగం కాలాక అది గుర్తొచ్చింది. అందువల్ల మనం ఒక అద్భుతమైన తీర్థ క్షేత్రాన్ని కోల్పోయాం. ఎందుకు? మనుష్యుల యొక్క నిర్లక్ష్యం వలన. అంతా మీకే తెలుసు అని అనుకోవటం వల్ల. ఆవిడ సాధారణ స్త్రీకాదు. ఆవిడ ఆధ్యాత్మికంగా చాలా ఎదిగింది. 94 ఏళ్ళ వయస్సులో శరీరం వదిలింది ఆవిడ. కానీ ఒక చిన్న తప్పు మతిమరుపు వలన, ప్రపంచానికి అద్భుతమైన కేంద్రాన్ని పోగొట్టేసింది. కాశీలాంటి పవిత్ర క్షేత్రంలో ప్రాణాయామ ప్రక్రియలో అద్భుతాలు చేసిన ఆయన, తన పీనియల్ మరియు పిట్యూటరీ గ్రంధులని ఉంచితే ప్రపంచానికి ఏమైఉండేది? మానవ జాతి దాన్ని కోల్పోయింది.



ఈ పిట్యూటరీ, పీనియల్ గ్రంధులు క్రియాన్వితం అయ్యే స్థలమే తీర్థ క్షేత్రాలు. పృథ్వి యొక్క ఈథరిక్ శరీరం, మన యొక్క ఈథరిక్ శరీరానికి ఉన్న సంబంధాన్ని మనం అధ్యయనం చెయ్యవచ్చు. ఆ విధంగా భారతదేశం చాలా గొప్పది. ఎందుకంటే ఇక్కడ చాలా పుణ్యక్షేత్రాలున్నాయి. ఇక్కడున్నన్ని ప్రపంచంలో ఎక్కడా లేవు. మనం వెతుక్కుంటే ప్రతీదీ పుణ్యక్షేత్రమే. అన్నిచోట్లా అలాంటి గొప్ప మహనీయులున్నారు.

ఈ తీర్థ క్షేత్రాల మీద మీరు ప్రయోగాలు చెయ్యవచ్చు.

Telepathy and inspiration is another field of study

తరువాత టెలిపతి మీద కూడా మీరు ప్రయోగాలు చెయ్యవచ్చు. టెలిపతి అంటే మనస్సులో ఉన్న ఆలోచనా విధానం ఒకళ్ళకొకళ్ళు తెలియచేసుకోవటం.

ఆ విధంగా మీరు రకరకాల విషయాల మీద ప్రయోగాలు చేస్తారని ఆశిస్తూ జ్వాలాకూల్ మహర్షి మనకి "జీవాత్మ -దాని పరికరాలు " అనే పుస్తకాన్ని అందించారు.